



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:91:- శనివారం 15 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


# బీహార్‌లో ఎన్‌డీఏ సునామీ

**202 సీట్లు గెల్చుకున్న ఎన్‌డీఏ కూటమి**



- ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్
- ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ
- కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**పాట్నా, నవంబర్ 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామిా సృష్టించింది. పాట్నా, నవంబర్ 14: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది.

వివరాలు 3 లో



## ఇక బెంగాల్‌పైనే మా దృష్టి

- కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం
- బీహార్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- బీజేపీ విజయోత్సాహంలో ప్రధాని మోడీ

3



## అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

**హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు**

**మోడీ నేతృత్వంలో అర్థికాభివృద్ధి భారత్ దూకుడు**

**విశాఖ సీఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్**

**విశాఖపట్నం :** అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు.

02

# పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు

## దేశానికి గేట్ వేలా ఆంధ్రప్రదేశ్

- పెట్టుబడిదారుల లక్ష్యంగా ఎదుగుతోన్న రాష్ట్రం
- 2047లోగా నంబర్ వన్ ఎకానమీ దిశగా భారత్
- 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్లాన్
- స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ
- విశాఖ సీఐఐ సదస్సులో సీఎం చంద్రబాబు కీలక ప్రసంగం



**విశాఖపట్టణం :** దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోందని అన్నారు. ఏపీలో పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారికి భూమి కొరత లేదని... వారికి వేగంగా భూములు కేటాయిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పెట్టుబడులకు అనుకూలమైన 25 పాలసీలు రాష్ట్రంలో అమల్లో ఉన్నాయని వివరించారు. శుక్రవారం విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడులకు అవసరమైన సంస్కరణలు కూడా తెచ్చామని స్పష్టం చేశారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఏపీలో ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సావరిన్ గ్యారంటీని కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉందని, 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎకానమీ అవుతుందని దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల

మిగతా 2 లో



## గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం

- స్వర్ణాంధ్ర విజన్‌తో బలోపేతం
- సీఐఐ సదస్సులో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్

.. వివరాలు 2లో

## విశాఖలో అట్టహాసంగా సీఐఐ సదస్సు

- గవర్నర్, సీఎంలతో కలసి ప్రారంభించి ఉపరాష్ట్రపతి
- ఏపీ గ్రోత్ ఇంజన్‌గా మారిందన్న పలువురు పారిశ్రామికవేత్తలు

02






## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

**భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు**

2

రెండోస్థానంలో నిలిచిన మాగంటి సునీత

డిపాజిట్ కోల్పోయిన బీజేపీఅభ్యర్థి దీపక్ రెడ్డి

## మా విద్యార్థులకు శిక్షణ ఇవ్వండి

**జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్**


2



## ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక

**ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత**

03





## టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీశ్ అనుమానాస్పద మృతి

3

పరకామణి కేసు విచారణ జరుగుతుండగా అనూహ్య ఘటన

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పెట్టుబడులకు రిలయన్స్ అంగీకారం

## డేటా సెంటర్, సోలార్ పవర్, ఇంటిగ్రేటెడ్ ఫడ్ పార్క్ ఏర్పాటు

## చంద్రబాబు సమక్షంలో రిలయన్స్ అంగీకారం



**విశాఖపట్టణం :** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ సంస్థ అంగీకారం తెలిపింది. ఏఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటేడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని ఆ సంస్థ ప్రకటించింది. సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు (వరుస సమావేశాలు నిర్వహించారు. రిలయన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌత్ ఇండియా మెంటార్ మాధవరావుతో సీఎం భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. ఏపీపై నమ్మకం ఉంచి.. భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన ముఖేష్ అంబానీకి సీఎం ధన్యవాదాలు తెలిపారు. 1ఉచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు కూడా రిలయన్స్ ముందుకు వచ్చింది. ప్రపంచంలో అత్యంత అధునాతనమైన ప్రాసెసర్లను హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ గిగావాట్ స్థాయి డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో పని చేసేలా ఏఐ-డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. జామ్ నగర్, ఏపీలోని రెండు ఏఐ డేటా సెంటర్లతో ఆసియాలోనే అత్యంత బలమైన ంఎ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో రిలయన్స్ డేటా సెంటర్ ఒకటిగా రూపుదిద్దుకోనుంది. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ఈ డేటా సెంటర్ కోసం సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించడానికి ఆ సంస్థ ముందుకు వచ్చింది. రిలయన్స్ పెడుతున్న ఈ భారీ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

# అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

**విశాఖపట్నం:** అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారురు. ఉమ్మడి ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు.

# గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం

**విశాఖపట్టణం :** గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం నిలుస్తోందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఉద్ఘాటించారు. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతోందని వివరించారు. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని చెప్పుకొచ్చారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడేనని... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదేనని గోయల్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదని.. యావత్ భారతదేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారని ప్రశంసించారు. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామని వివరించారు. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నా మని పీయూష్ గోయల్ వెల్లడించారు. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నామని నొక్కిచెప్పారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వసుధైక కుటుంబం అనే భారతీయ భావనను కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి నిరూపించామని ఉద్ఘాటించారు. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నామని పీయూష్ గోయల్ వివరించారు. డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉందని వివరించారు. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావటం అభినందనీయమని అన్నారు. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్లే ఆంధ్రా మండపం నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు.

# మా విద్యార్థులకు శిక్షణ ఇవ్వండి

**విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్ యువత కోసం పర్యావరణ, ఆరోగ్య సంరక్షణ, సస్టెయినబుల్ టూరిజం రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఈ మేరకు ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ జిలాయ్ సాకి, జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రస్తుతం జేమ్స్ కుక్ యూనివర్సిటీ సింగపూర్ క్యాంపస్ ఆగ్నేసియా భారతీయ విద్యార్థులకు సేవలంది స్తోంది. ఆంధ్రప్రదేశ్ లో 1057 కి.మీ.ల సువిశాల సముద్రతీరం ఉంది. ఫిషింగ్, ఆక్వాకల్చర్, తీరప్రాంత పర్యావరణ వ్యవస్థ నిర్వహణపై మారిటైమ్, తీర ప్రాంత పరిశోధనలకు ఏపీ వర్సిటీలతో కలసి పనిచేయండి. గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో ట్రోపికల్ వ్యాధులు, ఆరోగ్య సంరక్షణ, పాండమిక్ ప్రిపేర్డ్ నెస్‌పై ఏపీ వర్సిటీలతో కలసి ఉమ్మడి పరిశోధనలు చేపట్టండి. ఆంధప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా టెక్నాలజీ, పాలసీ రిసెర్చ్‌కి సహకారం అందించండి. వ్యవసాయ, పట్టణ నీటి అవసరాలకు జలవనరుల నిర్వహణలో నైపుణ్యం కోసం ఏపీతో కలిసి ట్రోఫికల్ వాటర్ రిసెర్చ్ గ్రూప్ ఏర్పాటు చేయాలి' అని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇకపోతే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఏపీ పెవిలియన్‌ను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. పెవిలియన్ మొత్తం కలియ తిరిగి అందులో ఏర్పాటు చేసిన వివిధ సాఫ్ట్ వేర్, ఏఐ ఇంటిగ్రేటెడ్ అప్లికేషన్స్‌ను పరిశీలించారు. నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి లోకేశ్ వెంట కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు ఉన్నారు.

# విశాఖలో అట్టహాసంగా సీఐఐ సదస్సు

## గవర్నర్, సీఎంలతో కలసి ప్రారంభించిన ఉపరాష్ట్రపతి

## ఏపీ గ్రోత్ ఇంజన్‌గా మారిందన్న పలువురు పారిశ్రామికవేత్తలు




**విశాఖపట్టణం :** 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు శుక్రవారం విశాఖపట్నంలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సును భారతదేశ ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. భాగస్వామ్య సదస్సుకు కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ విజయానంద్, సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మెమానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా కరణ్ అదానీ, యూసఫ్ అలీ, బాబా కల్యాణి తదితర దిగ్గజ పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సదస్సులో దేశ, విదేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందని అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో కరణ్ అదానీ పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెలిపారు. దీనికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని స్పష్టం చేశారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలను కూడా అదానీ సంస్థ కల్పించిందని నొక్కిచెప్పారు. ఏపీ వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని చెప్పుకొచ్చారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏపీని మంత్రి నారా లోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఏపీకి అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయని జీఎంఆర్ సంస్థ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మల్లిఖార్జునరావు పాల్గొని ప్రసంగించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకోసిస్టంను ఆంధప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామని వివరించారు. మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ కేంద్రం కూడా భోగాపురం ఎయిర్ పోర్టుకు వస్తోందని వెల్లడించారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు ఏపీలో ఇప్పుడు సాకారం అవుతున్నాయని మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ అమిత్ కల్యాణి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని తెలిపారు. ఏపీ వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వివరించారు. నౌకా నిర్మాణం, పర్యాటక, తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఏపీతో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకెళ్తోందని భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సుచిత్రా కె.ఎల్లా పాల్గొని ప్రసంగించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని తెలిపారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతోందని చెప్పుకొచ్చారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారని ఉద్ఘాటించారు. అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సిన్ తయారు చేసి అందించిందని సుచిత్రా కె.ఎల్లా పేర్కొన్నారు.

# పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు



మొదటి పేజీ తరువాయి

ప్రతినిధులు వచ్చారన్నారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది. ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కేవలం 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని ఉద్ఘాటించారు. ఏపీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కూడా దక్కుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని నొక్కిచెప్పారు. వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం తమకుందని పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని నిర్మించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడులు, వాణిజ్య, వ్యాపారం, ఒప్పందాల కోసం మాత్రమే కాదని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్ మేథోపరమైన చర్చలు, ఆవిష్కరణల గురించి కూడా అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'దేశంలోనే సుందరమైన నగరం విశాఖపట్నం. ఈ నగరాన్ని సురక్షిత నగరంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్.. డైనమిక్, సృజనాత్మకత కలిగిన నాయకుడు. దేశానికి గేట్‌వేలా ఆంధప్రదేశ్ ఉంది. పెట్టుబడుదారుల లక్ష్యంగా ఏపీ మారుతోంది. మోదీ పాలనా సంస్కరణలను దేశ ప్రజలు నమ్మారు. మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. వచ్చే ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వమే గెలుస్తుంది. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారు. 2047లోగా మనదేశం నెంబర్‌వన్ ఎకానమీ అవుతుంది. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు చేపట్టాం. గ్రీన్ ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. వనరులు సమర్థంగా వాడుకుంటే ఏపీ అభివృద్ధికి ఆకాశమే హద్దు. మరో రెండేళ్లలో డ్రోన్ ట్యాక్సీలు వస్తాయి. ఏపీ అభివృద్ధిలో పర్యాటక రంగానిది కీలకపాత్ర. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం. మరో మూడేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనేది మా లక్ష్యం. ఏపీకి పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు రావాలనేదే మా లక్ష్యం. 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ చరిత్రలోనే ఇది అత్యధిక మె జార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రద ర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే.



ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుఫున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది.

కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారు-ద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం ) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# బీహార్‌లో ఎన్డీఏ సునామీ

- 202 సీట్లు గెల్చుకున్న కూటమి
- ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్
- ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ
- కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ




**పాట్నా,నవంబర్ 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగఠ్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఎన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. కడపటి వార్తలు అందే సమయానికి ఎన్‌డిఎ దాదాపుగా 203 సీట్లలో గెలుపొందింది. బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్లడం విశేషం. ÷ఖహార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్ధాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



# ఇప్పుడు మా దృష్టి బెంగాల్‌పైనే..



- కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం
- బీహార్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- దేశం పట్ల ఆ పార్టీకి విజన్ లేదు
- ఓట్ చోరీ పేరుతో ఎన్నికల సంఘంపై ఫిర్యాదులు
- బీజేపీ విజయోత్సాహంలో మోడీ

**న్యూఢిల్లీ, నవంబర్ 14:** కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం ఉందని ప్రధానమంత్రి జోస్యం చెప్పారు. కాంగ్రెస్ భాగస్వామ్యులు ఈ విషయాన్ని గ్రహించాలని హెచ్చరించారు. బిహార్‌లో ఎన్డీయే మూడింట రెండు వంతులకు పైగా సీట్లు గెలుచుకుని రికార్డు స్థాయి విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో ప్రధాని శుక్రవారం సాయంత్రం మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌ను తప్పుపడుతోందని, తప్పుడు ఫిర్యాదులు చేస్తోందని, ఓట్ చోరీ వంటి నిరాధార అంశాలను లేవనెత్తుతూ ప్రజలను కులం, మతం పేరుతో విభజిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి దేశం పట్ల సానుకూల విజన్ లేదన్నారు. అదొక ముస్లింలీగ్ మావోయిస్ట్ కాంగ్రెస్ (ఎంఎంసీ)లా మారిందని చెప్పారు. కాంగ్రెస్ ఎజెండా మొత్తం ఈ అంశంపైనే నడుస్తోందని అన్నారు. ఈ కారణంగానే కాంగ్రెస్‌లో ఒక కొత్త బ్రాంచ్ ఆవిర్భవించబోతోందని, అది కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్ కంటే కూడా దారుణంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్‌పై ఆ పార్టీ మిత్రులు, మద్దతుదారుల్లో కూడా ఆలోచన మొదలైందని, కాంగ్రెస్ తనకు తాను మునగడంతో పాటు తమందరినీ ముంచేస్తుందనే ఆందోళనలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. బిహార్ ప్రజలు ఎన్డీయేకు ప్రచండ విజయం అందించారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఫిర్ ఏక్ బార్.. ఎన్డీయే సర్కార్ అంటూ నినదిస్తూ మరోసారి అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌కు నివాళులర్పించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో దిల్లీలోని భాజపా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ విజయం బిహార్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు తమలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. కొన్ని పార్టీలు 'ముస్లిం-యాదవ్-' అనే బుజ్జగింపు సూత్రాన్ని రూపొందించినప్పటికీ.. తమ అపూర్వ విజయాన్ని మహిళలు, యువత అనే కొత్త 'ఎంవై ' కలయిక సుస్థిరం చేసిందన్నారు. బిహార్‌లో విజయం కోసం అద్భుతంగా కృషిచేసిన ఎన్డీయే నేతలు, సీఎం నీతీశ్ కుమార్ నాయకత్వాన్ని ప్రధాని అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. మరోసారి జంగల్ రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారు. బిహార్ అసెంబ్లీ విజయం.. భారత ప్రజాస్వామ్య విజయం. గతంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో మధ్యాహ్నం 3గంటల వరకే పోలింగ్ జరిగేది. ఈసారి ఎలాంటి ఘర్షణలు జరగకుండా జరిగాయి. గతంలో 1500 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరిగేది.. కానీ ఈసారి ఒక్క చోట కూడా ఆ అవసరం రాలేదు. గంగానది బిహార్ నుంచి బెంగాల్‌కు ప్రవహిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయానికి బిహార్ విజయం మార్గం సుగమం చేసింది. బెంగాల్ నుంచి జంగల్ రాజ్‌ను తొలగిస్తాం. బిహార్ తన యువతకు కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు అందించడం ద్వారా ప్రపంచానికి తన శక్తిని నిరూపించుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్న జీవి ఆ పార్టీ మిత్ర పక్షాలను హెచ్చరించాను. కాంగ్రెస్‌కు దేశం పట్ల సానుకూల విజన్ లేదు. అదొక 'ముస్లింలీగ్ మావోయిస్టు కాంగ్రెస్‌లా మారింది. ఛఠ్ పూజ గొప్ప సంప్రదాయానికి య- ంనెస్కో గుర్తింపు తీసుకొచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఓటు వేయడం ద్వారా ప్రజాస్వామ్యం, ఎన్నికల కమిషన్‌పై విశ్వాసం ఉంచినందుకు ప్రజలకు అభినందనలు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి అపూర్వ విజయాన్ని అందిస్తూ ఇచ్చిన తమ తీర్పుతో 'జంగల్ రాజ్'కు బిహార్‌లో ప్రవేశం లేదనే బోర్డు పెట్టారన్నారు. హరియాణా, మహారాష్ట్ర, దిల్లీ.. ఇప్పుడు బిహార్ వంటి వరుస ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోదీపై అచంచలమైన విశ్వాసాన్ని చూపించారని ప్రశంసించారు. గతంలో చేసిన తప్పులను మళ్లీ చేయకూడదని ప్రజలు నిశ్చయించుకున్నారని.. అందుకే వరుస ఎన్నికల్లో భాజపాకు ఓటు వేస్తున్నారన్నారు. ఇండి కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ రాఘోపూర్ సీటులో భాజపా అభ్యర్థిపై కేవలం 14,532 ఓట్ల తేడాతోనే విజయం సాధించారన్నారు. డబుల్ ఇంజిన్ పాలన, సీఎం నీతీశ్ కుమార్ సుపరిపాలనకు అనుకూలంగా బిహార్ తీర్పు స్పష్టమైన సందేశమని పేర్కొన్నారు. విపక్షాలు విభజన, బుజ్జగింపు రాజకీయాలకు ప్రయత్నించినా.. ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. అన్ని వర్గాల ప్రజలూ ఎన్డీయేకు ఓటేశారని.. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో తమకు ఓటు వేసినట్లు తెలిపారు. విపక్షాలు బిహార్ ప్రజలను, ఛఠ్ సంప్రదాయాన్ని అవమానించాయని అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ సభలో మోదీని నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సభలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఫలితాలు ఆశ్చర్యకరం : రాహుల్ గాంధీ



బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్న తరువాత, కాంగ్రెస్ ఎంపీ మరియు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మొట్టమొదటిసారిగా స్పందించారు. బిహార్ ఎన్నికలు మొదటి నుంచీ నిష్పక్షపాతంగా జరగలేదని ఆయన ఆరోపించారు. మొత్తం 243 స్థానాలున్న అసెంబ్లీలో ఎన్‌డీఏ 200కు పైగా సీట్లు గెలవగా, మహాఘట్‌బంధన్ 40 సీట్లు కూడా దాటలేకపోవడం స్పష్టమైన నేపథ్యంలో, రాహుల్ గాంధీ శుక్రవారం 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా ఈ ఫలితం ఆశ్చర్యకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ ఓటమి కంటే "రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరిరక్షణ" కోసమే పెద్ద పోరాటం జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓట్ల దొంగతనం గురించి నేరుగా ప్రస్తావించనప్పటికీ, గతంలో బిహార్‌లో ఓటర్ అధికార్ యాత్ర నిర్వహించిన రాహుల్ గాంధీ తన సందేశంలో ఇలా రాశారు: "మహాఘట్‌బంధన్‌పై విశ్వాసం ఉంచిన బిహార్‌లోని కోట్లాది మంది ఓటర్లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బిహార్‌లో ఈ ఫలితం నిజంగా ఆశ్చర్యకరం. మొదటి నుంచీ నిష్పక్షపాతంగా లేని ఈ ఎన్నికల్లో మేము విజయం సాధించలేకపోయాము."

## బెడిసికొట్టిన 'పీకే' వ్యూహం

వ్యూహాల ప్రశాంత్ కిశోర్..
అందర్నీ గెలిపించి..
తాను ఓడిపోయి..!




**పాట్నా :** ఎన్నికల వ్యూహకర్తగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ప్రశాంత్ కిశోర్ సొంత రాష్ట్రంలో మాత్రం తొలి ప్రయత్నంలోనే ఘోర పరాభావాన్ని చవిచూశారు. 'చాయ్ పే చర్చా, కాఫీ విత్ కెప్టెన్' వంటి నినాదాలు, సర్వేలు, సోషల్ మీడియా ప్రచార వ్యూహాలతో అనేక పార్టీలను అధికార పీఠమెక్కించడంలో కీలకంగా వ్యవహరించిన ఆయనకు.. స్వరాష్ట్రంలో సొంత నినాదం మాత్రం పని చేయలేదు. వలసలు, నిరుద్యోగం, అభివృద్ధిలో వెనకబడిపోయిన రాష్ట్రంలో.. రాజకీయ ముఖచిత్రాన్ని మారుస్తానని హామీ ఇచ్చే ప్రయత్నం చేసినా బిహారీలు మాత్రం కన్నెత్తి కూడా చూడలేదు. రాష్ట్రంలో దాదాపు అన్ని స్థానాల్లో పోటీ చేసినా బోణీ కొట్టని జన్‌సురాజ్.. 3.5 శాతం ఓట్లతో అనేకచోట్ల మూడో స్థానానికే పరిమితమైంది. రాజకీయ వ్యూహకర్తగా అవతారమెత్తిన ప్రశాంత్ కిశోర్.. కొన్నేళ్ల క్రితం ఇండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ పేరుతో కన్‌స్టలెన్సీ ఏర్పాటు చేశారు. డేటా విశ్లేషణ ఆధారిత విధానాలు, బూత్ స్థాయి నిర్వహణ, క్షేత్రస్థాయి సమస్యలు, సోషల్ మీడియా ప్రచారం వంటి సరికొత్త అస్త్రాలతో పలు పార్టీల విజయంలో కీలకంగా వ్యవహరించారు. చాయ్ పే చర్చా, అబ్ కీ బార్ మోదీ సర్కార్ వంటి నినాదాలతో 2014లో మోదీ ప్రచారాలను కొత్త పుంతలు తొక్కించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో యోగికి రోడ్ షోలు, బిహార్‌లో 'నీతీశ్ నాయక్', పంజాబ్‌లో అమరీందర్ సింగ్‌కు 'కాఫీ విత్ కెప్టెన్' ఏపీలో జగన్ 'నవరత్నాలు', కేజ్రీవాల్‌కి 'ఉచిత' సలహాలు, బెంగాల్‌లో దీదీకి 'బంగ్లా నిజేర్ మేయేకే చాయ్', స్టాలిన్‌కు సలహాలు అందించారు. వినూత్న విధానాలతో దాదాపు అందర్నీ గట్టెక్కించిన పీకే.. సొంత రాష్ట్రంలో మాత్రం చతికిలపడ్డారు. రెండు, మూడేళ్ల క్రితం నుంచే బిహార్‌పై దృష్టిసారించిన పీకే.. 'బిహార్ బద్లావ్' పేరుతో 2022లో పాదయాత్ర చేపట్టారు. వందల కిలోమీటర్లు ఇంటింటికి తిరిగారు. బిహార్ రూపురేఖలను మార్చే ప్రయత్నం చేస్తానని చెప్పిన ఆయన జన్‌సురాజ్ పార్టీని స్థాపించారు. సామాజిక వేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకం చేసే ప్రయత్నం చేశారు. రాజకీయ నేపథ్యం, నేర చరిత్ర లేని కొత్త ముఖాలను పరిచయం చేశారు. ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, వలసల కట్టడిపై వాగ్దానాలు ఇచ్చారు. అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసి.. దాంతో వచ్చే ఆదాయాన్ని అభివృద్ధి కోసం ఖర్చుపెడతానన్నారు. ఆయన సభలకు, రోడ్‌షోలకు భారీస్థాయిలో హాజరైనప్పటికీ వాటిని ఓట్లుగా మార్చడంలో వెనకబడ్డారు. జనాదరణ ఉన్న నేతలు లేకపోవడం, సంస్థాగతంగా పార్టీ బలహీనంగా ఉండటం, కొన్నిచోట్ల క్యాడర్ తిరుగుబాటు, చివరి క్షణంలో నేతలు పార్టీలు మారడం వంటివి జన్ సురాజ్‌కు ప్రతికూలంగా మారాయి.

## ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక

ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత

**శ్రీనగర్ :** దిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడుకు కారణమైన ముష్కరుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా బలగాలు పేల్చి వేశాయి. దేశద్రోహానికి పాల్పడ్డ ఈ దుండగుడి ఇంటిని పేల్చేయడం ద్వారా గట్టి సమాధానం ఇవ్వాలని, గట్టి సందేశం ఇవ్వాలని నిర్ణయించారు. ఢిల్లీ పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రకోట వద్ద పేలుడు చోటుచేసుకున్న కారును నడిపిన ప్రధాన నిందితుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా దళాలు పేల్చివేశాయి. జమ్మూకశ్మీర్ పుల్వామాలోని అతడి ఇంటి వద్ద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ కూల్చివేత ప్రక్రియను చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడుపై కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఉమర్ ఇంటిని ధ్వంసం చేసినట్లు తెలిపాయి. సోమవారం ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. హ్యుందాయ్ ఐ20 కారు కారణంగానే ఈ పేలుడు జరిగిందని అధికారులు గుర్తించారు. పలు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా దీన్ని డాక్టర్ ఉమర్ నబీ నడిపినట్లు కనుగొన్నారు. కారులో దొరికిన ఆనవాళ్లను అతడి కుటుంబసభ్యుల డీఎన్‌ఏతో పరీక్షించగా.. కారు నడిపింది ఉమరే అని తేల్చారు. ఈ పేలుడులో అతడు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు నిర్ధరించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేదిస్తున్న క్రమంలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకుంది. నిందితుడు ఉమర్‌కు ఈ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్ వెనుక ఎవరున్నారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీశ్
# అనుమానాస్పద మృతి




**తిరుమల :** తిరుమలలో పరకామణికి సంబంధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తితిదే మాజీ ఏవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే ట్రాక్‌పై విగతజీవిగా పడి ఉన్నారు. పరకామణి కేసులో విదేశీ డాలర్లను దొంగతనం చేసిన రవికుమార్‌పై అప్పట్లో ఏవీఎస్వో సతీశ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచగా అప్పట్లో రాజకీయ నాయకులు, తితిదే ఉన్నతాధికారులు, పోలీసుల ఒత్తిడితో ఆ కేసును న్యాయస్థానంలో సతీశ్ కుమార్ రాజీ చేసుకున్నారు. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ కేసుపై సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ బృందం ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తు కీలక దశకు చేరుకుంటున్న సమయంలో.. కేసు రాజీ చేసుకున్న సతీశ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. సతీశ్‌కుమార్ ప్రస్తుతం గుంతకల్లులో జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన స్వస్థలం కర్నూలు జిల్లా పత్తికొండ. హుండీ సొమ్ము లెక్కింపు సమయంలో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తుండగా విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న సతీశ్ పట్టుకున్నారు. 2023 ఏప్రిల్‌లో రవిపై సతీశ్ ఫిర్యాదు చేశారు. 2023 మే 30న రవికుమార్‌పై విజిలెన్స్ అధికారులు ఛార్జ్‌షీట్ ఫైల్ చేశారు. కేసు నుంచి తప్పిస్తే తన ఆస్తులు తితిదేకి ఇస్తానని రవికుమార్ ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనతో అతడి ఆస్తులపై వైకాపా నేతలు కన్నేశారు. ఈ క్రమంలో రవికి చెందిన కొన్ని ఆస్తులు విరాళంగా తీసుకుంటున్నట్లు తితిదే బోర్డు తీర్మానించింది. 2023 సెప్టెంబర్ 9న లోక్‌అదాలత్‌లో కేసును వైకాపా నేతలు రాజీ చేయించారు. కూటమి సర్కారు వచ్చాక పరకామణి వ్యవహారం మళ్లీ వెలుగులోకి వచ్చింది. 2024 సెప్టెంబర్ నుంచి రవికుమార్ కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. మరోవైపు పరకామణి కేసును మళ్లీ విచారించాలని హైకోర్టు ఇటీవల సీఐడీని ఆదేశించింది. ఈ క్రమంలో తిరుమల శ్రీవారి పరకామణిలో దొంగతనం చేస్తుండగా రవికుమార్‌ను పట్టుకున్న సతీష్ ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపుతోంది. సతీష్ మృతిపై టీడీపీ సీనియర్ నేత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సంచలన కామెంట్స్ చేశారు. పరకామణిలో దొంగతనం జరుగుతుండగా రవికుమార్‌ను పట్టుకున్న సతీష్‌ను హత్య చేశారని ఆయన ఆరోపించారు. 'తాడిపత్రి వద్ద సతీష్ విగతజీవిగా పడి ఉన్నాడు. అత్యంత దారుణంగా సతీష్ కుమార్ హత్య గావింపపడ్డాడు. ఈ పరకామణి చోరీ అంశంలో వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. వారు చైర్మన్‌లుగా ఉన్న సమయంలో చోరీ, రాజీ జరిగింది. సుబ్బారెడ్డి హయాంలో టీటీడీలో ప్రత్యేకంగా రవికుమార్‌ను రక్షించేందుకు తీర్మానం చేశారు. ఆగష్టు 2023లో కరుణాకర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న నెల రోజులకే సెప్టెంబరులో లోక్ అదాలత్‌లో రాజీ కుదిర్చారు. రవికుమార్, సతీష్ కుమార్‌లు ఇద్దరూ సంతకాలు చేశారు' అని పట్టాభి ఆరోపించారు.



సంపాదకీయం

# ఎన్డీయేపైనే 'బీహార్' భరోసా

బీహార్‌లో విడుదలైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించాయి. రాష్ట్రంలో నితీష్ కుమార్ సారథ్యంలోని నేషనల్ డెమొక్రాటిక్ అలయన్స్ కూటమి అఖండ విజయాన్ని సాధించగా, తేజస్వి యాదవ్ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ కూటమి ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఫలితం కేవలం ఒక కూటమి విజయం మాత్రమే కాదు.. బిహార్ ఓటరు రాజకీయాన్ని ఎంత లోతుగా అర్థం చేసుకున్నాడో చెప్పే నిదర్శనం. బిహార్ ప్రజలు నితీష్ కుమార్ పాలనపై కొంత వ్యతిరేకత చూపించినప్పటికీ, అధికారం అప్పగించే విషయంలో స్థిరత్వాన్ని కోరుకున్నారు. గత ఐదేళ్ల పాలనలో నితీష్ కుమార్ కొన్ని వర్గాలకు, ముఖ్యంగా మహిళలకు, అమలు చేసిన సంక్షేమ పథకాలు (మద్యపాన నిషేధం వంటివి) ఆయనకు గట్టి మహిళా ఓటు బ్యాంకును అందించాయి. సంకీర్ణంలో బీజేపీ ప్రధాన పాత్ర పోషించినా, నితీష్ కుమార్ స్థిరమైన, అనుభవజ్ఞుడైన నాయకుడిగా ప్రజల్లో ఉన్న విశ్వాసం ఎన్‌డీఏ విజయానికి ప్రధాన కారణమైంది. మరోవైపు మహాఘట్‌బంధన్ ఓటమి వెనుక బలమైన అంతర్గత, వ్యూహాత్మక లోపాలు స్పష్టంగా కనిపించాయి. మహాఘట్‌బంధన్ ఓటమికి అతి పెద్ద కారణంగా మరోసారి కాంగ్రెస్ పార్టీ బలహీన ప్రదర్శనే. 2020లో 70 సీట్లలో 19 మాత్రమే గెలిచిన కాంగ్రెస్, ఈసారి 61 సీట్లలో పోటీ చేసి కేవలం ఆరు సీట్లు మాత్రమే గెలిచింది. కీలకమైన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తన వంతు సహకారాన్ని అందించకపోవడం కూటమి విజయావకాశాలను దెబ్బతీసింది. రాహుల్ గాంధీ సైతం ఎన్నికలు 'మొదటి నుంచీ నిష్పక్షపాతంగా లేవు' అని వ్యాఖ్యానించడం, అంతిమంగా కూటమి పరాజయాన్ని అంగీకరించడమే. కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన ఆర్‌జేడీ గతంలో 75 సీట్లు గెలవగా, ఈసారి కేవలం 25 సీట్లతో సరిపెట్టుకుంది. యవతలో తేజస్వి యాదవ్ పట్ల సానుభూతి ఉన్నా, పాత 'జంగల్ రాజ్' పాలనపై ప్రజల్లో ఉన్న భయాన్ని ఎన్‌డీఏ సమర్థవంతంగా ప్రచారం చేయగలిగింది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం ఎన్‌డీఏకు నిర్ణయాత్మకమైన మలుపునిచ్చింది. రాష్ట్ర సమస్యలతో పాటు జాతీయవాదం, కేంద్ర పథకాల లబ్ధి, డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రయోజనాలను బీజేపీ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. ప్రధాని మోదీ ప్రచారం ఓటర్లను, ముఖ్యంగా బీజేపీ సంప్రదాయ ఓటు బ్యాంకును ఏకం చేయడంలో కీలకపాత్ర పోషించింది. కాంగ్రెస్ పార్టీని 'పరాన్నజీవి'గా విమర్శిస్తూ ప్రధాని చేసిన వ్యాఖ్యలు, కాంగ్రెస్‌తో జతకట్టడంపై ప్రజల్లో ఉన్న అనుమానాలను బలపరిచాయి. ఎన్నికల ఫలితాలు ఎన్‌డీఏ యొక్క సమర్థవంతమైన సామాజిక సమీకరణాన్ని ప్రతిబింబిస్తున్నాయి. బీజేపీ పాత సంప్రదాయ అగ్రవర్ణ ఓటు బ్యాంకుతో పాటు, అత్యంత వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు కూడగట్టుకోగలిగింది. నితీష్ కుమార్ సామాజిక వర్గం మరియు మహిళల మద్దతు దీనికి జత కలవడంతో ఎన్‌డీఏకు తిరుగులేని విజయం దక్కింది. బిహార్ ప్రజలు స్థిరమైన, అనుభవజ్ఞులైన పాలనకే మొగ్గు చూపారు. తేజస్వి యాదవ్ పోరాటం గట్టిగా ఉన్నప్పటికీ, కూటమి బలహీనతలు, ప్రజల్లో ఉన్న చారిత్రక భయాలు ఆయన్ను అధికారానికి దూరం చేశాయి. ఈ విజయం రాబోయే ఐదేళ్లలో బిహార్ అభివృద్ధికి నూతన శకానికి నాంది అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. నూతన పాలకవర్గం ఈ భారీ మెజారిటీని కేవలం అధికారం కోసం కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఉపయోగించాలి. మహాఘట్‌బంధన్ ఈ ఓటమిని సమీక్షించుకుని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగించాల్సిన అవసరం ఉంది.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# విశాఖకు మహర్దశ.. అదిగో దిశ..!

విశాఖ.. భౌగోళికంగా, పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెంది ఉన్న ఈ మహానగరం అదెందుకో గాని కొన్ని కోణాల్లో పరికిస్తే ఒక దగ్గర ఆగిపోయింది. కారణం.. నిస్సందేహంగా ప్రభుత్వాల నిర్లక్ష్యమే. ఇదే తెలుగుదేశం ప్రభుత్వం 1994, 2004 మధ్య అభివృద్ధి అంటే హైదరాబాదే సుమా అనే ధోరణిలో మొత్తం పెట్టుబడులన్నీ.. ఆమాటకొస్తే రాష్ట్ర రాబడి అంతా అప్పటి ఉమ్మడి రాష్ట్రం రాజధాని హైదరాబాద్ మీదనే ఖర్చు చేసి ఆ నగరం దేశంలోని మహానగరాల్లో ఒకటిగా రూపొందేలా కృషి చేసింది. ఆ తర్వాత 2004, 2009 మధ్య కాలంలో కూడా ప్రధానంగా నిధులన్నీ హైదరాబాద్ పైనే వెచ్చించినా 2009 లో రాజశేఖరరెడ్డి మరణం తర్వాత సుస్థిర ప్రభుత్వం లేని కారణం, అటు తెలంగాణ ఉద్యమం ఊపందుకోవడం, విడిపోవడం తథ్యం అని తేలిపోవడంతో.. ఒక హైదరాబాద్ అనేమిటి ఉమ్మడి రాష్ట్రం అభివృద్ధి మొత్తం మందగించింది.

సరే.. రాష్ట్రం విడిపోయి హైదరాబాద్ అటు వెళ్లిపోయిన పిదప ఆంధ్ర ప్రాంతానికి జరిగిన నష్టం గురించి అందరికీ తెలిసివచ్చింది. ఈలోగా కొత్త రాష్ట్రానికి కొత్త రాజధాని.. అప్పుడు కూడా విశాఖకు మొండి చెయ్యి చూపి.. కారణాలు ఏవైనా గాని.. చంద్రబాబు నాయుడు అమరావతి వైపు మొగ్గు చూపారు. 2014-19 మధ్య కాలమంతా అమరావతి ప్రచారంతోనే సాగిపోయింది. ఇక2019 ఎన్నికల్లో వైసీపీ గెలుపు, జగన్మోహనరెడ్డి అధికారంలోకి రావడం, మూడు రాజధానుల బాగోతం నడిచి మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడిటికీ చెడి అయిదేళ్ల పాటు రాజధాని లేని నగరంగా మిగిలిపోయింది. అటు అమరావతి, ఇటు విశాఖ రెండూ అభివృద్ధికి నోచుకోలేకపోయాయి.

నిజానికి దేశంలోని చాలా రాష్ట్రాలతో పోలిస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి రాష్ట్రానికి పెద్ద మైనస్ పాయింట్ ప్రత్యామ్నాయ మహానగరం. ముక్కుసూటిగా చెప్పాలంటే ప్రత్యామ్నాయ రాజధానిని సిద్ధం చేసుకుని ఉంచుకోలేకపోవడం. అదే చేసి ఉంటే.. రాష్ట్రం విడిపోగానే విశాఖ, విజయవాడ, తిరుపతి ఈ మూడింటిలో ఏదో ఒకటి రెడీమేడ్ రాజధానిగా అవతరించి ఉండేది. ఆ పరిస్థితి లేకపోవడంతో కొత్త రాష్ట్రంగా ఏర్పడి పదకొండేళ్లు గడిచినా రాజధాని ఇంకా బాలారిష్టాల దశను అధిగమించలేకపోయింది..!

మొహమాటం లేకుండా చెప్పాలంటే రాజధాని కావాల్సిన అర్హతలన్నీ విశాఖకు మెండుగా ఉన్నాయి. ప్రపంచ స్థాయిలో చూసుకున్నా వైజాగ్ అంటే ఒక రకమైన గ్లామర్, క్రేజ్, సముద్ర తీరం. ఇప్పటికే బ్రహ్మాండమైన పోర్ట్ ఉంది. ఉక్కు కర్మాగారంతో పాటు ఎన్నో పరిశ్రమలు, విమానాశ్రయం, ఇక సుందర నగరంగా విశాఖ ప్రశస్తి గురించి చెప్పనక్కర్లేదు. విద్యావైద్యరంగాల్లో కూడా విశాఖను ఎంచడానికి లేదు. పక్కనే భీమిలి, అటు అరకు వంటి పర్యాటక ప్రాంతాలు, సింహాచలం వంటి పుణ్యక్షేత్రం విశాఖ కీర్తిని మరింత పెంచే ఆభరణాలు, అవతల అనకాపల్లి, ఇవతల విజయనగరం.. కాస్త అటుగా శ్రీకాకుళం.. ఆ మధ్యలో పైడి భీమవరం ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్. ఎక్కడా లేనంత సుదీర్ఘ తీరప్రాంతం.. త్వరలోనే ప్రారంభం కానున్న అంతర్జాతీయ విమానాశ్రయం. దేనికి లోటు. ఏంటి తక్కువ. ప్రభుత్వాల చిన్నచూపు తప్ప.



> సరే.. రాష్ట్రం విడిపోయి హైదరాబాద్ అటు వెళ్లిపోయిన పిదప ఆంధ్ర ప్రాంతానికి జరిగిన నష్టం గురించి అందరికీ తెలిసివచ్చింది. ఈలోగా కొత్త రాష్ట్రానికి కొత్త రాజధాని.. అప్పుడు కూడా విశాఖకు మొండి చెయ్యి చూపి.. కారణాలు ఏవైనా గాని.. చంద్రబాబు నాయుడు అమరావతి వైపు మొగ్గు చూపారు. 2014-19 మధ్య కాలమంతా అమరావతి ప్రచారంతోనే సాగిపోయింది. ఇక2019 ఎన్నికల్లో వైసీపీ గెలుపు, జగన్మోహనరెడ్డి అధికారంలోకి రావడం, మూడు రాజధానుల బాగోతం నడిచి మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడిటికీ చెడి అయిదేళ్ల పాటు రాజధాని లేని నగరంగా మిగిలిపోయింది. అటు అమరావతి, ఇటు విశాఖ రెండూ అభివృద్ధికి నోచుకోలేకపోయాయి.

ఇప్పుడు చూడాలి. రానున్న దశాబ్దం విశాఖదే కావాలి. ఐటీ రంగం దృష్టి ఇప్పటికే విశాఖపై ఉంది. గూగుల్ వచ్చేస్తోంది. ఇంకెన్నో దిగ్గజ సంస్థలు విశాఖ రావడానికి మొగ్గు చూపుతున్నాయి. కావాల్సిందల్లా ప్రభుత్వం తరపు నుంచి కృషి. ఇదిగో.. ఇప్పుడు విశాఖలో జరగనున్న సదస్సుతో ఆ దిశగా కూడా పెద్ద అడుగు పడుతున్నట్టే. నలభై దేశాల నుంచి మూడువేల మంది ప్రతినిధులు హాజరవుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు విశాఖ స్వరూపాన్నే మార్చేసే అవకాశాలు ఉన్నాయి. ఆధునిక ప్రపంచం దృష్టి మరోసారి విశాఖపై దృఢంగా పడనుంది. రెండురోజుల పాటు జరగనున్న సదస్సు ద్వారా 410 ఒప్పందాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. మొత్తం 9.80 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయి. ప్రారంభసూచకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖలో 2.70 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. లోకేశ్ అప్పుడే ఆ దిశగా పెద్ద అడుగులే వేశారు. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే ఉద్యోగాల కల్పన..ఇతర అభివృద్ధి రంగాల పరంగా విశాఖకు, మొత్తం ఉత్తరాంధ్ర ప్రాంతానికి మహర్దశ పట్టేసినట్టే. సుందర విశాఖ రానున్న రోజుల్లో హైదరాబాద్, బెంగళూరు అనేమిటి.. ముంబై తో సమానమైన అభివృద్ధిని సాధించే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. మరోవైపు సినిమా పరిశ్రమను కూడా విశాఖకు తీసుకువచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా జరగాలి. సమీప భవిష్యత్తులో మనం సరికొత్త విశాఖను చూడాలి. చూస్తాం కూడా. గొప్ప గొప్ప సంస్థలు, కార్పొరేట్ ఆస్పత్రులు, నయా పరిశ్రమలు, అంతర్జాతీయ విమానాశ్రయం, వ్యాపార వాణిజ్య అభివృద్ధి, మరింతగా సుందరీకరణ, రాజకీయంగా ఇంకా.. ఇంకా ప్రాధాన్యత. ఈ గొప్ప కల నిజం కావడానికి ఇప్పుడే, ఈ రోజే శ్రీకారం..!

సురేష్ కుమార్ ఎలిశెట్టి
9948546286, 7995666286

## దుండిగల్ మున్సిపాలిటీలో

# అక్రమ నిర్మాణాలు



**మేడ్చల్, నవంబర్ 14 (మనసులో మాట):**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా కొన్ని భవనాలు, సెల్లర్లు నిర్మితమవుతున్నాయి. స్థానికులు ఈ పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ఇలా భవనాలు అనుమతి లేకుండా ఎలా నిర్మించబడుతున్నాయి?" అని వారు ప్రశ్నిస్తున్నారు. వీటిని నివారించడానికి అధికారుల చర్యలు ఎంతవరకు ఫలితాన్నిస్తాయి అని . స్థానికులు ప్రశ్నిస్తున్నారు %-% అనుమతి లేని భవనాలు ఎందుకు మళ్లీ మళ్లీ నిర్మించబడుతున్నాయి? మున్సిపల్ పర్యవేక్షణ ఎందుకు పరిమితం అయ్యింది? అధికారుల చర్యలు తీసుకోకపోవటం , వాటిని అమలు చేయకపోవటం వల్ల భవనాల భద్రతా ప్రమాణాలు, నగర నియంత్రణపై నమ్మకం తగ్గుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మున్సిపల్ అధికారులచూసీ చూడనట్లు వ్యవహరిస్తూ , అనుమతులు యథేచ్ఛగా ఇస్తున్నారని . "మున్సిపల్ వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ప్రమాదాలు రాకుండా ఉండేందుకు, అనుమతి లేని భవనాలను వెంటనే ఆపాలి" అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





# భావాలు ప్రకటించే స్వేచ్ఛ కావాలి

- **నేడు 'డే ఆఫ్ ది ఇంప్రిజన్డ్ రైటర్'**

ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 15వ తేదీని 'డే ఆఫ్ ది ఇంప్రిజన్డ్ రైటర్'గా పాటిస్తారు. ఈ రోజును అంతర్జాతీయంగా ఖైదు చేయబడిన లేదా హింసకు గురైన రచయితలు, పత్రికా విలేకరులు, కవులు, భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం పోరాడుతున్న ప్రతిభావంతులకు సంఘీభావంగా పాటిస్తారు. తమ రచనల ద్వారా, అభిప్రాయాల ద్వారా సత్యాన్ని మాట్లాడేందుకు ప్రయత్నించినందుకు అనేక దేశాల్లో రచయితలు బెదిరింపులు, అక్రమ అరెస్టులు, జైలు శిక్షలు ఎదుర్కొంటున్నారు. ఈ దినోత్సవం ద్వారా వారి త్యాగాలను స్మరించి, వారి స్వేచ్ఛ కోసం డిమాండ్ చేయడం జరుగుతుంది.

### అంతర్జాతీయ నేపథ్యం


భావ ప్రకటనా స్వేచ్ఛను పరిరక్షించే ప్రపంచ సంస్థ పీఈఎన్ ఇంటర్నేషనల్ ఈ రోజును నిర్వహిస్తుంది. రచయితలు వారి భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడంలో ఎదుర్కొనే ప్రమాదాలను, అణిచివేతలను ప్రపంచ దృష్టికి తీసుకురావడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశం. రచయితలు సమాజంలో మార్పు తీసుకురాగల శక్తివంతమైన సాధనాలుగా పనిచేస్తారు. అందుకే నిరంకుశ ప్రభుత్వాలు మొదటగా వారి గొంతులను అణచివేయడానికి ప్రయత్నిస్తాయి.

### భారతదేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ సవాళ్లు

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం అయినప్పటికీ, భావ ప్రకటనా స్వేచ్ఛకు సవాళ్లు ఎదురవుతున్నాయి. అనేక మంది జర్నలిస్టులు, కార్యకర్తలు మరియు రచయితలు తమ రచనలు లేదా అభిప్రాయాల కారణంగా బెదిరింపులు, పరువు నష్టం కేసులు, రాజద్రోహం వంటి తీవ్రమైన ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ విధానాలను విమర్శించేవారు తరచుగా అణచివేతకు గురవుతున్నారు. మానవ హక్కుల ఉల్లంఘనలు, పేదల సమస్యలు, లేదా ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపిన రచయితలు, కార్యకర్తలు అక్రమ అరెస్టులు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులు కొన్ని సంవత్సరాల పాటు కొనసాగడం వల్ల వారి స్వేచ్ఛ, కెరీర్ దెబ్బతింటాయి.

### తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో..

రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా సామాజిక న్యాయం, ప్రాంతీయ సమస్యలు, భూవివాదాలు, పర్యావరణ అంశాలపై గళం విప్పే రచయితలు, జర్నలిస్టులు అప్పుడప్పుడు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ దళిత, వెనుకబడిన వర్గాల హక్కులు, పీడిత ప్రజల జీవితాలపై దృష్టి సారించే కవులు, ప్రజా రచయితలు తమ రచనల ద్వారా వ్యవస్థను ప్రశ్నించినందుకు కేసులను ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. గతంలో వేర్వేరు ప్రాంతీయ ఉద్యమాల సమయంలో లేదా రాజకీయ సంక్షోభాల సందర్భంలో, తమ అభిప్రాయాలను బలంగా వ్యక్తం చేసిన సాహిత్యకారులు అజ్ఞాతంలోకి వెళ్లడం లేదా అరెస్టులు కావడమనేది చరిత్రలో ఉంది. ఈ గొంతులను స్మరించుకోవడం నేటి అవసరం.




### ఈ రోజు లక్ష్యం

నవంబర్ 15న ప్రపంచవ్యాప్తంగా ఖైదీలైన ఐదుగురు ప్రముఖ రచయితల కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించడం పీఈఎన్ ఇంటర్నేషనల్ సంప్రదాయం. ఈ దినోత్సవం కేవలం జైలులో ఉన్నవారిని గుర్తు చేసుకోవడం మాత్రమే కాదు, రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కును పరిరక్షించడానికి నిరంతరం పోరాడాలని, రచయితలు నిర్భయంగా సత్యాన్ని రాయడానికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని ప్రభుత్వాలను కోరడానికి ఈ రోజు దోహదపడుతుంది. సమాజంలో మార్పు రావాలంటే ప్రశ్నించే గొంతు బలంగా ఉండాలి. ఆ గళాలకు మద్దతుగా నిలబడాల్సిన బాధ్యత పౌరులుగా మనందరిపై ఉంది.

# గంధాలయాల్లో సమాచార కేంద్రాలు అవసరం

## ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సభ్యులు రౌతు రామ్మూర్తి నాయుడు



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 14:** గ్రంధాలయాలలో కేవలం గ్రంధాల పఠనకే కాకుండా వాటిలో సమాచార నిక్షిప్తత కూడా జరగాలని ఎవరికి ఏ సమాచారం కావాలన్నా వాటిని పొందుపర్చేవిధంగా సమాచార కేంద్రాలు కూడా అందులో ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సభ్యులు రౌతు రామ్మూర్తి నాయుడు కాంక్షించారు. శుక్రవారం 58వ గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గురజాడ కేంద్ర గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. చాలా ఏళ్ళుగా గ్రంధాలయాల అభివృద్ధిపై నిర్లక్ష్యం చూపుతున్నారని ఆవేదన వ్యక్త చేశారు. ఇటీవల ప్రభుత్వం మారాక వీటిపై దృష్టి పెట్టారని..ఇకపై కావలసిన మౌలిక సదుపాయాల కల్పన, అవసరమైన నిర్మాణాలు చేపట్టేందుకు కృషి జరుగుతున్నాదని అన్నారు. గ్రంధాలయ మాజీ అధ్యక్షులు రొంగలి పోతన్న మాట్లాడుతూ, గ్రంధాలయాలు జ్ఞాన ప్రబోధానికి ఆధారస్తంభాలు అని తెలిపారు. ప్రభుత్వం గ్రంధాలయాల మనుగడను బలపరచడం, పుస్తక పఠనాన్ని ప్రజల్లో మరింత విస్తరించడం లక్ష్యంగా వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోందని వివరించారు.విద్యార్థులు, యువత పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుని తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పుస్తకాలు మాత్రమే మనలో ఆలోచన, ఆత్మవిశ్వాసం, సమాజంపై అవగాహన పెంచుతాయని గుర్తు చేశారు.జిల్లాలోని గ్రంథాలయాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో సిబ్బంది కొరత, గ్రంథాలయ సెస్ నిధుల సేకరణ, పుస్తకాల నవీకరణ, వసతుల అభివ ృద్ధి వంటి అంశాలు ఉన్నాయని, వీటి పరిష్కారానికి సభ్యులు, స్థానిక సంస్థలు, గౌరవప్రద పౌరులు కలిసి పని చేయాలని కోరారు. గ్రంథాలయాలు నిలబడాలంటే ప్రజలు పాలుపంచుకోవడం అత్యంత అవసరమని అన్నారు.సమావేశంలో డాక్టర్ ఏ.గోపాలరావు మాట్లాడుతూ 1968 నుంచి వారోత్సవాలు ప్రారంభమయ్యాయని ..స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు గ్రంథాలయ ఉద్యమంలో ఎందరో త్యాగధనులు వారి ఆస్తులు, ప్రాణాలు కోల్పయారని విశదీకరించారు. ఒక గ్రామంలో ఒక గుడి.. ఒక బడి..ఒక గ్రంథాలయం ఉండాలన్నారు. గ్రందాలయాల ఆవశ్యకతని తెలియజేస్తూ విద్యార్థులతో... ఉపాధ్యాయులతో.. తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురజాడ పబ్లిక్ స్కూల్ ఐదవతరగతి విద్యార్థిని వై.యోజక ప్రదర్శించిన "సత్యహరిశ్చంద్ర" నాటకంలోని కాటిసీను ప్రేక్షకులను మంత్రముగ్ధులని చేసింది. కార్యక్రమాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బి.లక్ష్మి సభకు అధ్యక్షత వహించగా ..ఎస్.కె. భాషా తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, పాటలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పుస్తకాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వారోత్సవాలకు ప్రత్యేక ఆకర్షితను

# డాక్టర్ ఎల్ సత్యవతికి 'జయంతి' పురస్కారం



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 14:** గ్రంధాలయాలకు అమూల్యమైన సేవలు అందించి చిరస్మరణీయుడిగా నిలిచిన జయంతి రామలక్ష్మమూర్తి స్మారక పురస్కారాన్ని సీతం కాలేజ్ చీఫ్ లైబ్రేరియన్ డాక్టర్ ఎల్ సత్యవతికి ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షుడు సముద్రాల గురు ప్రసాద్ తో కలిసి మాజీ పార్లమెంట్ మాజీ సభ్యురాలు డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీ ప్రదానం చేశారు. ఏపీ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో సీతం కాలేజీలో జరిగిన గ్రంథాలయ వారోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలుగా నిలిచాయని ,విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థానాలకు చేరిన వ్యక్తులను తీర్చిదిద్దినవి పుస్తకాలేనని అన్నారు .గురు ప్రసాద్ మాట్లాడుతూ పుస్తకాలు అంటే కేవలం కాగితాల గుచ్చాలు కాదు.పుస్తకాలు చీకటి కవాటాలు తెరిచి వెలుతురు వాకిళ్ళ ఎదుట నిలబెడతాయి అని ,పుస్తకాలు మస్తిష్క వికాస సాధనాలని,పుస్తకం చదివితే మస్తకం వికసిస్తుందని అన్నారు .కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు పిన్నింటి కళావతి,ప్రధాన కార్యదర్శి ఎం సుభద్ర దేవి ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డివి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదేశమ్మ ప్రదమ ఆలయ వార్షికోత్సవం



**చీడికాడ, నవంబరు 14, (మనసులో మాట)** మండలంలో బయలు పూడి గ్రామంలో శ్రీ పరిదేశమ్మ ప్రథమ ఆలయ వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రజలు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కోలాటం ఏర్పాటు చేశారు మధ్యాహ్నం భారీ అన్న సమరాధన కార్యక్రమం జరిగింది ఈ అన్న సమరాధలో బయలు పూడి బి సింగవరం జైత వరం దిబ్బపాలెం గ్రామాలు చెందిన ప్రజల పాల్గొని ప్రసాదం స్వీకరించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గవర్ల అనకాపల్లిలో నెహ్రూ జయంతి వేడుకలు

## నివాళులు అర్పిస్తున్న గ్రామ పెద్దలు



**మునగపాక, నవంబర్ 14, (మనసులో మాట)** మండలంలో గల గవర్ల అనకాపల్లిలో చాచా నెహ్రూ జయంతి సందర్భంగా మరియు బాలల దినోత్సవం సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సిపిఎం నేత ఆలమహేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరీ సంక్షేమ సంఘం తోటాడ క్లస్టర్ అధ్యక్షులు పలమరశెట్టి ఆనందరావు మాట్లాడుతూ చాచా నెహ్రూ బాలల పట్ల అమితమైన ప్రేమాభిమానాలు ఉండేవని, అందుకే ఆయన జన్మదిన బాలల దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయి తీగా వస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త రామలక్ష్మి, గ్రామ పెద్దల సూరిబాబు, కాండ్రేగుల రాము, మల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## తొలగించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను

# యధాస్థితి స్థానంలో ఏర్పాటు చేయాలి





**పాయకరావుపేట నవంబర్ 14 మనసులో మాట..** మండలంలోని అరట్లకోట గ్రామ పరిధిలో లేఅవుట్లో వేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను యధాస్థితి స్థానంలో ఏర్పాటు చేయాలని లేఅవుట్లో స్థలాలు కొన్న యజమానులు కోరుతున్నారు. లేఅవుట్లో ఇళ్ళు నిర్మించుకునేందుకు సుమారు 6 లక్షల రూపాయలు ఖర్చు చేసి 12 విద్యుత్ స్తంభాలు వేయించి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పెట్టించినట్లు లేఅవుట్ డెవలపర్ చిక్కాల శ్రీనివాసరావు తెలిపారు. సుమారు ఏడు సంవత్సరాల క్రితం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వేయించగా నిర్మాణాల చేసుకున్న వారికి రెండు విద్యుత్ కనెక్షన్లు కూడా ఇచ్చారని తెలిపారు. విద్యుత్ కనెక్షన్లకు బిల్లులు చెల్లించలేదని విద్యుత్ కనెక్షన్లు తొలగించారని, అయితే విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ కూడా ఎటువంటి అనుమతులు లేకుండా సమాచారం ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులు తొలగించారని తెలిపారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఇతర ప్రాంతంలో ట్రాన్స్ ఫార్మర్ అవసరం ఉందని, ప్రస్తుతం ఇక్కడ ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కింద విద్యుత్ కనెక్షన్లు లేవని, అవసరమైనప్పుడు తిరిగి ఏర్పాటు చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు చెప్పినట్లు చిక్కాల శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, తొలగించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని గత 20 రోజులుగా విద్యుత్ శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలంటే కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారని స్థల యజమానులు నడిగట్ల ప్రసాద్, మత్తుర్తి భార్గవ్ కిరణ్, మామిడి గణేష్, గండేపల్లి సత్యనారాయణ, పోసిన బుజ్జి తదితరులు వాపోతున్నారు. ఇప్పటికైనా తొలగించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి, ఇళ్ళు నిర్మించుకునేందుకు సహకరించాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ వివరణ కోరగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వినియోగంలోకి లేకపోవటం వల్ల అక్కడ నుంచి తొలగించామని, అక్కడి వారికి అవసరమైతే తిరిగి దరఖాస్తు చేసుకొని, ఫీజులు చెల్లించాలని తెలిపారు.



# పెందుర్తి శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 14...** పెందుర్తి శ్రీ చైతన్య పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి తారకేశ్వర రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకి బాలలు అంటే అమితమైన ప్రేమ అని, తన జన్మదినాన్నీ బాలల దినోత్సవంగా జరపాలని ఆయన కోరినట్లు తెలిపారు. బాలల బంగారు భవిష్యత్తుతోనే భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలబాలికలు వివిధ రకాలు వేషధారణలతో అలరించారు. విద్యార్థినీ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మొబైల్ వాడకం వలన జరిగే నష్టాలను నాటక రూపంలో విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. విజయనగర సామ్రాజ్య కళావైభవము గురించి విద్యార్థులు నాట్య రూపకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా చైతన్య పాఠశాలల ఉత్తరాంధ్ర పాఠశాలల ఏ.జీ.యం. యం వి.సురేష్ ,రీజనల్ ఇన్చార్జ్అహ్మద్ అలీ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో అకాడమిక్ డీన్ యం. ఆర్ .వి. శేషగిరి, సి బ్యాచ్ ఇన్చార్జ్ హఫ్సా, ఐకాన్ ఇన్చార్జ్ టి. లక్ష్మణ మూర్తి, ప్రైమరీ ఇన్చార్జ్ వి.ధనలక్ష్మి , ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ టి .శోభ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.


# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



**పాయకరావుపేట నవంబర్ 14 మనసులో మాట..** పాయకరావుపేట శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,మండల విద్యాశాఖ అధికారి, గ్రంథాలయ కమిటీ సభ్యులు పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు.అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలదండలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.

# జూబ్లీ హిల్స్ గెలుపు రేవంత్ రెడ్డి పాలనకు గీటు రాయి

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి షేక్ షఫీవల్లీ



**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 14..** తెలంగాణాలోని జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనాదక్షతకు గీటురాయిగా నిలుస్తుందని, ఏపీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా పేర్కొన్నారు. శుక్రవారం పెందుర్తిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆశించిన దానికంటే ఎక్కువ మెజార్టీ ఇచ్చిన జూబ్లీ హిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను తెలంగాణ ప్రజలు మనస్పూర్తిగా స్వాగతించారని వెల్లడించారు. 2028 ఎన్నికల్లోను కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని దీమా వ్యక్తం చేసారు. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ కు షఫీ అభినందనలు తెలియచేసారు.

# ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు



**అరకులోయ,నవంబర్14 (మనసులో మాట):** అరకు లోయలో ఘనంగా బిర్సముండా వేడుకలు అరకులోయలో గల గిరిజన సంఘం కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించ్చారు.

బిర్సా ముండా జయంతి వేడుకలు సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుకిల్లోసురేంద్రమాట్లాడు తూబిర్సా ముండా జయంతి జరుపుకునే నైతిక హక్కు బిజెపికి లేదని సురేంద్ర అన్నారు. ముఖ్యంగా అడవి, భూమి, నీరు, ఆదివాసులకే దక్కాలని భగవాన్ బిర్స ముండా చేసిన పోరాటం మరవలేదన్నారు. అయితే అందుకు భిన్నంగా బిజెపి కూటమి ప్రభుత్వం అడవులను సాగు భూములను అటవీ సంపదలను అంబానీ, నవయుగ కంపెనీలకు పవర్ ప్రాజెక్ట్ పేరుతో చట్ట విరుద్ధంగా ఆదివాసులకు చెందిన భూములను కట్టబెడుతున్నారని అందుకనే నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్, ప్రభుత్వాలు భగవాన్ బిర్సా ముండా ఆశయాలు కోసం పని చేస్తున్నామని చెప్పే నైతిక హక్కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. జాతి సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకుకట్టబెడుతూ భగవాన్ బిర్సా ముండా జయంతిని పాడేరు పట్టణంగా నిర్వహించి ప్రజలను ఆదివాసులను మభ్యపెట్టలని ప్రయత్నం చేశా రన్నారు.

భారతదేశం లో బ్రిటిష్ అరాచక పరిపాలను వ్యతిరేకంగాఅతి పిన్న వయసులోనే తెల్ల దొరలను గడగడలాడించిన విప్లవ వీరుడు భగవాన్ బిర్షముండా అని సురేంద్ర గుర్తు చేశారు. ఆదివాసి తెగలను రక్షణ కోసం ఆదివాసుల నివాసముంటున్న అడవి నీరు భూమి పై హక్కు ఆదివాసులదేనని పెద్ద ఎత్తున ఆదివాసి గుంపులను ఐక్యం చేసి విరోచిత పోరాటం నిర్వహించారు.

నాటి నుండి నేటివరకు ఆదివాసి హక్కులపై పాలకులు చేస్తున్న దాడులను ఎదుర్కోవడానికి బిర్సా ముండా,అల్లూరి సీతారామరాజు, మన్రి కామయ్య లాంటి అనేక మంది స్వతంత్ర సమరయోధులు యొక్క వారసత్వంగా ఆదివాసి ప్రాంతంలో సిపిఎం పార్టీ నిరంతరం పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. చట్ట విరుద్ధంగా హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మించి ఆదివాసులను జలసమాధి చేస్తామంటే సహించేది లేదని అందుకు పెద్ద ఎత్తునపోరాటంనిర్వహిస్తుందన్నారు.బిర్స ముండ పోరాట ఫలితంగా ఆదివాసులకు లభించిన అటవీ హక్కుల చట్టం పెసా చట్టం అడవి మీద హక్కులను కాలరాస్తూ బడా పెట్టుబడిదారులకు నరేంద్ర మోడీ నాయకత్వంలో హోల్సేల్ గా అటవీ భూములను సాగు భూములను కారు చవుకగా అమ్మడానికి సిద్ధమైందని అందులో భాగంగానే గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో అంబానీ అదాని నవయుగ కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. ఆదివాసులకు ఉన్న పెసా చట్టం గ్రామసభ అనుమతి లేకుండా బడా కార్పొరేట్ పెద్దలకు కట్టబెడుతున్న నరేంద్ర మోడీ కపట ప్రేమ చూపించడానికి బిర్సముండ పేరు చెప్పి ఆదివాసులకు మోసగించి అటవీ సంపదను కొల్లగొట్టడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఆయన విమర్శించారు.నరేంద్ర మోడీ బాటలో నడుస్తూ కూటమి ప్రభుత్వం మన రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న చట్టాలను తుంగలో తొక్కుతూ అధికార దాహంతో పాలన చేస్తుందని

ఇటువంటి పరిస్థితుల్లో ఆదివాసులకు నిలువ నీడ లేకుండా చేయడానికి అనేక చట్టాలు మార్పులు చేశారు. బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం ప్రస్తుతం 10 గంటలకు పెంచుతూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రభుత్వఉద్దేశం బడా పెట్టుబడిదారులకు మన జాతీయ సంపదను శ్రమ దోచుపెట్టడానికి దోచుపెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.భవిష్యత్తులో బిజెపి కూటమి ప్రభుత్వం యొక్క విధానాలను వ్యతిరేకిస్తూ ఆదివాసుల హక్కులు చట్టాలు తమ అడవి రక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలంతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకలను ఎదుర్కొని ఆదివాసుల సాంప్రదాయలు హక్కులు పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం

# పాకలో బాల్య విద్య! పదేళ్లుగా అందని ప్రభుత్వ భరోసా

## కూటమి ప్రభుత్వని కైనబడుతుందా? ఈ దయనీయ స్థితి



**గూడెం/సీలేరు నవంబర్ 14:(మనసులో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే వీధి మండలం, దుప్పుల వాడ పంచాయతీ పరిధిలోని బంధ వీధి గ్రామ ఎంపీపీ పాఠశాల స్థితిగతులు అత్యంత అధ్వానంగా మారాయి. సొంత భవనం లేక, కనీస వసతులు కరువై పదేళ్లుగా ఆగిపోయిన నిర్మాణ పనుల కారణంగా ఆ గ్రామ విద్యార్థులు భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది గ్రామంలో మొత్తం 32 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్నారు. అయితే, పాఠశాల భవనం లేకపోవడంతో నిస్సహాయులైన గ్రామస్తులే చొరవ తీసుకుని, తమ పిల్లల చదువు ఆగి పోకూడదనే ఉద్దేశంతో తాత్కాలికంగా ఒక పాకను నిర్మించి అందులోనే విద్య బోధన జరిగేలా చూస్తున్నారు. ఈ పాకలోనే ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటూ పాఠాలు చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది సుమారు పదేళ్ల క్రితం, అంటే 2014లో బంధ వీధి ఎంపీపీ పాఠశాలకు మంజూరైన భవన నిర్మాణ పనులు ఏ కారణం చేతనో మధ్యలోనే ఆగిపోయాయి. అప్పటినుండి నేటి వరకు ఆ నిర్మాణాన్ని పూర్తి చేసే దిక్కులేని పరిస్థితి నెలకొంది. నిధులున్న, నిర్మాణం పట్ల పాలకుల నిర్లక్ష్యంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు, ఎండల నుంచి రక్షణ లేని పాకలో తమ పిల్లలను చదివించాలంటే భయంగా ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పుడైనా కొత్తగా కొలువుతీరిన కూటమి ప్రభుత్వమైనా తమ సమస్యను దృష్టిలో పెట్టుకోవాలని, తక్షణమే స్పందించి, ఆగిపోయిన పాఠశాల భవనాన్ని పూర్తి చేయించి, తమ పిల్లలకు కనీస వసతులతో కూడిన మెరుగైన విద్యను అందించాలని బంధ వీధి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# యువత మత్తు జోలికి పోవద్దు....

## యువతకు అవగాహన పరుస్తున్న గోమంగి మండల సాధన సమితి



**పెదబయలు నవంబర్ 14 (మనసులో మాట) :** యువత మత్తు చెడు వ్యసనాల జోలికి పోకుండా అవగాహన పరుస్తున్న గోమంగి మండల సాధన సమితి నాయకులు కూడ రాధాకృష్ణ, గంపరాయి ధనుంజయ్, కే మత్స్య కొండబాబు వారు మాట్లాడుతూ: యువత మత్తు, గంజాయి లాంటి వ్యసనాలకు జోలికి పోకుండా, మంచి మార్గంలో యువత ముందుండాలని, గంజాయి కేసుల్లో ఇరుక్కొని జీవితాలు పాడు చేసుకోవద్దని, అనేకమంది యువత జైల్లో మగ్గుతున్నారని, వారి కుటుంబాలు రోడ్డున పడిన పరిస్థితి ఉందని, యువత చెడు వేసినాల జోలికి పోకుండా గ్రామం పంచాయతీ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని యువతను చైతన్యపరిచేందుకు గ్రామ గ్రామన్న సమావేశాలు ఏర్పాటు చేస్తామని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గోమంగి మండల సాధన సమితి నాయకులు ఒక అనంత పద్మనాభం, కె. మేఘరాజు, లోచెలి భగీరథ రావు, కే.బొంజు బాబు, ఎలమంచిలి, గోమంగి భాస్కరరావు, కే.మహేష్, లాలి బాబు, కుమారి మోహన్రావు, గోమంగి.నాగరాజు, గంపరాయి సత్యం, గోమంగి.దేవి నాయుడు, సిసింద్రీ, మురళి, శంకర్, సూర్యనారాయణ, కే లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# హుకుంపేటలో గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం



**హుకుంపేట నవంబర్ 14 (మనసులు మాట)..** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని హుకుంపేట శాఖ గ్రంథాలయంలో శుక్రవారం వేడుకలను ఘనంగా ప్రారంభించారు. గ్రంథాలయం శాఖ అధికారి ఎం. సత్యవతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నెహ్రూ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హుకుంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సువర్ణరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం సువర్ణరాజు మాట్లాడుతు విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి. రోజువారీగా గ్రంథాలయాన్ని సందర్శించి జ్ఞానం పెంచుకోవాలి. పుస్తకాల ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యం అని సూచించారు. గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శనలు, పఠనాభిరుచి కార్యక్రమాలు తదితరాలు నిర్వహించనున్నట్టు శాఖ అధికారి సత్యవతి తెలిపారు.

# ఏవీఎస్ పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం



(పరవాడ నవంబర్ 14, మనసులో మాట) జీ వీ ఎంసీ 85 వ వార్డు ఏ బి ఎస్ పబ్లిక్ పాఠశాల లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు పి.ఎం కొండయ్య శ్రీమతి తిరుపతమ్మ మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజుగా, ఆయన పిల్లల పట్ల చూపిన ప్రేమ, అనురాగం విద్య, మరియు సంక్షేమం కోసం చేసిన కృషికి గుర్తుగా వేడుకలు జరుపుకుంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పద్మజ, డైరెక్టర్ దీపక్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ ఆర్ ఎస్ ఈశ్వరరావు మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# దైవచింతన తోనే మానసిక ప్రశాంతత

## అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, నవంబర్ 14, మనసులో మాట..** మండలంలోని మూలపేట గ్రామ ఇలవేల్పు శ్రీ గంగాలమ్మ తల్లి అమ్మవారిని అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ దర్శించుకోవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ దేవతల దేవాలయాలు నిర్మాణం చేసి అనునిత్యం దైవ సంకల్పంతో పూజలు నిర్వహించడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. గ్రామ సర్పంచ్ బీశెట్టి గంగఅప్పల నాయుడు శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీతోపాటు గ్రామ పెద్దలందరూ పాల్గొన్నారు

# ఆదివాసి గిరిజన సంఘం హుకుంపేట మండల కమిటీ

## భీర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా

## "జల్-జంగిల్-జమీన్ కాపాడుకోవడమే ముండా ఆశయం"



**హుకుంపేట నవంబర్ 14 (మనసులు మాట)** మండలంలోని బూర్జ పంచాయతీ మజ్జివలస గ్రామంలో శుక్రవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణరావు, నాయకులు వి. లక్ష్మణరావు మాట్లాడుతూ జిల్లా గిరిజన సంఘం పిలుపు మేరకు ఈనెల 11వ తేదీ నుండి బిర్సా ముండా జయంతి వారోత్సవాలను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఆదివాసీల పోరాట వీరుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, 'జల్-జంగిల్-జమీన్ ఆదివాసులదే' అని నినదించిన విప్లవకారుడు బిర్సా ముండా. అడవి, భూమి, నీటిని కాపాడుకోవడమే ఆయన ఆశయ సాధన" అన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిర్సముండా ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఆదివాసుల భూమి, అడవి, నీటిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే నిర్ణయాలు తీసుకుంటున్నారు. పంపుడు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు కూడా అదే భాగం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిర్సా ముండా ఇచ్చిన స్ఫూర్తిని గుర్తు చేస్తూ అడవి, భూమి, నీటిని రక్షించుకోవడానికి యావత్ ఆదివాసి సమాజం ఏకం కావాలి" అని పిలుపునిచ్చారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ మజ్జి సురేష్, కృష్ణారావు, లక్ష్మణరావు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డావిన్సీ స్కూల్ విద్యార్థి మృతికి కారణమైన

# వారిపై చర్యలుచేపట్టాలి

## ఏఐఎస్ఎఫ్ డిమాండ్




**మునగపాక నవంబర్ 14(మనసులో మాట):** అనకాపల్లి జిల్లా మునగపాక మండలం తిమ్మరాజుపేటలో డావిన్స్ స్కూల్ లో నిన్న జరిగిన సంఘటనపై ఏఐఎస్ఎఫ్ బృందం సందర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాబ్జి మాట్లాడుతూ మాట్లాడుతూ స్కూల్లో ఈత కొలనులో పడి విద్యార్థి మృతిచెందితే పాఠశాల నిర్వాహకులు కనీసం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచి ఎవరి దారిన వాళ్లు వెళ్లిపోవడం దుర్మార్గమని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి విద్యతో పాటు భద్రత ఉంటుందని ప్రైవేట్ పాఠశాలలకు పంపితే యాజమాన్యం, పాఠశాల నిర్వాహకులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని ఇలాంటి పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి మోక్షిత్ చనిపోయి 24 గంటలు అవుతున్న స్కూల్ యాజమాన్యం స్పందించుకోకుండా పరారీలో ఉండడం సిగ్గుచేటని యాజమాన్యంకి పోలీసులు కొమ్ము కాయడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. విద్యార్థి మృతికి కారణమైన విషయంపై తెలుసుకోవడం కోసం విద్యార్థి సంఘం నాయకులు వెళితే అక్రమ నిర్బంధన చేయడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా మృతికి కారణమైన అంశాలను బయటపెట్టి యాజమాన్యం పై కఠినమైన చర్యలు తీసుకుని స్కూల్ ను సీజ్ చేసి విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటివి తరచూ జరుగుతూనే ఉన్నాయని విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి జిల్లాలో ఉన్న స్కూల్స్, కళాశాలను తక్షణమే పర్యవేక్షణ చేసి ఇలాంటివి పునరావతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జగదీష్, జిల్లా నాయకులు అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు



# కనొస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

**పాయకరావుపేట నవంబర్ 14 మనసులో మాట..** పాయకరావుపేట కనోస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ సంతాన,వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ వేణి,పిఈటి శ్రీను,విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటవురట్లలో చెత్త సమస్య



**కోటవురట్ల(మనసులో మాట) నవంబర్ 14:** మండల కేంద్రమైన కోటవురట్ల మేజర్ పంచాయతీలో చెత్త సమస్య ఏర్పడింది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనం ఇస్తున్నాయి. పంచాయతీ సిబ్బంది పది రోజులకు ఒక్కసారి కూడా చెత్తను తొలగించడం లేదు. దీంతో పారిశుధ్య పరిస్థితి అధ్వాన్నంగా తయారయింది. దోమలు విజృంభించి రాత్రుళ్ళు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.ప్రజలు పలు అవస్థలు పడుతున్నారు. తగినంతమంది పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడినట్లు కార్మికులు తెలిపారు. కోటవురట్లలో అన్ని వీధులు రోజు తిరగలేకపోతున్నట్లు వారు పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో చంద్రశేఖర్, స్థానిక పంచాయతీ కార్యదర్శి రఘురాం దగ్గర ఉండి పంచాయతీ కార్మికులతో చెత్తను ఎత్తి వేయించి శుభ్రం చేయించారు.పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో ఆదేశించారు.

# జయహో జన జాతీయ గౌరవ దివాస్



**గూడెం/సీలేరు నవంబర్ 14:(మనసు లో మాట)..** ఆదివాసీ యోధుడు స్వాతంత్ర్య వీరుడు భగవాన్ శ్రీ భీర్స ముండా 150 వ జయంతి పురస్కరించుకుని ఈ నెల ఆదివారం 16.11. 2025. పాడేరు లో ఆదివాసీ స్వాతంత్ర్య అమరవీరుడు భగవాన్ శ్రీ భిర్స ముండా విగ్రహావిష్కరణ జరగబోతున్నది. ముఖ్య అతిథులుగా ఒడిసా ముఖ్యమంత్రి శ్రీ మోహన్ చరణ్ మాఝీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్.మాధవ్ ,గిరిజన సంక్షేమ శాఖ మరియు మాత శిశు సంరక్షణ శాఖ మంత్రివర్యులు శ్రీ మతి గుమ్మడి సంధ్యారాణి,పర్యాటక శాఖ మరియు సినిమాటోగ్రఫి మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ విచ్చేయనున్నారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు,వీర మహిళలు,జనసైనికులు,అభిమానులు విశేషంగా తరలి వచ్చి మన పార్టీ కార్యాలయానికి చేరుకుని అక్కడ నుంచి పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ ని విగ్రహావిష్కరణ జరుగు ప్రదేశం వరకు ఊరేగింపుగా చేరుకోవడం జరుగుతుంది.ఈ యొక్క కార్యక్రమానికి ప్రతి ఒక్క పార్టీ అభిమాని ,పార్టీ శ్రేణులు భాగస్వామ్యులు కావాలని పిలుపుస్తున్నాం.అలాగే గిరిజన యోధుడు స్వాతంత్ర్య వీరుడు భగవాన్ శ్రీ భీర్స ముండా 150 వ జయంతి వేడుకలు గిరిజన ప్రాంతంలో కోలాహలంగా జరుపుకుని ఆ మహనీయుడికి ఘనంగా స్మరించుకోవాలని సంకల్పించిన ప్రతి ఆదివాసీ బిడ్డ గర్వపడాలని కోరుతున్నాం.

# స్వామిత్వా సర్వేను పరిశీలించిన డివిజనల్ పంచాయితీ అధికారి



**ఎస్. రాయవరం, నవంబర్ 14(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం పెనుగొల్లు, చిన్న గుమ్మూలూరు గ్రామపంచాయితీ లలో జరుగుతున్న స్వామిత్వ సర్వే ను డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి పరిశీలించారు. శుక్రవారం ఆయన సర్వే రికార్డు లును పరిశీలించారు. గ్రామంలో ప్రతి ఇంటి కొలతలును శాస్త్రీయ పద్ధతిలో కొలిచి ఇంటికి సంబంధించిన వివరాలను ఇంటియాజమాని పేరుతో హక్కు పత్రం అందచేస్తారన్నారు. గ్రామసభలు నిర్వహించి హక్కు పత్రంకు సంబంధించిన సందేహాలు ను నివృత్తి చేయాలని డిఎల్ పిఓ సూచించారు. ప్రభుత్వం నిబంధనలు మేరకు గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపిడిఓ సత్యనారాయణ, గ్రామ కార్యదర్శిలు సాయిలక్ష్మి, నాగప్రభు పాల్గొన్నారు.

# హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

## కరస్పాండెంట్ శే శెట్టి గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో




**మునగపాక, నవంబర్ 14, మనసులో మాట..** స్థానిక వుడ్ పేట హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్లో బాలల దినోత్సవాన్ని కరస్పాండెంట్ శేశెట్టి గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టి పొట్టి చిన్నారులకు, స్వతంత్రియ భారత తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు, రచయిత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఆయన మరణానంతరం అనగా 1964 లో భారత ప్రభుత్వం బాలల దినోత్సవం గా ప్రకటించారని, నెహ్రూ కి పిల్లలు అంటే అమితమైన ప్రేమని, పిల్లలు కూడా వారిని చాచా నెహ్రూ అని ముద్దుగా పిలిచే వారిని నెహ్రూ యొక్క చరిత్రను చిట్టి పొట్టి చిన్నారులకు వివరించారు. చిట్టి పొట్టి చిన్నారులు నెహ్రూ వేషధారణతో పాఠశాలకు విచ్చేసి చూపరులను విశేషంగా ఆకర్షించారు, కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునీత సిబ్బంది విశ్రాంత నీటిపారుదల శాఖ ఏఈ మల్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలి-సింహాచలం



**హుకుంపేట నవంబర్ 14 (మనసులో మాట)** విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో కూడా రాణించాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు వ్యవస్థాపకుడు, మాజీ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ గుజ్జెలి సింహాచలం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల (బాలురు)లో ప్రధానోపాధ్యాయుడు సువర్ణరాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు సింహాచలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా విద్యార్థుల కోసం నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ "విద్యను దేవాలయంగా భావించి క్రమశిక్షణతో పాటు అభ్యాసం చేస్తేనే ??ల భవిష్యత్తు సాధ్యం. విద్య ద్వారానే సమాజంలో అనేక మార్పులు తెచ్చుకోవచ్చు" అని పేర్కొన్నారు. తదుపరి ఉపాధ్యాయులు పాఠశాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తరగతి గదుల మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్ల సమస్యలను వివరించగా, సింహాచలం సానుకూలంగా స్పందించారు. "త్వరలోనే అధికారులతో సమావేశమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయం నిర్మాణానికి విరాళాలు

## మాజీ ఎంపీపీ కోయిలాడ వెంకట చేతులమీదుగా విరాళం



**మునగపాక, నవంబర్ 14 మనసులో మాట..** శ్రీ మరిడిమాంబ ఆలయం నిర్మాణం కొరకు క్రీస్తు శేషులు బొడ్డేడ మహాలక్ష్మి నాయుడు. సన్న యమ్మ దంపతుల కుమారుడు డొంకినాయుడు శ్రీమతి ఈశ్వరి దంపతుల కుమారుడు రాజశేఖర్ మరిడి మాంబ ఆలయ నిర్మాణం కొరకు తమ వంతు సహాయముగా 10116/ రూపాయలు విరాళముగా ఇవ్వడం జరిగింది వారికి వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అలాగే గవర్ల అనకాపల్లి గ్రామానికి చెందిన కొయిలాడ అప్పన్న కుమారులు శ్రీ మేడిమాంబ ఆలయ నిర్మాణానికి 30 వేల రూపాయలను మాజీ ఎంపీపీ కోయిలాడ వెంకట్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, కే వీర్ నాయుడు, కాండ్రేగల అప్పలనాయుడు, దొడ్డి రమేష్, పి.బాగేశ్వరరావు, ఎం వి ఆర్ నాయుడు పలువురు పాల్గొన్నారు.

# అంగన్వాడి రంగానికి బడ్జెట్ పెంచాలి - సిఐటియు



**అచ్యుతాపురం నవంబర్ 14 మనసులో మాట..** అంగన్వాడి సెంటర్లకు ప్రీస్కూల్ పిల్లలతో బలోపేతం చేసి ,అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ పాఠశాల విలీనం ఆపాలని ఈరోజు దిబ్బపాలెం సచివాలయం వద్ద నిరసన తెలియజేసి సచివాలయ కార్యదర్శి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లో ఫ్రీ స్కూల్ చేసి మూడు నుంచి ఆరు సంవత్సరాలు లోపు పిల్లలను అంగన్వాడి సెంటర్లో ఉండే విధంగా జీవో ఇవ్వాలని ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేసి యూనిఫామ్, టై, బూట్లు, ఇవ్వలని, మెనూ పెంచాలని ఆన్లైన్ పనులు తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు వరలక్ష్మి అరుణ ఆర్ రాము కే సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హుకుంపేట ప్రెస్ క్లబ్ సందర్శించిన సింహాచలం

## ప్రెస్ క్లబ్‌కి కొత్త భవనం నిర్మాణానికి కృషి - గుజ్జెలి సింహాచలం



**హుకుంపేట నవంబర్ 14 (మనసులో మాట)..** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న మీడియా ప్రతినిధులు హుకుంపేట మండలంలో సదుపాయాల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో, ప్రెస్ క్లబ్ శిథిలావస్థలో ఉండటం పై ఆందోళన వ్యక్తమవుతోంది. విలేకరులు చెట్ల కింద, నెట్ సెంటర్ల పక్కన, ఇతర భవనాల వద్ద కూర్చొని వార్తలు సేకరించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు & వ్యవస్థాపకుడు గుజ్జెలి సింహాచలం శుక్రవారం హుకుంపేట ప్రెస్ క్లబ్‌ను సందర్శించి భవనం పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక ప్రెస్ క్లబ్ విలేకరులు "భవనం పూర్తిగా శిధిలమైపోయింది. మరమ్మతులు చేయడం అసాధ్యం. కొత్త భవనం, విశ్రాంతి గది, వార్తల సేకరణకు అవసరమైన కనీస సదుపాయాలు, ప్రహరీ నిర్మాణం అత్యవసరం" అని సింహాచలం దృష్టికి తీసుకువచ్చారు. వార్తా సేకరణలో ఇబ్బందులు పడుతున్న విలేకరుల సమస్యలను విన్న అనంతరం సింహాచలం సానుకూలంగా స్పందిస్తూ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులతో మాట్లాడి, ప్రస్తుతం ఉన్న శిధిల భవనాన్ని కూల్చి, కొత్త ప్రెస్ క్లబ్ భవనం మరియు ప్రహరీ నిర్మాణానికి నా వంతు సహాయం అందిస్తాను అని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీడియా మిత్రుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి పెట్టాలి. అన్ని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేసి ప్రోత్సహించాలి. ప్రజా సమస్యల్ని ప్రభుత్వానికి చేరవేసే బాధ్యతాయుతమైన పాత్రలో పనిచేసే విలేకరుల సమస్యలను ప్రభుత్వాలు గుర్తించాలి" అని వ్యాఖ్యానించారు. జర్నలిజం రంగంలో దీర్ఘకాలంగా కొనసాగుతూ కుటుంబ పోషణలో ఇబ్బందులు పడుతున్న మీడియా ప్రతినిధుల సంక్షేమంపై ప్రభుత్వాలు పునరాలోచన చేయాలని ఆయన కోరారు. వార్తల సేకరణలో నిత్యం శ్రమిస్తున్న మీడియా మిత్రుల పట్ల ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# జర్రెల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన మాజీ జీసిసి జిల్లా డైరెక్టర్ ఎమ్ వివి ఎస్ ప్రసాద్



**గూడెం/సీలేరు నవంబర్ 14:(మనస లో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా జి కే వీది మండలం జర్రెల పంచాయితీ జర్రెల ఆశ్రమ పాఠశాలలో నిన్న జరిగిన ఆహార కల్తీ వలన 57మంధి అ స్వస్థత అంధరు కోలుకున్నారని అక్కడ పాఠశాల యాజమాన్యం చెప్పారు. జర్రెల బాలురు ఆశ్రమ పాఠశాలలో జిల్లా మాజీ జీసిసి జిల్లా డైరెక్టర్ ఎమ్ వివి ఎస్ ప్రసాద్ వార్డెన్ అడిగి తెలుసుకున్నారు. ఆహారం కల్తీ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు ఇందుకు కారణం సరైన సమయంలో సరైన ఆహారం పెట్టాలి ఎందుకు అంటే ఆరోగ్యం బాగోలేదు అంటే వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చెయ్యాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జీ కే వీది మండల ప్రెసిడెంట్ పొత్తూరు కొండలరవు పసుపులేటి నాగమణి మండల కమిటీ నాయకులు జర్రెల పంచాయితీ నాయకులు అనిల్ కుమార్ బాబురావు మత్యారాజు బుజ్జిబాబు కొండ బాబు మురళి జనసేన ఉపాధ్యక్షు అశోక్ మొండి గెడ్డ పంచాయితీ నాయకులు మచ్చల లింగామూర్తి గోవింద్ సత్తిబాబు కామరాజు రామారావు తదితరులు గ్రామంలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# గాజువాక హై స్కూల్ లో బాలల దినోత్సవం



**గాజువాక (మనసులోమాట) నవంబర్ 14..** బాలల దినోత్సవ సందర్భంగా గత నెలలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సూచన మేరకు గాజువాక హై స్కూల్ రోడ్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కాలేజీలలో గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా నిర్వహించే వ్యాచరచన పోటీలలో గెలుపొందిన కళాశాల మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ ప్రశాంతి, గాజువాక మండలం జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు జూనియర్ కళాశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు గారు అదే ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ గారు, ఆదిలక్ష్మి గారు, కుమారి గార్ల చేతుల మీదుగా జనవిజ్ఞాన వేదిక నాయకులు మరియు యు టీ ఎఫ్ నాయకులు అప్పారావు మాస్టర్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో గాజువాక మండలం అధ్యక్షులు డాక్టర్ బి శ్రీనివాసరావు మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# కోటి సంతకాలు సేకరణ



**గాజువాక (మనసులోమాట) నవంబర్ 14..** జీవీఎంసీ 87 వార్డు తిరుమలానగర్ లో 87వ వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు గాజువాక వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తిప్పలు దేవన్ రెడ్డి ఆదేశాల మేరకు 87వ వార్డు తిరుమలానగర్ లో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేశారు. వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమానికి వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగావున్నప్పుడు వైసిపి 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టారు ప్రభుత్వ ఉన్న ఐదు సంవత్సరాల్లో 7 కాలేజీలు పూర్తయ్యాయి మిగతా కూడా చివర విడతలో ఉన్నాయని వాటిని కూటమి ప్రభుత్వం 17 కాలేజీలను ప్రైవేటు ప్రైవేటీపరం వాటి వల్ల పేద విద్యార్థులు చాలా ఇబ్బందులు పడతారని దానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్ గారికి సమర్పించాలని దాన్లో భాగంగా ఈరోజు అ 87వ వార్డు లో కోటి సంతకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు 87వార్డు వైఎస్ఆర్సిపిఅధ్యక్షులు బొడ్డ గోవింద్ , గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ,గ్రామ కమిటీ చైర్మన్ ప్రగడ. శ్రీనివాసరావు, స్టేట్ స్టూడెంట్ వింగ్ సెక్రటరీ. హరీష్ వర్మ,గుడ్ల.శివారెడ్డి, బొడ్డ.వెంకటసురి, డీ.రామా రెడ్డి,కె.రవికుమార్,బొడ్డ. సూరిబాబు, సీపాన. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ జెండా ఆవిష్కరణ

**డుంబ్రిగుడ, నవంబర్ 14 మనసులో మాట:** స్థానిక శాఖ గ్రంథాలయ ఆవరణలో 58వ వారోత్సవాలను పురస్కరించుకుని తెదేపా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్ జెండాను ఆవిష్కరించారు. గ్రంథాలయ అధికారిణి సునీత ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో గిరిజన చిన్నారులు గేయలాపానతో వారోత్సవాల ప్రారంభం చేపట్టారు. గ్రంథాలయలు విజ్ఞాన బాండగారలకు వేదికగా నిలుస్తున్నాయని, సద్వినియోగ పరుచుకోవాలని వారు ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ దన్నెరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు భాస్కరరావు, ఓఎస్ సుబ్బారావు పాల్గొన్నారు.

# బీహార్ లో ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీ తో గెలుపు

### అనకాపల్లి బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు



**అనకాపల్లి, నవంబర్ 14 (మనసులో మాట):** బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో అనకాపల్లి లో శుక్రవారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు విజయోత్సవ ర్యాలీ జరిపి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని భారతీయ జనతా పార్టీ పై ఉన్న అభిమానంతో మరొక మారు ఆశీర్వదించి విజయం అందించినందుకు బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి లైవ్ కార్పొరేషన్ డైరెక్టర్ బీ.వీ.ఎస్ వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరావు, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి కర్రి రామకృష్ణ, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు గేదెల స్వరూప్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డేడ భాస్కరరావు, ఐటీ సెల్ కన్వీనర్ కొణతాల సాయిరాం ప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ర అచ్చం నాయుడు, మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, కపిరి తాతారావు, కొమ్మనాపల్లి సన్యాసిరావు, మండల ఉపాధ్యక్షులు ఎం నరసింహమూర్తి, జి శేషు, మహిళా మోర్చా నాయకులు ఓరుగంటి నాగమణి, సత్యవేణి, కనకమహాలక్ష్మి, సీనియర్ నాయకులు కరణం నూక నాయుడు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు




**నర్సీపట్నం, నవంబర్ 14 (మనసులో మాట)..** నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో గ్రంథాల యాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాల ప్రారంభోత్స వానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ హాజరయ్యారు. ముందుగా కౌన్సిలర్ పద్మావతి పతాకావిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎంఈఓ-1 తలుపులు, ఎంఈఓ-2 నాగేంద్ర, సభాధ్యక్షులుగా విశ్రాంత గ్రంథాలయాధికారి కే.త్రిమూర్తులరెడ్డి గారు కార్యక్రమాన్ని నడిపించారు. అనంతరం జరిగిన సమావేశంలో చింతకాయల విజయ్ మాట్లాడుతూ విద్యాపరంగా నర్సీపట్నంను అభివృద్ధి చేసింది స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని చెప్పారు. అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తులను మనం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తన పేరు మీదగా గ్రంథాలయానికి 100 పుస్తకాలను అందిస్తానని విజయ్ అన్నారు. ఎంఈఓ తలుపులు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అందరూ వినియోగించుకోవాలని, గ్రంథాలయ అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఎంఈఓ-2 నాగేంద్ర మాట్లాడుతూ గొప్ప గొప్ప వ్యక్తులు అందరూ గ్రంథాలయాలు వినియోగించుకోవడం వలనే ఉన్నత స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి ఉ పాధ్యాయులు బిడిసి ఉద్యోగులు విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



# టిడిపి సీనియర్ నేత కర్రి వెంకటరమణ మృతి

**అచ్యుతాపురం నవంబర్ 14 మనసులో మాట..** మండలం తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల బీసీ సెల్ అధ్యక్షులు కర్రి వెంకట రమణ ఉదయం మరణించారు. వారి భౌతిక దేహానికి రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# తల్లికి వందనం అందని వారికి వెంటనే అందజేసేలా చర్యలు చేపట్టండి

### రెవెన్యూ డివిజనల్ అధికారి లోకేశ్వరరావు



**పాడేరు, నవంబర్ 14 (మనసులో మాట) :** తల్లికి వందనం అందని వారికి వెంటనే అందజేసేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి లోకేశ్వర రావు సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 121 వినతులు వచ్చాయి. రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. వి.ఎస్ లోకేశ్వరరావు, గ్రామ సచివాలయ శాఖ జిల్లా నోడల్ అధికారి కుమార్ తో కలసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్ఓ విజ్ఞప్తి చేశారు.

పలు గ్రామాల నుండి తల్లికి వందనం డబ్బులు వారికి రాలేదని వచ్చిన మహిళలకు సంబంధిత స్కూలు యాజమాన్యంతో మాట్లాడి ప్రత్యేక దృష్టి సారించి ఆ సమస్యలు పరిష్కరించమని జిల్లా విద్యా శాఖధికారికి తెలియజేశారు. ఈ వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, డిపివో కె.పి. చంద్ర శేఖర్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్, గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వహక ఇంజనీర్ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ కొండయ్య పడాల్, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆనంద్ పలువురు తహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**చీడికాడ నవంబర్ 14, (మనసులో మాట)** మండలంలో అప్పలరాజు పురం హైస్కూల్లో బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ పాఠశాల ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రం రావడానికి జహాలాల్ నెహ్రూ ఉద్యమాలు చేశారన్నారు భారతదేశాన్ని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశానికి మొట్టమొదటి ప్రధానిగా పనిచేశారన్నారు ఆయనకి పిల్లలంటే ఇష్టమన్నారు అందుకే ఆయన జయంతిని బాలల దినోత్సవంగా చెబుతారన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు చేశారు అలాగే బీసీ కాలనీలో ఎంపీపీ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి విద్యార్థుతో కలిసి జవహల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

# సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**డుంబ్రిగుడ, నవంబర్ 14, మనసులో మాట:** గసభ పంచాయతీ నువ్వగుడలో సీసీరోడ్డు నిర్మాణానికి ఆ పంచాయతీ సర్పంచ్ సునీత కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కంగారుసాల, గసభ గ్రామాల్లో వీధిరోడ్లు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. పంచాయతీ పరిధి గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకే దృష్టిసారించామన్నారు. పంచాయతీ నిధులతోపాటు స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నామని ఆమె తెలిపారు. పంచాయతీ నాయకులు బలరాం, సురేష్ కుమార్, సద్దు, సత్యనారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

### రహదారిని ఆక్రమించి నిర్మించిన ప్రహరి గోడ కూల్చివేయాలని మహిళలు డిమాండ్



**అరకులోయ, నవంబర్ 14 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల కేంద్రంలో గల సీకాలని ప్రధాన రహదారిలో రహదారి,డ్రైనేజ్ కు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ప్రహార గోడ తక్షణమే కూల్చివేయాలని అరకులోయ నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు లబుడుభారీకి కళావతి, పెదలబుడు పంచాయతీ మహిళ అధ్యక్షురాలు టి.గౌరీ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో సి.కాలని ప్రధాన రహదారిలో సబ్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదురుగా పోలీస్ గా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి రోడ్డును ఆక్రమణ చేసి ప్రహరీ నిర్మించుకున్న ఇప్పటివరకు పంచాయతీ,రెవిన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని వారు ఆరోపించారు.సబ్ మెజిస్ట్రేట్ కోర్టుకు అతి సమీపంలో అక్రమ నిర్మాణం చేపట్టడం వల్ల నిత్యం వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రయాణికులు,కోర్టు పని నిమిత్తం వచ్చే వివిధ గ్రామానికి చెందిన గిరిజలు రాకపోకలకు అంతరాయం కలుగుతుందని వారు వాపోయారు.డ్రైనేజ్ మూసి ప్రహరీ నిర్మాణం చేపట్టడం వలన వర్షపు నీరు లోతట్టు వీధి ఇళ్లల్లోకి ప్రవాహిస్తుందని దీనిని వలన దోమలు బెడద ఎక్కువ అవ్వడమే కాకుండా దుర్వాసన వెదజల్లుతుందని వారు మండిపడ్డారు. అంతేకాకుం డా మలేరియా టైఫాయిడ్, డెంగ్యూ వంటి అనేక రకాల వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం పాడేరు జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి (స్పందన) కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని పెదలబుడు పంచాయతీ కార్యదర్శి కు ఆదేశాలు జారీ ఉన్నప్పటికీ నేటికీ రెండు నెలలు గడుస్తున్న పంచాయతీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవటం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో సి కోలనీ వీధిలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారనివారు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే అరకులోయ మండల కేంద్రంలో గల సి.కాలని ప్రధాన రహదారిలో ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న ప్రహరి గోడ నిర్మాణాన్ని నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకంతో గ్రామాలు సర్వతో ముఖాభివృద్ధి

### మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు



**మునగపాక, నవంబర్ 14, మనసులో మాట...** జాతీయ ఉపాధి హామీ పథకంతో గ్రామాలు అభివృద్ధి చెంది ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని గ్రామ సర్పంచి దిమ్మల అప్పారావు అన్నారు. మునగపాక గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి ఉపాధి హామీ పథకం గ్రామసభ సర్పంచ్ దిమ్మల అప్పారావు అధ్యక్షతన నిర్వహించబడినది. 2026- 2027 సంవత్సరంనకు చేపట్ట వలసిన పనులను గుర్తించి గ్రామసభ ఆమోదించడం జరిగింది. గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులు మరియు సిబ్బందిని, తుఫాన్ సమయంలో వారు చేసిన సేవలను గుర్తించి సర్పంచ్ గారు దిమ్మల అప్పారావు సొంత నిధులతో దుస్తులు పంపిణీ మరియు 2025 సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వరకు ఆరోగ్య భీమా చేయించడం జరిగినది. గడిచిన ఐదు సంవత్సరంల కాలంలో గ్రామపంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి గ్రామసభలో వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు దాడి ముసలి నాయుడు , పిఏసిఎస్ అధ్యక్షుడునరసింగ రావు , ఫీల్డ్ అసిస్టెంట్ గోవింద్ పాల్గొనడం జరిగింది.

# చట్టాలు పై రొయ్యల పరిశ్రమ కార్మికులు కు అవగాహన



**ఎస్. రాయవరం, (మనసులో మాట) నవంబర్ 14:** మండల లీగల్ సర్వీస్ ఆథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు మేరకు ఎస్. రాయవరం మండలంలోని ధర్మవరం, జెవి పాలెం గ్రామాల్లో రొయ్యలు పరిశ్రమలు లో పనిచేస్తున్న కార్మికులు కు న్యాయ శాస్త్ర అవగాహన సదస్సు నిర్వహించారు. యలమంచిలి కోర్ట్ ప్యానెల్ న్యాయవాది టి. నూకరాజు, లీగల్ వాలంటీర్స్ తోకలిసి ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులు కు కల్పిస్తున్న మౌళిక సదుపాయాలును పరిశీలించారు. కార్మిక చట్టాలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పారాలీగల్ వాలంటీర్లు చేపల రాజు, చిరంజీవి, ప్రసాద్, కుమారి, రాజేష్, శివ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శాఖవీది లో

# జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం

### ముఖ్య అతిధిగా హజరైన ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అపర్ణ



**అనకాపల్లి, నవంబర్ 14 (మనసు లో మాట):** అనకాపల్లి శాఖవీధి లోని శాఖా గ్రంధా లయ ప్రాంగణంలో శుక్రవారం 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిధిగా హజరైన ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ పెంటకోట అపర్ణ గ్రంధాలయ వారోత్సావాలను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ అపర్ణ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి , పూలమాలవేసి ఘన నివాళి లర్పించారు. డాక్టర్ పి.అపర్ణ మాట్లాడుతూ మాజీ ప్రధాని చాచా నెహ్రూ జయంతి, జాతీయ బాలల దినం లను పురస్కరించుకొని ప్రతీ ఏటా ఎంతో ఘనంగా జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహించి గ్రంధాలయాల ఆవశ్యకత, వాటి వలన చేకురే ప్రయోజనాలను యువతకు తెలియజేయాలన్నారు. అదే స్పూర్తితో ఇక్కడ ఈ వారోత్సవాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ప్రతీ ఒక్కరు గ్రంధాలయాల ను ఉపయోగించు కొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేసారు. గ్రంధాలయాధికారి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వారోత్సవాల ను పాఠకులు, విద్యార్థులు, పుస్తక అభిమానులు, సాహితీ మిత్రులు విజయవంతం చేయాల న్నారు. ఈ 58 వ గ్రంధాలయ వారోత్సవాలకు సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించి ఈ కార్యక్రమాల విజయవంతానికి కృషి చేస్తానని తెలియజేసారు. అనంతరం ముఖ్య అతిధి డాక్టర్ పెంటకోట అపర్ణ ని గ్రంధాలయ అధికారి కె.శ్రీనివాసరావు చేతుల మీదుగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తదనంతరం స్వీట్లు, బిస్కట్ ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి కె.శ్రీనివాసరావు, సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రోగ్రామ్ చైర్మన్ బల్లానాగభూషణం, అపర్ణ ఫిజియోథెరపిస్ట్ అండ్ రిహేబిటేషన్ క్లినిక్ అధినేత పెంటకోట సీతారాం, సిద్దార్ధ అసోసియేషన్ కార్యదర్శి విన కోట నీలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు, అయ్యగారు వెంకటరమణ మూర్తి, ఊడా నాగేశ్వరరావు, సాహితీ కవి జి.ఎస్.కె. సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణ
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు





ఈవీఎం ఎమ్మెల్యే..

# చిల్లర రాజకీయాలు వద్దు

- ఆడియో లీకులతో పరువు పోగొట్టుకుని డైవర్షన్ పాలిటిక్స్
- ప్రజల సొమ్ము కాజేసి అజ్ఞాతంలోకి పోయిన రామశర్మకు రెడ్ కార్పెట్ వేసి..నాపై ఆరోపణలు చేయిస్తారా?
- నా పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించిన అందరిపైనా న్యాయపరంగా చర్య తీసుకుంటా..
- మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** “ఈవీఎం ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలు మానుకుని ప్రజాసమస్యల మీద దృష్టిపెట్టమని’ రాజమహేంద్రవరం మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ హితవు పలికారు. భరత్ పై గురువారం చందా సత్రం మాజీ చైర్మన్ పీ రామశర్మ రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు ఆరోపణలు, అభియోగాలు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను భరత్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇటీవల లిక్కర్ సిండికేట్ ఆడియో లీకులతో రెడ్ హ్యాండెడ్ గా బుక్కై, పరువు పోగొట్టుకుని నువ్వు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ ని నమ్మడానికి రాజమండ్రి ప్రజలు అమాయకులు కాదని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను ఉద్దేశించి పేర్కొన్నారు. అజ్ఞాత వ్యక్తి ప్రెస్ మీట్ కు వస్తాడని ఈవీఎం ఎమ్మెల్యే పీఏ ప్రెస్ క్లబ్ కు ఫోన్ చేసి చెప్పాడు అంటే ప్రజల సొమ్ము కాజేసి పత్తా లేకుండా పారిపోయి, అజ్ఞాతంలో ఉంటున్న రామ శర్మ కు రెడ్ కార్పెట్ వేసి, రాజమండ్రికి తీసుకువచ్చి, నా మీద లేనిపోని ఆరోపణలు చేసి నా పరువు ప్రతిష్ఠలు భంగం కలిగించిన రామశర్మ పైన, అతనికి సహకరించిన వారి పైన డిఫామేషన్ కేసు వేస్తానన్నారు. దురుద్దేశ్యంతో అతనితో చేయించిన ఒక్క ఆరోపణైనా రుజువు చేయగలవా? అని ప్రశ్నించారు. అతని ఆరోపణలు అవాస్తవం. కేవలం ఈవీఎం ఎమ్మెల్యే ప్రోద్భలంతోనే నాపై అసత్య ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అన్నారు. మాజీ ఎంపీగా, ప్రతిపక్ష నేతగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా వివిధ గౌరవప్రథమైన హోదాలలో ఉన్న నాపై అధికారంలో ఉన్న ఈవీఎం ఎమ్మెల్యే అండతో, కుట్రపూరితంగా ఆరోపణలు చేసిన రామశర్మ పై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. నా వల్ల ప్రాణహాని ఉంది అని అతనితో చెప్పించడం ఈవియం ఎమ్మెల్యే కుటిల నీచ రాజకీయానికి పరాకాష్టగా భరత్ అభివర్ణించారు. ఈవీఎం ఎమ్మెల్యే కావాలనే ఇటువంటి బురద జల్లే చర్యలకు పాల్పడుతున్నాడని, రాజకీయంగా ఎదుర్కోలేక ఇటువంటి చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఒక ఎంపీగా రాజమండ్రి నగర అభివృద్ధి కోసం, అవినీతికి తావులేకుండా విశేషంగా కృషి చేశాను. ఆ విషయం రాజమండ్రి ప్రజలందరికీ తెలుసు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర పన్నుతోందని, దానికి నిరసనగా మొన్న చేపట్టిన ప్రజా ఉద్యమం రాజమండ్రిలో విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేక ఈవీఎం ఎమ్మెల్యే ఇటువంటి చౌకబారు ట్రిక్కులకు పాల్పడుతున్నాడన్నారు. అవినీతిలో నిండా మునిగి ప్రజల దృష్టిలో చులకనైపోయి, నా మీద పగతో, కక్ష సాధించాలనే దురుద్దేశ్యంతో రామశర్మతో నా మీద బురదజల్లే ప్రయత్నానికి పాల్పడుతున్నాడని మండిపడ్డారు. టీడీపీ నేతలు..ముఖ్యంగా, ఈవీఎం ఎమ్మెల్యేకు చెప్పేదొకటే.. ఇటువంటి ఆరోపణలు, విమర్శలు ఎన్ని చేసినా..ప్రజా క్షేత్రంలో నీ అవినీతి, అక్రమాలను ఎండగడుతూనే ఉంటానన్నారు. నువ్వెన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై, సీఎం చంద్రబాబు ప్రజా వ్యతిరేక పాలనపై ఈ పోరాటాన్ని ఆపేది లేదు..వెనకడుగు వేసే ప్రసక్తే లేదని భరత్ ఉద్ఘాటించారు.



మంచి పరిపాలన దక్షత కలిగిన గొప్ప నాయకుడు

# జవహర్ లాల్ నెహ్రూ

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ (మనసులో మాట), నవంబరు 14:** స్వతంత్ర సమరయోధుడిగా భారతదేశ తొలి ప్రధానిగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ తన పరిపాలన దక్షత ముందుచూపుతో దేశాన్ని పరిపాలించిన గొప్ప నాయకుడని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.

శుక్రవారం జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బారాజు కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు యానాం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి అంకిత్ తో కలిసి ఆయన చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జాతీయ ఉద్యమ కాలంలో దేశ స్వతంత్రం కోసం జవహర్ లాల్ నెహ్రూ అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు. భారతదేశ తొలి ప్రధానిగా మంచి పరిపాలనదక్షత ముందు చూపుతూ దేశ అభివృద్ధిలో ఆయన కీలకమైన పాత్ర పోషించిన గొప్ప నాయకుడిని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కొనియాడారు. ఆయన జన్మదినాన్ని ప్రతి ఏటా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నమన్నారు. జవహర్ లాల్ నెహ్రూ జీవిత విధానం దేశానికి ఆయన అందించిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి కలెక్టరేట్ ఏవో ఎస్. రామ్మోహన్ రావు వివిధ విభాగాల అధిపతులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల స్లాట్ల బుకింగ్ పునః ప్రారంభం

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 14..** దివ్యాంగుల కోసం సదరం కింద స్లాట్ల బుకింగ్ ను పునఃప్రారంభించనున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వెల్లడించారు. సదరం కోసం స్లాట్స్ నేటి నుంచి ప్రారంభించి డిసెంబరు నెలాఖరు వరకు కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే వెయిటింగ్ లిస్టు లో ఉన్న వారికి స్లాటు బుకింగ్ ఖరారులో తొలి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఆ తరువాత కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి స్లాట్లు (తేదీ, సమయం) ఇస్తామని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. సదరం కింద కాకినాడ జిజిహెచ్ లో ప్రతి మంగళవారం తుని ఏరియా ఆసుపత్రిలో ప్రతి మంగళవారం ప్రత్తిపాడు సిహెచ్ లో ప్రతి సోమవారం దివ్యాంగులకు వైద్యుల ద్వారా వైకల్య నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. చూపు మందగించడం వినికిడి లోపం మానసిక వైకల్యం మందబుద్ధిలోపం కేటగిరిల్లో దరఖాస్తు దారులకు ఉన్న వైకల్య శాతాన్ని అనుసరించి వైద్యులు సర్టిఫికెట్లు జారీ చేస్తారు. వీటికి అనుగుణంగా పింఛన్ ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు.గతంలో వైకల్యం తక్కువగా నిర్ధారణ అయిన వారికి అప్పీల్ అవకాశాన్ని కల్పించగా అప్పీల్ చేసుకున్నా వారికి కూడా తిరిగి పరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ఈ సదవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఇల్లు కావాలంటే..

# ‘టచ్’లో ఉండాలి..ఓకేనా

- ఓ మహిళపై లింగంపర్తి జనసైనికుడు వెకిలి మాటలు - పవనన్నా..ఇదేమి తీరన్నా..ఒక లుక్కేయన్నా

**ఏలేశ్వరం (మనసులో మాట), నవంబరు 14:** అతగాడో కామ పిశాచి..మహిళ కనిపిస్తే వెకిలి వేషాలు వేయటం.. ఏడిపించటం. జనసేనాని అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులను క్రమశిక్షణకు మారు పేరుగా ఉండాలని, ప్రజలకు సేవ చేసి మన్ననలు పొందాలని చెబుతుంటారు. తప్పు చేసిన ఏ ఒక్కర్నీ, ఎంత పెద్ద వారినైనా క్షమించరు. ఈ విషయం ఆ పార్టీ శ్రేణులందరికీ తెలుసు. కానీ తులసి వనంలో గంజాయి మొక్కలా, కడివెడు పాలలో విషపు చుక్కలా.. ఇదిగో ఇప్పుడు మనం చెప్పుకోబోయే కామ పిశాచులు ఉంటారు. అతగాడు చేసే వికృత చేష్టలు, చర్యలకు మొత్తం జనసేన పార్టీకే కళంకం తెచ్చేస్తారు.

వివరాల్లోకి వెళితే..ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన జనసైనికుడు వ్యవహారమిది. పేరు తిరుమల రౌతు దుర్గాప్రసాద్ (లారా). ఇతగాడు తనను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని సదరు బాధితురాలు ఏలేశ్వరం పోలీసు స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేసింది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె మాటల్లో..”గురువారం లింగంపర్తి పంచాయతీ ఆఫీస్ వద్ద ఇళ్ల స్థలాలకు దరఖాస్తు పెట్టుకోమంటే వెళ్లాను. అక్కడ దుర్గాప్రసాద్ అనే వ్యక్తి నన్ను చూసి ఏంటి అని ప్రశ్నించగా ఇళ్ల స్థలానికి దరఖాస్తు పెట్టుకోవడానికి వచ్చానని చెప్పాను. ఆధార్ కార్డ్ ఇవ్వండి అని అడిగాడు.. అంతే కాకుండా నా ఫోన్ నెంబర్ తీసుకో ‘టచ్’ లో ఉండు అని చెప్పాడని తెలిపింది. ఆ తర్వాత మధ్యాహ్నం ఫోన్ చేసి నీకు ఇళ్ల స్థలం రావాలంటే చాలా కష్టం.. నేను జనసేన నాయకుడిని, నాకు పెద్ద పెద్ద నాయకులు తెలుసు కాబట్టి నీకు ఇళ్ల స్థలం వచ్చేలా చేస్తాను..మరి నువ్వు నా దగ్గరకు వచ్చి నా కోరికలు తీర్చాలని అసభ్యంగా ఫోన్లో మెసేజ్ పెట్టాడని వాపోయింది. ఇంతకు ముందు కూడా ఇతగాడు (దుర్గాప్రసాద్) చాలా సార్లు అసభ్యంగా నాతో ఫోన్లో మాట్లాడిన మాటలు నా దగ్గర ఉన్నాయని, మెసేజ్ లు కూడా ఉన్నాయని, ఆ వ్యక్తి నుండి నాకు రక్షణ కల్పించాలని ఆమె మీడియాని కోరింది” మరి ఈ విషయంలో జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏ విధంగా స్పందిస్తారో చూడాలి. ఈ మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు ఏనుగు ధర్మరాజు, గరికి నాగు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీఓ

- లోపాలను గుర్తించి 6ఏ కేసు నమోదు.. స్టాక్ సీజ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ శుక్రవారం రాజమహేం ద్రవరం అర్బన్ మండలంలోని నెం.39 చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. తనిఖీల సందర్భంగా సంబంధిత దుకాణంలో స్టాక్ అందుబాటు, పంపిణీ రిజిస్టర్లు, ఆన్లైన్ రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. స్టాక్ కు ఆన్లైన్ రికార్డులకు మధ్య 360 కిలోల బియ్యం అదనంగా ఉన్నట్లు గుర్తించడంతో, సంబంధిత చౌక ధరల దుకాణ డీలర్పై నిత్యావసర సరుకుల యాక్టు సెక్షన్ 6ఏ కింద ఆర్డీఓ ఆర్ కృష్ణనాయక్ కేసు నమోదు చేశారు. అక్రమాల నివారణ కోసం మొత్తం స్టాక్ను ఫ్రీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ పౌరులకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలను సహించబో మన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు చౌక ధరల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. అర్హులైన కార్డుదారులకు న్యాయమైన పంపిణీ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చైన్ స్నాచర్ వెంకటేష్ అరెస్ట్




**అమలాపురం (మనసులో మాట) నవంబరు 14:** వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో స్కూటీపై వెళ్తున్న మహిళలను టార్గెట్ చేసి వారి మెడలో విలువైన బంగారు ఆభరణాలు దొంగిలించే దొంగ వెంకటేష్ ను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సాధనాల వెంకటేష్ (35) అనే వ్యక్తిపై ద్రాక్షారామ పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసు నమోదు అయిందని ఈ క్రమంలో పోలీసులు శుక్రవారం ఉదయం వెంకటాయపాలెం వంతెన వద్ద నిందితుడు వెంకటేష్ ను అరెస్ట్ చేశామన్నారు. అతని వద్ద నుండి గ్లామర్ మోటర్ బైక్ 112. 784 గ్రాముల బంగారం (ఐదు బంగారపు గొలుసు 10 గ్రాముల బంగారం ముక్క )ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడు మాస్క్ టోపీ ధరించి తన మోటార్ సైకిల్ నెంబర్ ప్లేట్లు ను మార్చి ఫోన్ ను ఫ్లైట్ మోడ్ లో పెట్టి ఒంటరిగా స్కూటీపై వెళ్తున్న మహిళలను టార్గెట్గా చేస్తూ వారి మెడలలో ఉన్న విలువైన బంగారపు గొలుసులను లాక్కుని పరారవుతూ ఉండేవాడన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకున సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో 2023- 25 సంవత్సరముల మధ్యకాలంలో కాకినాడ, కరప, ద్రాక్షరామం, వెంటూరు, ప్రాంతాలలో ఆరు చైన్ స్నాచింగ్ కేసుల్లో నిందితుడిగా దర్యాప్తులో తేలిందని ఎస్పీ తెలిపారు. దొంగిలించిన బంగారాన్ని తన అమ్మమ్మ ఇంట్లో దాచి తనకు అవసరమైన ఇప్పుడు కొంత బంగారం పట్టుకెళ్ళి అమ్ముకొని అవసరాలు తీర్చుకునేవాడ న్నారు .వెంకటేష్ అనే నిందితుడు పై గతంలో అనేక కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో నమోదయాయ న్నారు. ఈ కేసులో 250 సీసీటీవీ కెమెరాలను పరిశీలించి ఐదు ప్రత్యేక బృందాలుగా పోలీసులు పనిచేసి నిందితున్ని గుర్తించి అరెస్టు చేసిన రామచంద్రపురం సిఐ, ద్రాక్షారామం ఎస్ఐ, క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఎస్పీ క్యాస్ రివార్డును అందించారు.

# కాకినాడ లో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు

- విద్యార్థులు చరిత్ర ప్రపంచక విషయాలపై గ్రంథాలు చదవాలి - అసిస్టెంట్ కలెక్టర్ మనీషా





**కాకినాడ (మనసులో మాట), నవంబరు 14:** 58వ జిల్లా గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్. సీహెచ్. వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా కాకినాడ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బచ్చు శేఖర్ టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు తదితరులు పాల్గొని తొలుత సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. జ్యోతిప్రజ్వలనచేసి తొలి ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా మాట్లాడుతూ విద్యార్థులు తరగతి పుస్తకాలు మాత్రమే కాకుండా చరిత్ర ప్రాపంచిక విషయాలపై గ్రంథాలు చదవాలని తద్వారా విజ్ఞానం పెంచుకోవడానికి కృషి చేయాలని సూచించారు. డిప్యూటీ విద్యాశాఖాధికారి కేవివీ సత్యనారాయణ బచ్చు శేఖర్ మల్లిపూడి వీరు తమ సందేశం వినిపించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సిబ్బంది డిప్యూటీ లైబ్రేరియన్ కె. కిషోర్ ఏవీఎస్. నాగేంద్ర కుమార్ పి దుర్గాప్రసాద్ ఎన్వీఎస్. ఫణీంద్ర కుమార్ కె. వీర్రాజు వి. అరుణ బి.సూర్యనారాయణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన కల్పించండి

- సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** పిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం, సంక్షేమం వంటి అంశాలపై సమాజంలో అవగాహన కల్పించడం బాలల వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం అని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మి అన్నారు. స్థానిక రవీంద్ర విద్యానికేతన్ లో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డీఈఓ కే వాసుదేవరావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే నైతిక విలువలు నేర్చుకోవా లన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా డిస్టిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు జడ్జి శ్రీలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్ లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ పీ సూర్య ప్రభావతి, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టీ శ్రీదేవి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షేక్ జబ్బానా, అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్, డీఎల్ఎస్ఏ కార్యాలయం నుండి వైవీ ఫణీంద్ర, జీ ఉదయ్, రవీంద్ర విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయిని రాధా మాధవి పాల్గొన్నారు.

# కందుకూరి ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్ళాలి

- ఎస్.కేఆర్ కళాశాల హాస్టల్ లో ఎండోమెంట్ అధికారులు దౌర్జన్యం తగదు - ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నేతలపై కేసులా?! - సీపీఎం జిల్లా కార్యదర్శి టీ అరుణ్




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** సంఘ సంస్కర్త, స్త్రీ విద్యకు పునాదులు వేసిన మహానుభావుడు కందుకూరి వీరేశలింగం ఆశయాలను నేటి పాలక వర్గం చంపేసే ప్రయత్నం చేస్తోందని సీపీఎం తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి టీ అరుణ్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో హితకారిణి సమాజం ఛైర్మన్లుగా పనిచేసిన వారు కందుకూరి విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేశారని, అయితే నేటి పాలక వర్గం అందుకు భిన్నంగా వ్యవహారిస్తోందన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విద్యా సంస్థలపై వీరు పెత్తనం చెయ్యాలని చూడటం దుర్మార్గమని అన్నారు. ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, పాలకవర్గం నభ్యులు, ఛైర్మన్ లు కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాలలోకి వెళ్ళి హాస్టల్ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేశారని అన్నారు. పాలకవర్గ సభ్యుల తీరును ఎస్ఎఫ్ఐ నాయకులకు చెప్పడంతో విద్యార్థి సంఘం నాయకుడు అక్కడకు చేరుకుని పాలక వర్గ తీరును ఖండించారన్నారు. ప్రభుత్వంలో విలీనం అయిన విద్యా సంస్థలకు హితకారిణి సమాజానికి సంబంధం ఏమిటని ప్రశ్నించారని అన్నారు. అసలు ఆడపిల్లల హాస్టల్ లోకి ఎందుకు వెళ్ళారని పాలక వర్గ నభ్యులను అరుణ్ ప్రశ్నించారు. మీరు చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని నిలదీశారు.1905 కందుకూరి విరేశలింగం హితకారిణి సమాజాన్ని ఏర్పాటు చేసి విద్యా సంస్థలను ఏర్పాటు చేసి తన యావదాస్తిని దానికి రాశారని గుర్తుచేశారు. 1972లో ధర్మదాయ దేవదాయ శాఖ పరిధిలోకి వెళ్ళాయని, అయితే కందుకూరి ఆస్తుల ఆదాయాన్ని ఎండోమెంటుకు ఖర్చు చేశారు తప్ప ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఒక్క రూపాయి కూడా ఈ విద్యా సంస్థలకు ఉపయోగించలేదని అన్నారు. ఎస్కేఆర్ ఉమెన్స్ , ఎస్కేవీటీ కళాశాల, ఎస్కేవీటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎస్.కె.వి.టి తెలుగు మీడియం పాఠశాల విద్యా సంస్థలను ప్రభుత్వంలో విలీనం చేశారని అన్నారు. అసిస్టెట్ కమిషనర్, పాలక వర్గ సభ్యులు కందుకూరి ఆశయాలు తెలుసుకుని ప్రవర్తిస్తే బాగుంటుందన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులను గుండాలు అంటూ ఏసీ సంభోదించడాన్ని అరుణ్ ఖండించారు. ఈ మీడియా సమావేశంలో సీపీఎం నగర కార్యదర్శి కర్రి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీ పవన్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.ఎస్.మూర్తి, బి.వి.ఎల్.పూర్ణిమ రాజు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక


# పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రాచపల్లి ప్రసాద్

- ▶▶ కష్టపడినవారికి కూటమి ప్రభుత్వంలో తగిన గుర్తింపు
- ▶▶ బలహీనవర్గాలను గౌరవించేది టీడీపీయే ▶▶ ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- ▶▶ బాధిత పీడిత వర్గాలకు అండగా నిలిచి... మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్ష



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ రాచపల్లి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వులను ఆయనకు రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అందజేశారు. రాచపల్లి ప్రసాద్ గతంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్, లీగల్ సెల్ జిల్లా ప్రెసిడెంట్, కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో ఉత్తర్వులు అందించిన తరువాత ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ పేద ప్రజలు, బలహీన వర్గాలు నివసిస్తున్న 49వ వార్డు ప్రాంతంలో ప్రజలకు సేవ చేస్తూ, గతంలో కార్పొరేటర్ గా సేవలు అందించడమే కాకుండా ఒక న్యాయవాదిగా ఇటు పార్టీకి, అటు పేద ప్రజలకు సేవలు అందిస్తున్న రాచపల్లి ప్రసాద్ ని పీపీగా నియమించడం అభినందనీయం అన్నారు. కష్టపడి పనిచేసే వారికి కూటమి ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని, ముఖ్యంగా బలహీన వర్గాలకు టీడీపీ మొదటి నుంచి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే వాసు అన్నారు. పీపీ పదవికి ఎవరిని నియమించాలనే విషయం ఆలోచనకు వచ్చినపుడు అందుకు తగిన వ్యక్తి రాచపల్లి ప్రసాద్ అని గుర్తించి నియమించినట్లు తెలిపారు. పీపీగా పేద ప్రజలకు, పీడిత వర్గాలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షిస్తూ, అభినందనలు తెలిపారు. రాచపల్లి ప్రసాద్ ను పీపీ పదవిలో నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ - విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ లకు, అలాగే సహకరించిన న్యాయవాదులకు ఎమ్మెల్యే వాసు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనక విశ్వేశ్వర రావు, నామా సత్యనారాయణ, కొమ్మర్తి బాబ్జి, తుంపాల శారదా, నూకలు శ్రీనివాస్, పూడి నవీన్, దక్షిణ మూర్తి, పీఎల్ఎన్ ప్రసాద్, సాయి ప్రశాంత్, సీహెచ్ గురు కిషోర్, ఈ సత్యనారాయణ, ఎన్ఎస్ వీ ప్రసాద్, బీ శ్రీనివాస్, రాణి తదితరులు పాల్గొన్నారు.



## శరవేగంగా నూతన సెటిల్ కోర్టు పనులు

**తణుకు (మనసులో మాట), నవంబరు 14:** తణుకు నియోజకవర్గంలోని తణుకు పట్టణ ప్రాంతంలో 3వ. వార్డు పరిధిలో ఉన్న మున్సిపల్ కాంపౌండ్ పరిధిలో ఉన్న అవుట్ డోర్ వ్యాయాంశాలలోని, నూతనంగా సెటిల్ కోర్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి .తణుకు శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో,అంచనా మొత్తం: రూ. 8,80,000/- , వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, షటిల్ కోర్ట్,పెయింటింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి.

## శ్రీ శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



**నిడదవోలు (మనసులో మాట), నవంబరు 14:** నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ కోట సత్తమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నిడదవోలు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ కోట సత్తమ్మ అమ్మవారి నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జిఎస్ రావు, వెంకటలక్ష్మి దంపతులు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామర్లకోట పంచరామ క్షేత్రంలో ఏకాదశ రుద్రాభిషేకం



**పెద్దాపురం (మనసులో మాట), నవంబరు 14:** యావత్ భారతదేశంలోనే పంచారామ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఏకాదశి మహా రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో బల్ల నీలకంఠం, కమిటీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ, సత్యనారాయణమూర్తి, వినయ్ శర్మ, దత్తు శర్మ, వేద పండితులు సోమేశ్వర శర్మ అలకి రాజగోపాల్ శర్మ తదితర పండితులు బాలత్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. సూపరింటెంట్ ఈశ్వరరావు, ఉత్సవ కమిటీ ఈవో సూర్యనారాయణ, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## షాపింగ్ కాంప్లెక్స్ లలో నాయీబ్రాహ్మణులకు షాపులు

- ఉత్తర్వులు ఇప్పించిన మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపిన యానాపు ఏసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** నాయీబ్రాహ్మణలకు గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లలో జీవో ఎంఎస్ నెంబర్ 13 ప్రకారం షాపులు కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడటం పట్ల నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, బీజేపీ రూరల్ కో కన్వీనర్ యానాపు ఏసు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని నాయీబ్రాహ్మణ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత కు నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ తరపున, సంఘీయుల తరపున చేసిన విజ్ఞప్తికి స్పందించి తదనుగుణంగా చర్యలు తీసుకోవడంతో బీసీ సంక్షేమ శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి ఎస్ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారని, అన్ని జిల్లాల కలెక్టర్లకు బీసీ సంక్షేమ శాఖ, బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ కి ఉత్తర్వులు పంపించారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక బీసీల అభ్యున్నతికి చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అలాగే నాయీబ్రాహ్మణులకు షాపుల కేటాయింపు జీవో ఇచ్చిన మంత్రి సవితకు యానాపు ఏసు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి గ్రామంలో పట్టణంలో, నగరంలో నాయీబ్రాహ్మణులకు షాపులు కేటాయించడంలో అధికారులు శ్రద్ధ చూపించాలని, అలాగే ఈ అవకాశాన్ని నాయీబ్రాహ్మణ సోదరులు కూడా వినియోగించుకోవాలని ఏసు కోరారు.

# కాకినాడలో రోడ్లన్నీ గుంతలే...

- ▶▶ జిల్లా ప్రధాన కేంద్రంలో ఈ పరిస్థితిని సమీక్షించలేని జిల్లా ఉన్నతాధికారులు
- ▶▶ మెయిన్ రోడ్ చూసిన సినిమా హాల్ రోడ్డు చూసిన సామర్లకోట రోడ్డు చూసిన పిఠాపురం రోడ్డు చూసిన అంతా గోతులు మయమే
- ▶▶ కాకినాడ పట్టణంలో ఉన్న రోడ్లకి ఉన్నా గుంతలు పూడ్చండి బాబు
- ▶▶ కచేరిపేట వెళ్లే రహదారి గోతులుమయం..
- ▶▶ జరా పరిశీలించి పరిస్కరించండి ప్రభూ...



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 14:** కాకినాడ మహా నగరాన్ని స్మార్ట్ సిటీ అని ఎంతో గొప్పగా చెప్పుకునే నగరం నేడు పలు ప్రాంతాలు రోడ్లు మధ్యలో గోతులు ఉండటం వాహన చోదకులు ప్రమాదాలు బారిన పడి మృత్యువు వాకిట్లో నిద్ర పోతున్నారు. నగరం లో 37 వ డివిజన్ పరిది లోని కచేరీ పేట ప్రధాన రహదారి గోతులు మయం గా ఉంది. ప్రధానం గా ఆ రోడ్డు లోని యూ టీ ఎఫ్ భవన్ సమీపం లో మూడు పెద్ద గోతులు ఉండటం తో గురువారం రాత్రి ఓ కుటుంబం ప్రమాదానికి గురైంది. కాకినాడ నుంచి కత్తిపూడి వెళ్లే ప్రధాన మైన 216 జాతీయ రహదారి అనేక చోట్ల శిదిలమై ఉన్నా ఆశాఖాధికారులకుకనీసం చీమ కుట్టినట్లు కూడా లేదని వాహన చోదకులు విమర్శలు వస్తున్నాయి. ఇదే రహదారి పై అనేక మంది రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉన్నదాధికారులు అన్నవరం తుని కత్తిపూడి పిఠాపురం వంటి ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుంది. మీసాలరాయుడు గా పెరుగంచిన అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దర్శనానికి వెళ్లే భక్తులు అధికారులు ప్రజలు ఈ రహదారి లో నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. అంతే కాదు పిఠాపురం లోని పాద గయా క్షేత్రంలో నవగ్రహ శక్తి పిఠాటాల్లో ఒకటి గా ప్రసిద్ధి చెందినది. ఇదే రహదారి లో ఆ క్షేత్రానికి కూడా వెళ్లడానికి ఇదే రహదారి అయి ఉంది . కాకినాడ పట్టణానికి రెండో మద్రాస్ నగరం అని కూడా పేరుంది. కానీ నేడు ఈ మహా నగరాన్ని పరిశీలస్తే అందుకు భిన్నం గా ఉంది. నగరం లో ఉన్న పార్కులను పరిశీలించిన ఇదే పరిస్థితి. స్థానిక ఆర్ డి ఓ కార్యాలయం కి సమీపంలో ఉన్న సర్కిల్ వద్ద కూడా రహదారి గుంతలు, ఎత్తు పల్లాలు ఉన్నాయి. కాకినాడ మెయిన్ రోడ్డు ని పరిశీలించిన అనేక చోట్ల ఎత్తు పల్లాలు ఉన్న కాకినాడ నగర పాలక సంస్థ నిమ్మకి నీరెట్టినట్లు వ్యవహారిస్తున్నట్లు ఉంది. గతం లో ఉన్నా కల్పనా సినిమా సెంటర్ సమీపంలోను వన్ టవున్ టూ టవున్ పోలీస్ స్టేషన్ రహదారులు కూడా ఇదే స్థితి. జగ్నాధపురం వంతెన సమీపం లో రహదారి పాడైపోయింది. కాకినాడ నుంచి సామర్లకోట వెళ్లే ఆర్ అండ్ బి రహదారి పరిస్థితి ని గమనిస్తే చాలా దారుణం గా ఉన్నా ఆర్ అండ్ బి ఉన్నంతదాదికారులకు కనిపించడం లేదా అని వాహన చోదకులు ప్రశ్నస్తున్నారు.

కాకినాడ మహానగరం దయనియా స్థితిని చుస్తే ఈ మహా నగరం గుర్చి జిల్లా ఉన్నాదికారులు ఏమి చేస్తున్నారు. ప్రతీ రోజు రాజకీయ నాయకుల సమావేశాలేనా క్షేత్ర స్థాయి పరిశీలన పరిష్కారం ఉందా అని ప్రజలు ప్రశ్నస్తున్నారు. కాకినాడ మున్సిపల్ కార్యాలయం అధికారుల పని తీరు మారదా అంటూ పట్టణవాసులు నిత్యం పడుతున్న బాధలు పట్టించుకోరా. కొన్ని ప్రాంతాల్లో మంచి నీటి కుళాయిలు చెడిపోయి మంచినీళ్లు రోజులు తరబడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు . కాకినాడ పట్టణంలో మెయిన్ రోడ్డు సినిమా హాల్ రోడ్డు పిఠాపురం రోడ్డు సామర్లకోట రోడ్డు తో పాటు పట్టణంలో ఉన్న వివిధ వీధులకు చెందిన లింక్ రోడ్లను కూడా మరమ్మత్తులు చేసి లేదా నూతనంగా నిర్మించి ప్రజలు ఇబ్బందులను గ్రహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పూర్వం కాకినాడ పట్టణాన్ని మద్రాస్ పట్టణముగా భావించే రీతిలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అధికారులు ఆర్ అండ్ బి శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి ఆ విధంగా ప్రజల ఇబ్బందులను తొలగించాలని పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ పరిస్థితి మున్సిపల్ కార్పొరేషన్ అధికార్లు తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు



## వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఎలక్ట్రికల్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

**ఆత్రేయపురం (మనసులో మాట), నవంబరు 14:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం లో దాతలు ఇచ్చిన నూతన ఎలక్ట్రికల్ వాహనాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం ప్రారంభించారు. తొలుత స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో 20 లక్షల రూపాయల విలువ చేసే ఈ వాహనాలను విక్టరీ బజార్ అధినేత గొలుగూరి వెంకటరెడ్డి ఆలయానికి విరాళంగా అందజేశరని, ఆలయ ఛైర్మెన్ ముదునూరి వెంకట్రాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని అలాగే భక్తులు సౌకర్యార్థం డార్మెట్లు గదులు త్వరలో నిర్మించినట్లు,రోడ్లు నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ,ఆర్ కోట్లు నిధులు ఇచ్చినట్లు తెలిపారు. వెంకటేశ్వర స్వామి భక్తుల సౌకర్యార్థం ఈ వాహనాలను వినియోగిస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విక్టరీ బజార్ అధినేత గొలుగూరు వెంకటరెడ్డి, నియోజకవర్గ బిజెపి ఇంచార్జి సత్యానందరావు, నాగ మోహన్ రెడ్డి,కూటమి నాయకులు,అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



**పెద్దాపురం (మనసులో మాట), నవంబరు 14:** కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణంలో శుక్రవారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియారం సెంటర్ వద్ద గల నెహ్రూ విగ్రహానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బదుగు శ్రీకాంత్, కూటమి కన్వీనర్ అడబాల కుమారస్వామి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అడపా గరగారావు నెహ్రు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నెహ్రూ వంటి ఎందరో మహనీయులు చూపించిన మంచి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని, మహనీయుల ఆశయాల సాధనకు కృషి చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ బదుగు శ్రీకాంత్ కోరారు. బాలల దినోత్సవం, నెహ్రూ జయంతి విశిష్టతను కుమారస్వామి వివరించారు. ఆటో యూనియన్ కార్మికులు, పట్టణ ప్రజలు పండిట్ జవహర్లాల్ నెహ్రూ వేడుకల్లో పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతో సామాజిక చైతన్యం తో పాటు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి

- విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 14:** సామాజిక చైతన్యానికి, వ్యక్తిత్వ వికాసానికి గ్రంథాలయాలు తోడ్పడతాయని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటరితనానికి గ్రంథాలయాలు మంచి నేస్తమన్నారు. పుస్తక పఠనం వలన జీవితం పట్ల నిబద్ధత పెరుగుతుందన్నారు. నీతి కథల అభ్యాసం వలన చిన్నతనం నుండి మంచి అలవడి ఉన్నతమైన ఆశయాలతో వెళ్లడం వలన మెరుగైన సమాజం నెలకొంటుందన్నారు. దేశభక్తి, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాల వలన బాలల్లో నైతిక విలువలు పెరుగుతాయన్నారు. మంచి చెడులపై అవగాహన, సంస్కృతి సంప్రదాయాలు పట్ల ఆసక్తి నెలకొంటుందని సుబ్బారావు తెలిపారు . ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో చింతపల్లి సుబ్బారావును ఘనంగా సత్కరించారు. తొలితిగా ఎస్సార్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు ,ప్రసాద్ నాయుడు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం కావాలి..

- ముగిసిన ఆదిత్య ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరాల
- ముగింపు వేడుకలకు హాజరైన స్టేట్ లైజన్ ఆఫీసర్ ఎం సుధాకరరావు






**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గత వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక సేవా శిబిరాలు శుక్రవారం ముగిశాయి. ఈ శిబిరాల నిర్వహణ సందర్భంగా ఈ నెల 8 నుండి 14వ తేదీ వరకూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, ర్యాలీలు, ప్రజోపయోగకరమైన సేవలను అందజేశారు. సేవా శిబిరాలు ఆఖరి రోజు శుక్రవారం మహిళా డిగ్రీ కళాశాలలో అల్పాహారం అనంతరం స్టేట్ లైజన్ ఆఫీసర్ ఎం సుధాకర్ రావు క్యాంపును పరిశీలించారు. ఆయన వాలంటీర్లతో ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించారు. ఈ వారం రోజుల ప్రత్యేక సేవా శిబిరాలలో నిర్వహించిన ర్యాలీలు, కార్యక్రమాలను గూర్చి వాలంటీర్లను ప్రశ్నించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్వచ్ఛభారత్ ర్యాలీని ప్రారంభించారు. ఏడడుగుల పొడవైన పనస, ఉసిరి, నేరేడు, జామ మొక్కలను రోడ్డు ప్రక్కన నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు వై శ్రీనివాసరావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బీహెచ్వీ రమాదేవి, ఎఫ్ఎస్ సుధాకర్ పట్నాయక్, కొంతమూరు టీడీపీ ప్రెసిడెంట్ పీ ఈశ్వరుడు, పీఏసీఎస్ ప్రెసిడెంట్ అడ్డాల శ్రీను, ఉపాధ్యక్షుడు ఉండవల్లి బంగార్రాజు, క్లస్టర్ పోయించార్జ్ పాలడుగు శ్రీనివాస్, గ్రామ కమిటీ సభ్యులు గోకా శ్రీను, అంగర చిన్నారావు తదితరులతో కలిసి కొంతమూరు పంచాయతీ ప్రాంగణంలో మొక్కలు నాటారు. నామన వాసు బృందం మొక్కలను నాటడంలో వాలంటీర్లకు సహకరించారు. తదుపరి కొంతమూరులో నిర్వహిస్తున్న సేవా శిబిరానికి స్టేట్ లైజన్ ఆఫీసర్ వెళ్లారు. గత ఏడు రోజులుగా చేసిన సేవా కార్యక్రమాలను తెలుసుకుని అభినందించారు. శుక్రవారం మ్యాక్సీ విజన్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్, బిపి, కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాల ముగింపోత్సవానికి రాజమహేంద్రవరం ఆదిత్య విద్యా సంస్థలు డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, సీహెచ్ ఫణి కుమార్, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్కేఎన్ రెహమాన్, బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డీ రామకృష్ణ, యానిమేషన్ వింగ్ ప్రిన్సిపాల్ ఎం చంద్రశేఖర్ తదితరులు తమ అభినందనలు తెలియజేశారు.

## మధుమేహ వ్యాధిని అశ్రద్ధ చేస్తే ఇబ్బందులు తప్పవు

డాక్టర్ కే. రామ స్వరూప జవహర్



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 14:** ఆధునిక జీవన విధానం ఆహారపు అలవాట్లు పోషకాహార లోపం వంటి కారణాలవల్ల మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజుకి పెరుగుతుందని ప్రముఖ మధుమేహ వైద్య నిపుణులు డాక్టర్ కె రామస్వరూపు జవహర్ పేర్కొన్నారు. స్థానిక గైగల్పాడు స్నేహ హాస్పిటల్లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం పరిష్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు . రక్తంలోని గ్లూకోజ్ ను క్రమపరిచే ఇన్సులిన్ సరిగా వినియోగించక పోవడం వలన షుగర్ వ్యాధి వస్తుందన్నారు. అతిమూత్రం, ఆకలి, దాహం వేయడం, గాయాలు త్వరగా మానకపోవడం, బలహీనత కంటి చూపు మందగించడం బరువు కోల్పోవడం ఈ వ్యాధి లక్షణాలు అన్నారు. ఈ వ్యాధి వచ్చిన వారు తరచూ వైద్యుల సలహా పొందడంతో పాటు స్వయం శుభ్రత ఆహార నియమాలు పాటించి వ్యాయామం చేయాలన్నారు. ఈ వ్యాధిని అశ్రద్ధ చేస్తే అందత్వం మానసిక సమస్యలు గుండెపోటు మూత్రపిండాల వైఫల్యం చెందడం వంటి సమస్యలకు అవకాశం ఉందన్నారు. షుగర్ వ్యాధి సోకిన తర్వాత నియంత్రించడం కన్నా ఆ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని డాక్టర్ జవహర్ తెలిపారు. ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ జవహర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు ఓం నమశ్శివాయ పాల్గొన్నారు.



## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**ఆత్రేయపురం (మనసులో మాట), నవంబరు 14:** ఆత్రేయపురం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆత్రేయపురం గ్రామం సర్పంచ్ జి.సుధ జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ,గాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసారు. అనంతరం మాట్లాడుతూ బాలల దినోత్సవం విశిష్టత, గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి తెలియడం, కథ రూపంలో విద్యార్థులు నేర్చుకోవలసిన మానవతా విలువలు గురించి తెలిపారు. గ్రంథాలయాధికారి టి నమశివాయ మాట్లాడుతూ వారోత్సవాల ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో మండల ప్రాథమిక మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి. లక్ష్మీ ,ఉపాధ్యాయులు ఏం.సురేష్,రిటైర్డ్ పోస్టల్ ఉద్యోగి గట్టి.బ్రహ్మాజీ ,గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ ఎం.వి.రామకృష్ణ వర్మ , గ్రామ పెద్దలు,పాఠకులు,వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన అవసరం



**కాకినాడ (మనసులో మాట), నవంబర్ 14:** బాలల దినోత్సవం సందర్భంగా కాకినాడ ట్రాఫిక్ పోలీసులు రామకృష్ణరావు పేటలోని రాజీవ్ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రత, సామాజిక బాధ్యతలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ వన్ ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్, ఎస్సై సిహెచ్ కిషోర్ కుమార్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు ముఖ్యమైన సూచనలు తెలియజేశారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. జీబ్రా లైన్ లేని ప్రదేశాల్లో రోడ్డు దాటే పద్ధతులు మరియు ట్రాఫిక్ సైన్ల ప్రయోజనాలు వివరించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించరాదు. ఆటో డ్రైవర్‌కు ఇరువైపులా కూర్చోవడం ప్రమాదకరమని సూచించారు. బస్సులలో ఫుట్‌బోర్డ్‌పై ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు.

**సైబర్ నేరాలపై అవగాహన:**
విద్యార్థులకు ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, నకిలీ ఆన్లైన్ ఉద్యోగ ప్రకటనలు, డిజిటల్ అరెస్టులు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సేవలకు సంబంధించిన 112, 1930, 1972 నంబర్ల వినియోగం గురించి వివరించారు.

**బాలల దినోత్సవం సందర్భంగా సందేశం:**
పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పిల్లలు దేశ భవిష్యత్తు అనే సందేశంతోమంచి అలవాట్లు, విలువలు, క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని సూచించారు. మద్యపానం, సిగరెట్లు, డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్స్ వంటి చేడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయానికి రూ. 43 వేలు విరాళం



**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబరు 14:** ఏడువారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయా నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు చెందిన పసుపులేటి హరి వెంకటరామ్ ప్రసాద్ కుటుంబ సభ్యులు రూ, 43వేలు విరాళాన్ని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు చేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి, వేద ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

# జగనన్న సీఎం అయితేనే ప్రజలకు న్యాయం

- సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల ముందుకు ముద్రగడ పద్మనాభం
- ముద్రగడను మర్యాద పూర్వకంగా కలిసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన, డాక్టర్ గూడూరి, మాజీ ఎమ్మెల్యే తలారి





**జగ్గంపేట (మనసులో మాట), నవంబరు 14:** మళ్లీ జగనన్న సీఎం అయితేనే రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఆ దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. కార్యకర్తలు ప్రధాన భూమికగా పనిచేసి పార్టీని బలోపేతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జిల్లా మాజీ అధ్యక్షుడు తోట రామకృష్ణ శుక్రవారం కిర్లంపూడిలోని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం స్వగృహంలో ముద్రగడ పద్మనాభం, ఆయన తనయుడు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం నాయకులతో ముచ్చటిస్తూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం కూటమి ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమని, దీనికి సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి స్వచ్ఛందమైన సంఘీభావం తోడైందని చెప్పారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ దుశ్చర్యకు పాల్పడిందని ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పటిష్టతతో ప్రజల్లో మమేకమైందన్నారు. మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అయినప్పుడే ప్రజలకు న్యాయం దక్కుతుందని, సంక్షేమ పాలన సాగుతుందని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారని మాజీ మంత్రి వేణు అన్నారు. ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో మళ్ళీ ప్రజల ముందుకు రెట్టింపు ఉత్సాహంతో వస్తున్నారని జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ చెప్పారు. కల్లబొల్లి మాటలతో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిజస్వరూపం ప్రజలు ఇప్పటికే గుర్తించారని, జగనన్న సాగించిన సంక్షేమ పాలన గురించి నెమరు వేసుకుంటూ తాము ఏమి కోల్పోయామో అనేది ప్రజలు అర్థం చేసుకుంటూ.. తర్కంలో పడ్డారని వైఎస్ఆర్సీపీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. ముద్రగడను కలిసిన వారిలో పలువురు స్థానిక నాయకులు, స్థానిక

# అయిదు నెలలుగా మూత పడ్డ కోటిపల్లి రేవు

- ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు - వరదలు తగ్గినా తెరచుకోని వైనం
- అధికారులు నిర్లక్ష్యంతో తప్పని పాట్లు - పట్టించుకోని ప్రజాప్రతినిధులు



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 14:** జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు రెండు నియోజకవర్గాలకు ఒకటే దగ్గరి మార్గం కోటిపల్లి ఫెర్రీరేవు.. కానీ గత అయిదు నెలలుగా జిల్లా కేంద్రమైన అమలాపురం వెళ్లేందుకు రామచంద్రపురం, మండపేట నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్న ఆయా నియోజకవర్గాల్లోని ప్రజా ప్రతినిధులకు గానీ అధికారులకు గానీ చీమకుట్టినట్లుగా కూడా లేదు. ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రయాణికులు నిత్యం వందలాది మంది ఈ ఫెర్రీ రేవు గుండా అమలాపురం వెళుతుంటారు. అయితే వరదల కారణంగా గత జూలైలో ఈ రేవులో ఫంటులను నిలిపివేశారు. కానీ ఇప్పటివరకు తెరచుకోకపోవటంతో అమలాపురం వెళ్లేందుకు యానాం మీదుగా సుమారుగా 60 కిలోమీటర్లు చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తుంది. ప్రస్తుం వరదలు లేకపోయాని కోటిపల్లి ముక్తేశ్వరం రేవులో రాకపోకలను పునరద్దరించలేదు. రామచంద్రపురం, మండపేట నియోజకవర్గప్రజలకు జిల్లా కేంద్రం అమలాపురం కావటంతో నిత్యం ఈ ప్రాంతానికి చెందిన అన్ని శాఖల అధికారులు జిల్లా కేంద్రాన్ని ప్రతి నిత్యం వెళ్లాల్సి ఉంటుంది. దీంతో సాధారణ ప్రజలతో పాటుగా వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అ్యధికారులు కూడా వయా యానాం మీదుగా అమలాపురం చేరుకోవాల్సి వస్తుంది. కోటిపల్లి ముక్తేశ్వరం రేవు మీదుగా అమలాపురం కేవలం 16కిలోమీటర్ల మాత్రమయే. కానీ రేవు మూసి వేయటంతో సుమారుగా ప్రతీరోజు 60 కిలోమీటర్ల మేర ప్రయాణం చేసి అమలాపురం వెళ్లాల్సివస్తుంది. జూలై, అగష్టులో గోదావరికి వరదలు కారణంగా రేవులోని ఫంటును నిలిపివేశారు. గోదావరి మధ్యలో గల లంకల్లో ప్రయాణికులు వెళ్లేందుకు వేసి కాజ్‌వేలు గోదావరి వరదలకు కొట్టుకుపోవటంతో తిరిగి వాటిని పునరుద్ధరించాల్సి ఉంది. దీంతో పాటుగా గోదావరి మధ్యలో పంటులు వంటులు వెళ్లే చోట ఇసుక మేటలు వేసేశాయి. దీంతో ఫంటులు తిరిగేందుకు కూడా కష్టతరంగా మారింది. ఫంటులు తిరిగేందుకు ఉన్న అడ్డంకులను తొలగించి రేవు వద్ద సుంకాల వసూలుకు మండలపరిషత్ అధికారులు చర్యలు తీసుకోవల్సి ఉంది. కానీ అయిదు నెలలు గడుస్తున్నా ఏ చర్యలు లేకపోవంటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వరదలు తగ్గి మూడు నెలలు గడుస్తున్నా రేవును తిరిగి పునరుద్దరిస్తారోనని ప్రయాణికులు ఎదురు చూస్తున్నారు. మండట పరిషత్ అధికారులు, స్ధానిక ప్రజా ప్రతినిధులు ఫెర్రీ రేవును పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని రెండు నియోజకవర్గాల ప్రజలు కోరుతున్నారు.

# భాష్యం స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 14:** స్థానిక భాష్యం స్కూల్ లో బాలల దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. నాగేంద్ర పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశపు తొలి ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ గారికి బాలలంటే అమితమైన ఇష్టమని అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని, ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని, వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. చిన్నారుల నృత్యాలు, పాటలతో చిన్న పిల్లలు నెహ్రూ వేషధారణలో ముచ్చటగా కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్స్ నాగేంద్ర, కార్తీక అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "బాలల దినోత్సవం పిల్లల సృజనాత్మకత, ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని వెలికితీయడానికి ఒక వేదిక. నేటి పిల్లలే రేపటి నాయకులు. ప్రతి చిన్నారిలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం మన బాధ్యత." అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జే కొత్తూరు శ్రీ కనకదుర్గ ఆలయం వద్ద మహా అన్న సమారాధన



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 14..** జగ్గంపేట మండలం, జే కొత్తూరు గ్రామంలోగత 39 సంవత్సరముల క్రితం నిర్మించిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం ఇది.కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, జే కొత్తూరు గ్రామం శివారు వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద ప్రతి శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుంది. గత 39 సంవత్సరముల నుండి ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ ప్రతి శుక్రవారం వేలాదిమందికి దాతల సహాయంతో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదానం చేస్తారు ఆశ్చర్యం ఏమిటంటే ఈ ఆలయం వద్ద అన్న దానం చేయడానికి దాతలు పోటీపడతారు. కార్తీకమాసం సందర్భంగా ఈ శుక్రవారం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుని, అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. సుమారు ఐదు వేల మంది భక్తులకు అన్నదానం జరిగింది. ఈ అన్నదానానికి జే కొత్తూరు మాజీ సర్పంచ్ నకిరెడ్డి గంగారావు తమ్ముడు నకిరెడ్డి తాతారావు ఆశీస్సులతో జే కొత్తూరు గ్రామ సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు, జే కొత్తూరు ఎంపీటీసీ మడగల పెద్దకాపు, ఆలయ కమిటీ ఆలయ కమిటీ చైర్మన్ నకిరెడ్డి శివ, అబ్బి రెడ్డి భగవాన్, బత్తుల లక్ష్మీనారాయణ, అడపా బుజ్జి, తలాటి సత్తిబాబు, ఆలయ కమిటీ వారి ఆర్థిక సహాయంతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, బండారు రాజా హాజరయ్యారు. ఈ అన్న సమారాధనకు మోటూరి వెంకన్న, జే కొత్తూరు గ్రామంలోని పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## నెహ్రూ ఆశయాలను సాకారం చేసేలా విద్యార్థులు కృషి చేయాలి

**కాకినాడ (మనసులో మాట), నవంబరు 14:** జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు కాకినాడ జేఎన్టీయూలో ఘనంగా నిర్వహించారు. జెఎన్టీయూకే ప్రధాన ద్వారం వద్ద ఉన్న జవహర్లాల్ నెహ్రూ విగ్రహం వద్ద రెజిస్ట్రార్ డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. మోహన్రావు గారు, ఐ.ఎస్.టి. డైరెక్టర్ డాక్టర్ బి.టి. కృష్ణ గారు పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రెజిస్ట్రార్ డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ భారత విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేసిన దూరదృష్టి నాయకుడన్నారు. పిల్లలను దేశ భవిష్యత్తుగా భావించిన ఆయన ఆలోచనల వల్లే విద్యా రంగం నేడు ముందంజలో ఉందని నెహ్రూ ఆశయాలను సాకారం చేసే దిశగా విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. మోహన్రావు మాట్లాడుతూ నెహ్రూ విజన్ వల్లే భారతదేశంలో శాస్త్ర సాంకేతిక రంగం పునాది బలపడిందని విద్యార్థులు శ్రమ, క్రమశిక్షణ, విశ్వాసం వంటి విలువలను అలవరచుకుంటే దేశం మరింత అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నెహ్రూ గారి సేవలను స్మరించారు.

## పెరిగిన తుప్పలతో ప్రయాణికులకు ఇబ్బందులు



**ఆత్రేయపురం (మనసులో మాట), నవంబరు 14:** అమలాపురం బొబ్బలంక రహదారి లో రోడ్డు విరువైపులా పెరిగిన తుప్పలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిపై అనేక వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ముఖ్యంగా శనివారం అయితే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తెల్లవారుజాము నుండి రాత్రి సమయం వరకు ప్రయాణిస్తూనే ఉంటారు. ఈ పెరగను తుప్పల్లో ప్రయాణకులు ఇబ్బందులు కలుగుతూ ఎదురు ఎదురు వాహనాలు తప్పించేందుకు వాహనదారులు సతమతమవుతున్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే కాలినడకన భక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పెరిగిన తుప్పలు విష సర్పాలకు నిలయంగా మారాయి. బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు ముళ్ళు తీసుకొని గాయాలపాలు అవుతున్నారు. మండలంలోని రైతులు రావులపాలెం మార్కెట్ కు అరటికలతో కూరగాయలతో తెల్లవారుజామునే వెళుతూ ఉంటారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తుప్పలం తొలగించి ప్రయాణికులు ఇబ్బందులు తొలగించాలని రైతులు భక్తులు గ్రామస్తులు ప్రయాణికులు ఈ తుప్పలు తొలగించాలని కోరుతున్నారు.

## జగ్గంపేటలో ఘనంగా కార్తీక మాస అన్న సమారాధన



**జగ్గంపేట (మనసులో మాట), నవంబరు 14:** పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని పుష్కర కాలువ గట్టున వినాయకుడు, అయ్యప్ప స్వామి, కుమారస్వామి, నాగేంద్ర స్వామి ఆలయం వద్ద కార్తీక మాస అన్న సమారాధన కార్యక్రమం గణేష్ యూత్ ఆధ్వర్యంలో కోనరాజు పర్యవేక్షణలో జగ్గంపేట పుర ప్రముఖులు, భక్తుల సహకారంతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో 7,000 మంది భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకుని అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కోనరాజు మాట్లాడుతూ పుష్కర కాలవ గట్టున 100 మందితో ఈ అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభమై గత సంవత్సరం 5000 మందికి ఈ సంవత్సరం 7000 మందికి ఇలా సంవత్సరం, సంవత్సరం పెంచుకుంటూ జగ్గంపేట నియోజకవర్గం నాయకుల సహకారంతో భక్తుల సహకారంతో, దాతల సహకారంతో, గ్రామ పెద్దల సహకారంతో, వైభవంగా ఈ అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రోతు శ్రీను, పప్పల శ్రీను, పల్లా నాని, కొండ్రోతు మారుతి, కొండ్రోతు సాయి, నీలాద్రి అప్పన్న, దేవర కిట్టయ్య, కుండల పండు, ప్రసాద్, కృష్ణ, గణేష్ యూత్ కమిటీ సభ్యులు, వేలాది మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## అయ్యప్ప స్వాములు శబరిమల యాత్ర



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 14:** ముమ్మిడివరం మండలం పళ్ళవారిపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఇరుముడి కార్యక్రమం పూర్తి చేసుకుని పోలిశెట్టి ప్రకాష్ స్వామి ఆధ్వర్యంలో శబరిమల కు బయలుదేరారు. అదేవిధంగా క్రాప శ్రీ పార్వతి కండేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఇరుముడి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. 41 రోజులు అయ్యప్ప దీక్ష చేసిన స్వాములు శుక్రవారం ఇరుముడి కట్టించుకొన్న స్వాముల శరణు ఘోషతో ఆలయం మారు మోగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## గ్రంథ పఠనం ద్వారానే జ్ఞాన సముపార్జన సాధ్యం

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 14:** సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని గ్రంథాలయాల వినియోగం ద్వారా పుస్తక పఠనం అలవర్చుకొని విజ్ఞానవంతులు కావాలని కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి నాగార్జున అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద పార్క్ లో గల గాంధీ నగర్ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ గ్రంథాలయ సందర్శన చేయడం పుస్తక పఠనం ద్వారా మెరుగైన అభివృద్ధి సాధిస్తారని ఆయన అన్నారు.

ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కాకినాడ గాంధీ నగర్ శాఖా గ్రంధాలయంలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం మరియు వకృత్వం పోటీలను నిర్వహిస్తున్నామని పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ సందర్భంగా కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ మల్లిబాబు చే బహుమతి ప్రధానం చేయడం జరుగునని గ్రంథాలయ అధికారి ములంపాక శ్రీనివాస రావు అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వై. సత్యనారాయణమూర్తి సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి ఆధ్యాత్మికవేత్త శ్రీమతి గునుపూడి సావిత్రి ప్రసాద్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 14:** ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామ అభివృద్ధి టీం ఆధ్వర్యంలో కురసాల శివబాబు స్వగృహం వద్ద శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏఎస్ఏ హాస్పటల్ వైద్య బృందం డా. శివ ఆశిష్ , డా. గుండాబత్తుల అంజలి ఆధ్వర్యంలో వైద్యులు పలువురు కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పలువురికి వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి అనాతవరం గ్రామ అభివృద్ధి టీం నాయకులు, కురసాల శివ బాబు, వలవల శ్రీను,గుబ్బల తాతబ్బాయి,వాసంశెట్టి పట్టాభి,గుబ్బల నాని,పెయ్యల వెంకట రమణ,మునుకోటి యేసుబాబు నాయుడు, వాసంశెట్టి శ్రీరామ చంద్రమూర్తి,శీలం వెంకటేశ్వర రావు, బొక్క త్రిమూర్తులు,ఇళ్ల శ్రీను, ,అందే శ్రీను, రామదాసు నాగబాబు, వీధి రమేష్, లంక బాల, నూటుకుర్తి దుర్గా ప్రసాద్, కొప్పినీడి శ్రీను, బొక్క సురేష్, కర్రి రాజేష్, చొల్లంగి సతీష్, దామిశెట్టి శ్రీను వాసంసెట్టి నరేష్, బొక్కా శివ, కూటమి నాయకులు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనం గా పట్టాభి రామయ్య చౌదరి పుట్టినరోజు వేడుకలు




**కపిలేశ్వరపురం (మనసులో మాట )నవంబర్ 14..** డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అద్దంకివారిలంక గ్రామంలో శుక్రవారం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి అభిమాన సంఘ నాయకుడు, గ్రామ ప్రజా ప్రతినిధి చెల్లె డేవిడ్ రాజు ఆధ్వర్యంలో వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి పుట్టిన రోజు కేక్ కట్ చేసి ఆయనకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైస్సార్ పార్టీ గురించి ప్రజల్లో అంతగా అవగాహన లేని తొలి రోజుల్లో వైస్సార్ పార్టీ పగ్గాలను పట్టాభి రామయ్య మండపేట లో తొలి మున్సిపల్ వైస్సార్ పార్టీ అభ్యర్థి ని కౌన్సిలర్ గా గెలిపించి పార్టీ ప్రతిష్ట ని నిలబెట్టరన్నారు. అనంతరం చౌదరి అభిమాన సంఘం వారు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి అభిమానులు మల్లిడి శ్రీను, కొత్తపల్లి ఉదయ్ కిరణ్, మల్లిపూడి రాజు, అయితాబత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు




**రాజమహేద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం దినోత్సవం "మధుమేహం ముప్పు-అందరికీ ఉందని చెప్పు" అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మధుమేహం చాలా ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, చాలా మందికి ఈ వ్యాధి ఉన్న విషయం కూడా తెలియకుండా పోతుందని, దీని ప్రభావం శరీరంపై పలువురు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. మధుమేహం నిర్ధారణ అయిన వెంటనే వైద్యులు సూచించిన మందులను నియమితంగా వాడాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో కూడా మధుమేహంపై అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, సిబ్బందికి షుగర్ పరీక్షలు చేశారు. జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బీ శ్రీదేవి, ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, డాక్టర్ షమ్మీ కుమార్, డిప్యూటీ డెమో సత్యవతి, సీహెచ్ఓ శర్మ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 26న రైతు, కేంద్ర కార్మిక సంఘాల నిరసన

### - కనీస వేతనం రూ.35 వేలు అమలుచేసే వరకు పోరాటం ఆగదు
### - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ పిలుపు
### - ఈ నెల 26న రైతు, కేంద్ర కార్మిక సంఘాల నిరసన



**రాజమహేద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** తూర్పు గోదావరి జిల్లా ఉమ్మడి ఏఐటీయూసీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం రాజమహేంద్రవరం సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే సత్తిబాబు అధ్యక్షతన ఏర్పాటైన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, రాష్ట్ర కోశాధికారి, జిల్లా ఇంచార్జ్ బీవీవీ కొండలరావు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావవసర వస్తువుల అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు రూ.35 వేలు ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, అమలు చేసే వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కార్మిక సంఘాలను నిర్వీర్యం చెయ్యాలనే కుట్రలో భాగంగానే 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. భారత రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వం సవరణ చేసే విధంగా మొండి వైఖరి ప్రదర్శిస్తోంది అన్నారు. కార్పొరేట్లు, బడా పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేసేందుకే కార్మికుల శ్రమను వారికి ధారాదత్తం చేసి దోచిపెట్టేందుకు 8 గంటల పని దినాలను 12 గంటలు పని దినాలుగా పెంచనున్నదని, ఏ రాష్ట్రంలోనూ ఇంకా అమలు చెయ్యకపోయినా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేసేందుకు క్యాబినెట్లో పెట్టి ఆమోదం పొందిందన్నారు. 8 గంటల పని దినాల అమలుకు అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల ఆందోళనలు, నిరసనలు నిర్వహిస్తే అమెరికా పోలీసులు జరిపిన దాడులలో అనేక మంది మరణించడంతో మరణించిన వారి రక్తంలో పుట్టినది ఎర్రజెండా అని, అప్పటినుండే ఎనిమిది గంటల పని దినాలు అమలు జరుగుతోందని గుర్తు చేశారు. రైతులు, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని సంవత్సరం కాలంగా ఉద్యమం చేయడంతో దేశ ప్రధాన నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పాడన్నారు. రైతులు చేసిన పోరాట స్ఫూర్తిని తీసుకుని పని గంటల పెంపుదలను వ్యతిరేకించి, కార్మిక, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఉవ్వెత్తున ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26న నిర్వహించనున్న కేంద్ర కార్మిక సంఘాల, రైతు సంఘాల సమన్వయ కమిటీలు ఆధ్వర్యంలో జరిగే నిరసన ఆందోళనకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి బీవీ కొండలరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వచ్చే సంవత్సరం (2026 నవంబరులో) బెంగళూరులో జాతీయ మహాసభలు జరగనున్నాయని తెలిపారు. అదే క్రమంలో 2026 మార్చిలో రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని, ఈ రాష్ట్ర మహాసభలకు ముందు జిల్లా మహాసభలు, ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల మహాసభలు, మండల మహాసభలు పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాలను మరింత బలపరిచే విధంగా సంఘాలను పట్టిష్ట పరచాలన్నారు. కార్మికుల ఉద్యమాలు నిర్మించాలని, యువత ముందుకు రావాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘాల పోరాటం అనేది మొదటి నుంచి ఏఐటీయూసీ సాధనలోనే జరిగిందన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కూడా అమలు చేసే వరకు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశం అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల తరపున సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు, సీపీఐ జాతీయ సమితి సభ్యుడిగా ఎన్నికైన రావులపల్లి రవీంద్రనాథ్ ను సత్కరించారు.

కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షుడు కే రాంబాబు, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వీ సత్తిరాజు, పెద్దరెడ్ల సత్యనారాయణ, బీ స్వామి బాబు, సప్పా రమణ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం

### -కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని, భారత రత్న, నవభారత నిర్మాత జవహరలాల్ నెహ్రూ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్డు వన్ టౌన్ పోలీసు స్టేషన్ ఎదురుగా పాత కూరగాయలు మార్కెట్ వద్ద గల నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అభివృద్ధి పథంలో నడిపించడనికి పంచ వర్ష ప్రణాళికలు, పెద్ద డ్యామ్ లు నిర్మాణం చేసిన ఘనత నెహ్రూకే దక్కుతుందన్నారు. మంచి పరిపాలనాధ్యక్షుడిగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన నెహ్రూ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. పంచ వర్ష ప్రణాళికలు అమలు చేసి దేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతి బాటలో నడిచేలా కృషిచేసిన మహనీయుడు నెహ్రూ అన్నారు. డీసీసీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ పదే పదే నెహ్రూపై విమర్శలు చేస్తున్నారని, నెహ్రూ దేశానికి చేసిన అభివృద్ధి నేటికి కూడా కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తోందన్నారు. పంచ వర్ష ప్రణాళికలు, భారీ నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మాణం చేసి రైతులు పంటలు పండించి దేశానికి ఆహారం అందించేలా చేసిన ఘనత నెహ్రూకే దక్కుతుందన్నారు. అటువంటి మహా నాయకుడిపై మోదీ విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. నెహ్రూ మార్క్ పాలన చేయలేక దేశాన్ని అప్పుల పాలు చేసిన మోదీ దేశాన్ని ముందుకు నడిపించడంలో విఫలమయ్యారని విమర్శించారు. పీసీసీ కార్యదర్శి బెజవాడ రంగారావు, ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ నెహ్రూ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంవని కొనియాడారు. అనంతరం బాలలకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేశారు. ప్రచార కమిటీ అధ్యక్షుడు డాక్టర్ వడయార్, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దేవత సుధాకర్, అధికార ప్రతినిధి అడుసుమిల్లి రమేష్, మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, సిటీ కాంగ్రెస్ సెక్రెటరీ పట్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ బత్తిన చంద్రావు, డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్, జిల్లా లింగ్విస్టిక్ చైర్మన్ కిషోర్ కుమార్ జైన్, కేకేసీ జిల్లా చైర్మన్ దొంతమళ్ల రామ్ కుమార్, తాడి హరిబాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కుల వారోత్సవాల పోస్టరు ఆవిష్కరణ

**రాజమహేద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని 'మా వారోత్సవాలు- మా హక్కులు' అనే నినాదంతో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్), ఏపీ చైల్డ్ ప్రో గ్రూప్, గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరమ్ సంయుక్తంగా రూపొందించిన గోడ పత్రికను డీఈఓ కే వాసుదేవరావు ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాలల హక్కులను పరిరక్షించాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా బాలల కొరకు మాత్రమే అమలు చేస్తున్నారని తెలిపారు. అనేక స్వచ్ఛంద సంస్థలు బాలల అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని, ఈ సంక్షేమ కార్యక్రమాలను బాల బాలికలు అందరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు అభ్యసించి తద్వారా జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. నవంబరు 14 నుండి 20 వరకు కూడా దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఏడీ వెంకటరాజు, లూథరన్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కరెస్పాండంట్ ఎంఐ జయ, హెచ్ఎం బీహెచ్ జెమిమా, గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరమ్ సభ్యుడు టీ మార్టిన్ సుధాకర్, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హ్యూమన్ రైట్స్ క్లబ్ సభ్యులు కృష్ణ కుమారి, నిర్మల జ్యోతి, మహర్షి, సంజీవ్, చైతన్య పాల్గొన్నారు.

## శ్రీ ప్రజ్ఞ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 14:** భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి,బాలల దినోత్సవం సందర్భంగా జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు అధ్యక్షతన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిజగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షుడు,జే వి ఆర్ గ్రూప్స్ అధినేత జీను మణి బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగబాబు మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమం లో నెహ్రూ పాత్ర కీలకమైనదనీ,గాంధీజీ కి తోడుగా ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహనీయుడని,బాలలతో ఎక్కువ సమయాన్ని గడిపేవారని అందుకే ఆయన జన్మ దినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని నాగబాబు తెలిపారు. మణిబాబు మాట్లాడుతూ క్రమ శిక్షణతో ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయి కి వెళ్లాలని పుట్టిన దేశానికి మంచి పేరు తీసుకురావాలనిబాలలకుతెలియజేశారు. అనంతరం చిన్నారుల ప్రదర్శించిన ప్రాజెక్టులు, వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను, తల్లిదండ్రులను ఆకర్షించాయి. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి జీను మణిబాబు ,విద్యా సంస్థల డైరెక్టర్ తుమ్మల శ్వేత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి,స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ఇంచార్జీలు కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, అడపా ఆనంద్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి ఆరోగ్యం పై అవగాహన చాలా ముఖ్యం



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 14:** మాక్సివిజన్ కంటి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మైయోపియా అవగాహన నడక పిల్లల్లో వేగంగా పెరుగుతున్న మైయోపియా (దూరం చూపు సమస్య) పై అవగాహన కల్పించేందుకు కాకినాడ మాక్సివిజన్ కంటి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మైయోపియా అవగాహన నడక నిర్వహించారు. పిల్లలు ఎక్కువ సమయం మొబైల్ స్క్రీన్ ముందు గడపడంవల్ల బహిరంగ ఆటలు తగ్గిపోవడం వల్ల మైయోపియా కేసులు పెరుగుతున్నాయని కార్యక్రమ నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కంటిచికిత్స నిపుణురాలు అండ్ పిల్లల కంటి వ్యాధుల నిపుణురాలు డాక్టర్ హారిక ప్రియంవధ మాట్లాడుతూ కంటి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా పిల్లలకు ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు తప్పనిసరి అని సూచించారు. క్లస్టర్ హెడ్ అఖిల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం పట్ల కృతజ్ఞత తెలియజేశారు. కంటి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను మాక్సివిజన్ నిరంతరంగా కొనసాగిస్తుందని తెలిపారు. 20 సంవత్సరాల లోపు వారికి నవంబర్ 30 వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఈ నడక మాక్సివిజన్ కంటి ఆసుపత్రి నుండి భానుగుడి జంక్షన్ వరకు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు ఉన్ అకాడమీ కాలేజీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.




# 'రాజమహేంద్రి' విద్యా సంస్థల్లో నెహ్రూకు ఘన నివాళి

**రాజమహేద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** స్థానిక గోకవరం బస్టాండు వద్దనున్న 'రాజమహేంద్రి' మహిళా జూనియర్, డిగ్రీ, పీ.జీ. కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపాల్ ఎంకేఎస్ ప్రసాద్ తో కలసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు నెహ్రూ దేశానికి చేసిన సేవలు, అభివృద్ధి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పీఓ దంటు వీర వెంకటరావు, అధ్యాపకులు కీర్తన, ప్రియాంక, సౌజన్య, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

**-సంయుక్త కలెక్టర్ వై మేఘా స్వరూప్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** ఖరీఫ్ (2025-2026) సీజన్‌కు గాను తూర్పు గోదావరి జిల్లాలో వరి సేకరణ అంచనా 4 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించినట్లు సంయుక్త కలెక్టర్ వై మేఘా స్వరూప్ శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ నెల 14 నాటికి 5,890 ధాన్యం కొనుగోలు కూపన్లు జెనరేట్ చేయగా, 16 మండలాల్లో ఏర్పాటు చేసిన 122 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3,695 మంది రైతుల నుంచి 27,616.360 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించబడిందన్నారు. రైతులకు చెల్లింపుల విషయమై ప్రభుత్వం తీసుకున్న పారదర్శక చర్యలతో, కొనుగోలు చేసిన 48 గంటలలోపే 3,191 మంది రైతులకు రూ. 56.84 కోట్లు జమ చేయబడినట్లు వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని 17 శాతం తేమ స్థాయికి ఆరబెట్టుకుని కేంద్రాలకు తెచ్చుకోవాలని ఆమె సూచించారు. జిల్లాకు అవసరమైన గోనె సంచులను మొత్తం 212 ఆర్ఎస్కేల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం కామన్ వరైటీకి రూ. 2,389, గ్రేడ్%-%ఏ వరైటీకి రూ. 2,369లు చొప్పున చెల్లింపులు జరుగుతాయి అన్నారు. అదే విధంగా గోనె సంచుల వినియోగానికి ఒక్కింటికి రూ. 4.74లు, హమాలీకి ప్రతి క్వింటాకు రూ. 22లను ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చినట్లు తెలియజేశారు. ధాన్యం కొనుగోలు సంబంధిత సందేహాలు, ఫిర్యాదుల కోసం కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేసే కంట్రోల్ రూమ్ (నెంబరు: 8309487151) ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నిధులున్నా అభివృద్ధి కి అడ్డుపడడం ఎమ్మెల్యే వేగుళ్ళ కు తగదు



**కపిలేశ్వరపురం (మనసులో మాట) నవంబర్ 14..** కపిలేశ్వరపురం మండల అభివృద్ధి కోటి 70లక్షలు రూపాయలు నిధులు గ్రామాల వారీగా అభివృద్ధి పరుచుటకు ఇదివరకే మండల ప్రజా పరిషత్ సమావేశంలో ఆమోదిస్తే మండపేట నియోజక వర్గ శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వర రావు తన అధికారం ను ఉపయోగించి, పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని ఎంపీపీ శాకా శ్రీనివాస్, జడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, మాజీ ఎంపీపీ మేడిశెట్టి సత్య వేణి దుర్గారావు లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆరోపించారు. మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో గల ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ,జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ లు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 11వ, తేదీ న జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వ సమావేశంలో ఎక్స్అఫిసియా సభ్యుని హోదాలో పాల్గొన్న ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ మాట్లాడుతూ... మండలానికి ప్రత్యేక నిధులు తానే మంజూరు చేయించానని తాను సూచించిన గ్రామాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తూ తీర్మానం ఇవ్వాలని కోరడం ఎంత వరకూ సమంజసంఅని వారు ప్రశ్నించారు .మండలం పరిధిలో గల 19 గ్రామాలకు సమంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపునకు మెజార్టీ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి లు తీర్మానాన్ని ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ బుట్ట దాఖలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెజార్టీ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసిల తీర్మానానికి విలువ లేని ఎంపీపీ సమావేశాన్ని తాము బహిస్కరించామని వారు తెలిపారు.అలాగే ఎంపీపీ సర్వ సభ్య సమావేశానికి ప్రోటోకాల్ ప్రకారం హాజరైన ఎంపిటిసి సభ్యులకు కుర్చీలు లేకుండా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆక్రమించారని ఎంపీపీ శాకా శ్రీనివాస్, జడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, మాజీ ఎంపీపీ సత్యవేణి లు విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో విప్ పలివెల మధు,ఎంపీటీసీలు యర్రంశెట్టి నాగేశ్వర రావు, ఉమ్మిడిశెట్టి వీర వేణి, మండల వైసీపీ అధ్యక్షుడు గూటం సత్య నారాయణ, ఆర్ బి కె మాజీ కన్వీనర్ పుట్టా కృష్ణ బాబు, నక్క సింహాచలం,పిప్పర సంపత్ రావు,కోరుమిల్లి మాజీ సర్పంచ్ సలాది వీర బాబు, పేరాబత్తుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని ఆహారం.. గోగ్గోలు పెడుతున్న విద్యార్థినులు

- శ్రీ వెంకటేశ్వరా నర్సింగ్ విద్యార్థినీ లకు తప్పని భోజనం ఇక్కట్లు
- జిల్లాలో ప్రతీ హాస్టల్ లో ను ఇదే తంతు...
- నాణ్యమైన ఆహారం పెడుతున్నామని చెబుతున్న మంత్రి
- క్షేత్ర స్థాయిలో విద్యార్థులు ఇక్కట్లు ప్రభుత్వానికి పట్టవా
- తనిఖీలు చేయాల్సిన అధికారులు
- ప్రభుత్వం నుంచి 10వేలు మాత్రమే వస్తుందని, సర్దుకోవాలని చెప్తున్న యాజమాన్యం





చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఆహార అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని చాలా సందర్భాల్లో మంత్రులు ప్రగల్బాలు పలుకుతుంటారు. అధికారులు రాజకీయ నాయకుల వచ్చినప్పుడు మాత్రం ఒకరోజు మాత్రం కడుపునిండా తింటున్న విద్యార్థినిలు ప్రతి రోజే అదే ఆహారాన్ని తింటున్నారా లేదా అనేది మాత్రం పరిశీలించడం మానేశారు. ఒక్కసారి క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిస్థితులను చూస్తే అసాధారణ పరిస్థితులు కనబడుతున్నాయి.

కాకినాడ జిల్లాలో శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హాస్టల్లో నాసిరకం భోజనం పెడుతున్నారంటూ విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటూ నాణ్యత లేని భోజనం పెడుతున్నారంటూ, సగం ఉడకబెట్టిన, రుచి లేని పోషక విలువలు తక్కువగా ఉండే ఆహారం పెడుతున్నారంటూ విద్యార్థినీలు మండిపడుతున్నా పట్టించుకునే వారు లేరని,ఆహారం నాణ్యత లేకపోవడంతో పాటు, అపరిశుభ్రంగా ఉండడంతో అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని తెలిపారు. దీంతో చదువుపై దృష్టి పెట్టలేక పోతున్నామని వాపోయారు. ఇదే హాస్టల్లో సుమారు 400 మంది విద్యార్థినిలు నర్సింలు వివిధ కోర్సుల్లో చదువునభ్యసిస్తున్నారు. ఇందులో కొంతమంది విద్యార్థినిలకు ప్రభుత్వం నుంచి స్కాలర్షిప్లు, అలాగే సంవత్సరానికి భోజనం కోసం రూ. 10వేలు అందిస్తుంది. వారం లో ఒక్క రోజు చికెన్, ఒక్క రోజు గుడ్డు, మిగిలిన రోజుల్లో కూరగాయలు పెసుతున్నారని, అయితే ప్రతీ రోజు బియ్యం జావ అవుతుందని, కడుపు నిండా తినలేకపోతున్నాని విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీజుల విష్యం లో కఠినం గా వ్యవహారించె యాజమాన్యం కడుపు నిండా అన్నం పెట్టడం లో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో చెప్పాలని విద్యార్థినిలు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విష్యాలు ఏజామాన్యం అడగ్గా, ప్రభుత్వం ఇచ్చే రూ. 10వేలు సాయిపోతాయా అని ఎదురు ప్రశ్న వేశారు. అందరికి మనం పెడుతున్న భోజనం నచ్చకపోవచ్చుని కాని సర్దుకోవాలి గాని ఇలా పిర్యాదు చెయడం ఏంటని ప్రశించారు.

**వెంటాడుతున్న నిర్లక్ష్యం....**

జిల్లా వ్యాప్తంగా సుమారు 21 పైగా నరసింహ హాస్టల్స్ ఉన్నాయి. అయితే వీటి పర్యవేక్షణ పూర్తిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఉంటాయి. ప్రతిరోజు వీటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత ఆరోగ్య శాఖలోని కొంతమంది సిబ్బంది నియమించే ప్రతి హాస్టల్లోనూ సరైన వసతులు ఉన్నాయా లేదా అనేది నిశితంగా పరిశీలించాలి. అయితే ప్రస్తుతం ఇవేమీ జరుగుతున్నట్లు కనిపించడం లేదు. గతంలో కాకినాడలోనే ఒక ప్రధాన నర్సింగ్ హాస్టల్లో తమ సమస్యలను పట్టించుకోవడం లేదంటూ పదేపదే వినతి పత్రాలు సమర్పించిన గాని పట్టించుకోకపోవడంతో, ఏకంగా రోడ్డుపైన బయట నుంచి జిల్లా కలెక్టర్ దిగి వచ్చేవరకు వెనకాడ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు తమ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు బలైపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్కన ప్రభుత్వ నాణ్యమైన భోజన వసతులు కల్పిస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న గానీ క్షేత్రస్థాయిలో విద్యార్థినుల సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు కనిపించడం లేదు. తనికెలో చేపట్టాల్సిన అధికారుల ఇప్పటికి కూడా ఒకసారి ఆశాస్త్రవైపు కన్నీటి చూడకపోవడంతో మరో పక్కన విద్యార్థులు చదవలేక, వాటి ఇంటికెళ్లి తమ సమస్యలను చెప్పుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 400 మందికి పైగా ఉన్న ఒక్క హాస్టల్లోనే సమస్య విధంగా ఉంటే ప్రతి హాస్టల్లోను అధికారులు తనికెలు చేపడితే సమస్యలు బయటపడతాయని, అధికారులు తమ అలసత్వాన్ని వీడి విద్యార్థుల భవిష్యత్తుపై దృశ్య సాధిస్తే బాగుంటుందని కోరుతున్నారు.

## తణుకులో ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు



**తణుకు (మనసులో మాట) నవంబర్ 14..** నవంబర్ 14 నవభారత నిర్మాణానికి భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విశేష కృషి చేసారని ప్రముఖ సామాజిక వేత్త డి.వి.వి.ఎస్. వర్మ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక పురుషుల శాఖా గ్రంథాలయంలో జరిగిన యాభై ఎనిమిదవ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సభా కార్యక్రమానికి ముందు ప్రముఖ ఆడిటర్ జొన్నలగడ్డ సూర్య సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వేంకట రమణయ్య విగ్రహ దాత అయిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి, అయ్యంకి వేంకట రమణయ్య విగ్రహానికి పూలమాల అలంకరించి పుష్పాంజలి ఘటించారు.సభకు తొలుత గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి, న్యాయవాది కౌరు వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. సభకు గంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీమతి వావిలాల సరళాదేవి అధ్యక్షత వహించారు.ప్రసంగాలకు ముందుగా వావిలాల సరళాదేవి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సంకు మనోరమ ప్రభృతులు జ్యోతి ప్రజ్వలన చేశారు. వేదికను అలంకరించిన పెద్దలు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.గ్రంథ పఠనం, గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి తణుకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూరంపూడి కామేష్ , ప్రముఖ ఆడిటర్ జొన్నలగడ్డ సూర్య సుబ్రహ్మణ్యం, టెలికాం రిటైర్డ్ జాయింట్ జనరల్ మేనేజర్ కొవ్వలి ఆంజనేయ శర్మ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ బెల్లంకొండ బుచ్చిబాబు, తారకాపురి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వావిలాల వీర వెంకట పవన్ కుమార్, గంధాలయాధికారి గుత్తికొండ కృష్ణారావు, వారి భార్య శ్రీమతి గుత్తికొండ స్రవంతి, రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, మానవత నాయకులు ఆలపాటి సుబ్బారావు, వాకర్స్ క్లబ్ నాయకులు కోడూరి ఆంజనేయులు, తణుకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కోశాధికారి అర్జి భాస్కర రావు, సినీ గేయ రచయిత్రి శ్రీమతి పప్పొప్పు విజయలక్ష్మి, రిటైర్డ్ ఉపాధ్యాయులు మహమ్మద్ స్వాలీహా, రిటైర్డ్ తెలుగు పండితులు వాడపల్లి విశ్వేశ్వరరావు, పెదపూడి శ్రీధర్, తెలుగు ఉపాధ్యాయులు వంగల వెంకట నారాయణాచార్యులు, యం.ఉమా జ్యోతి, కె.శ్యామల ప్రభృతులు, చదువరులు, స్థానిక ఓరియంటల్ పాఠశాల, లిటిల్ ప్యారడైజ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.సభ చివర వావిలాల సరళాదేవి, డి.వి.వి.ఎస్. వర్మకు ఒక మొక్కను బహూకరించి దుశ్శాలువాతోనూ, జొన్నలగడ్డ సూర్య సుబ్రహ్మణ్యం, కొవ్వలి ఆంజనేయ శర్మ లను దుశ్శాలువాలతోనూ సత్కరించారు.కౌరు వెంకటేశ్వర్లు వందన సమర్పణతో నాటి సభ ముగిసింది.





## కోటి సంతకాలతో ప్రభుత్వం కళ్ళు తెరవాలి

- పేద మధ్య తరగతి విద్యార్దులకు వైద్య విద్య దూరం - రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు సర్కార్
- గళమెత్తిన వైసీపీనేతలు - రచ్చబండలో ప్రవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 14..** పీపీపీ పద్ధతిన ప్రవేటీకరణకు ప్రభుత్వ మెడికల్ కళాశాలను తనవారికి దారా దత్తం చేస్తు చంద్రబాబు సర్కార్ చేస్తున్న దుర్మార్గపు చర్యలను వైఎస్ఆర్ సీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రామచంద్రపురం నియోజకవర్గంలోని కె.గంగవరం మండలం దంగేరులో నియోకవర్గ కో ఆర్డినేటర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పిల్లి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, మాజీ ఎంపీ చింతా అనురాధ, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు చింతలపాటి శ్రీనివాసరాజు, పార్టీ రైతు విభాగం ఉపాధ్యక్షులు కొవ్వూరి త్రిన్యాద్‌రెడ్డి తదితరులు ముఖ్యతిథిలుగా హాజరయ్యారు. పార్టీ మండల కన్వీనర్ పెట్టా శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈ సందర్బంగా ఎంపీ బోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేటీకణ చేయటం దారుణమన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో వైద్య విద్యతో పాటుగా, వెయ్యి పడకల ఆసుపత్రి ద్వారాప్రజలకు పూర్తిగా ఉచిత వైద్యం అందుతుందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం పీపీపీ పద్ధతి పేరుతో ప్రవేటీకరణ చేయటం ద్వారా పేదలకు ఉచిత వైద్యం కూడా దూరమతుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను ఇప్పటికైనా గమనించి ప్రవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సూచించారు. ముఖ్యతిధిగా పాల్గొన్న జగ్గిరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. సామాన్య ప్రజానీకం తమ పిల్లల భవిష్యత్ కోసం రాబోయే రోజుల్లో వైద్య విద్య అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వ నిర్ణయాలన్ని మార్చుకోవాలని కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ కళాశాలలను ప్రవేటీకరణ పేరుతో చంద్రబాబు తన బినామీ దారులకు అమ్మేసుకునే తప్పుడు ఆలోచనను విరమించుకోవాలన్నారు. మాజీ ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేయాలనే ఆలోచనతో ప్రజల్లో ఇప్పటికే తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందన్నారు. రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపీపీలు అంబటి భవానీ, మాతా ముర ళీ, నియోజకవర్గపార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు యల్లమిల్లి సతీష్‌కుమారి, తదితరులు మాట్లాడారు. తొలుత వేదికప్రై ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ముఖ్యతిథిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు రావిటి సత్యకృష్ణ, చోడే గోవిందరాజు, గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలోని పార్టీ మండల పట్టణ కన్వీనర్‌లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రైతులకు ఆర్థిక సాయం ఇవ్వరేంటి?

**వైసీపీ నేతల విమర్శ.**

**కపిలేశ్వరపురం (మనసులో మాట) నవంబర్ 14..** గత నెల అక్టోబర్ 28వ తేదీన సంభవించిన మంథా తుఫాన్ కు వరి చేలు నేల కొరిగి నష్ట పోయిన రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని ఆర్ బి కె మాజీ కన్వీనర్ పుట్టా కృష్ణ బాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో గల ఎంపీపీ కార్యాలయంలో పుట్టా కృష్ణ బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గత వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రభుత్వమే వ్యవసాయ బీమా ప్రీమియం చెల్లించిందని కృష్ణ బాబు పేర్కొన్నారు. నేడు ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం లో ఆ పరిస్థితి లేదని విమర్శించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తన పాలనలో తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు నష్టం జరిగిన వెంటనే పెట్టుబడి సాయం గా రైతుల ఖాతాలో సొమ్ములు జమ చెయ్యడం జరిగిందని కృష్ణ బాబు కొనియాడారు. నేడు ఎన్ డి ఎ కూటమి పాలనలో ఇంత వరకూ ఏ ఒక్క ఎకరాకు పరిహారం అందించలేదని విమర్శించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో మండల వైసీపీ అధ్యక్షుడు గూటం సత్య నారాయణ,ఎంపీపీ శాకా శ్రీనివాస్ జడ్పీటీసీ పుట్టపూడి అబ్బు ,మాజీ ఎంపీపీ సత్యవేణి, నక్క సింహాచలం, పిప్పర సంపత్ రావు,సలాది వీర బాబు, పేరాబత్తుల రామకృష్ణ, ఎంపిటిసి లు పి.మధు,యర్రంశెట్టి నాగేశ్వర రావు, ఉమ్మిడిశెట్టి వీర వేణి, తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 14:** రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరకూరి సాయిరాం జన్మదిన వేడుకలు శుక్రవారం అమలాపురంలో ఆయన ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దూర ప్రాంతాల నుండి బడికి వెళుతున్న నిరుపేద విద్యార్థినీలు కుమ్మరి దుర్గ భవానీ, కుసుమ దుర్గాదేవి, మహాలక్ష్మి ,ఆరిజ్యోతి లకు సాయిరామ్ చేతులు మీదుగా కొత్త సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే రోడ్డు ప్రక్కన కొబ్బరి బొండాలు పండ్లు అమ్ముకునే చిరు వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు.అమలాపురం ఏరియాసుపత్రిలో రోగులకు పాలు పండ్లు భోజన వసతి ఏర్పాటు చేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సాయిరాం కు పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నరేంద్ర పట్నం లో బోనాల పండగ

- కార్తీక మాసం సందర్భంగా కనక దుర్గ అమ్మవారికి బోనాలు
- అధిక సంఖ్యలో బోనాలు ఎత్తుకున్న మహిళలు
- కనుల పండగగా జరిగిన బోనాల ఉత్సవం



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 14..** కార్తీక మాసం పురస్కరించుకుని కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం, నరేంద్ర పట్నం గ్రామంలో కనకదుర్గ అమ్మవారికి బోనాలు సమర్పించారు. గత 50 సంవత్సరముల నుండి ఈ గ్రామంలో కార్తీక మాసంలో స్వర్గీయ పైడి కొండల ఉదయ భాస్కర మోహనరావు ధైర్యలక్ష్మీ దంపతుల ఆశీస్సులతో, గ్రామ పెద్దల సహాయ సహకారాలతో, వేణుగోపాలకృష్ణ అన్నపూర్ణ అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని భక్తులు తెలియజేశారు. అధిక సంఖ్యలో మహిళలు రోజంతా ఉపవాసం ఉండి, అమ్మవారి బోనాలు తలపై ఎత్తుకుని గ్రామం అంతా తిరిగి కనకదుర్గ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ గ్రామములో అమ్మవారికి బోనాలు సమర్పించడం వలన పిల్లలు లేని వారికి పిల్లలు పుడతారని, వివాహం కాని వారికి వివాహం అవుతుందని, సమస్యలు ఉన్నవారికి సమస్యలు తీరుతాయని, చెడు అలవాట్లలో ఉన్నవారు మంచి మార్గంలోనికి మారుతారని, గ్రామంలోని దుష్ట శక్తులు ప్రవేశించకుండా ఉంటాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ఈ బోనాల పండగ అంగరంగ వైభవంగా ఈ నరేంద్ర పట్నం గ్రామంలో జరుగుతుంది.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు రోజంతా ఉపవాసంతో బోనాలు ఎత్తుకుని కనకదుర్గ అమ్మవారికి సమర్పించారు. నరేంద్ర పట్నం గ్రామ ప్రజలంతా పాల్గొని కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.నరేంద్ర పట్నంలోని మహిళలే కాకుండా చుట్టుపక్క గ్రామాల్లో ఉన్న మహిళలు, ఈ గ్రామంలోని వారి బంధువులు ఈ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను కనుల పండగగా వైభవంగా నిర్వహించారు.

## ట్రాక్ మరమ్మతులు

**దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఎం. రమేష్**

**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 14..** కాకినాడ ఓల్డ్ పోర్ట్ స్టేషన్ న్యూ కాకినాడ పోర్ట్ స్టేషన్లు ( సూర్యనారాయణపురం ) మధ్య కే. ఎం 12/14/ 22-24 వద్ద ఉన్న మ్యాన్డ్ లెవల్ క్రాసింగ్ గేట్ నెం.12 లో 17 వ తేది ఉదయం 7 గంటల నుండి 26 వ తేది సాయంత్రం 7 గంటల వరకు ప్రధాన ట్రాక్ మరమ్మతులు చేపట్టాలని ప్రతిపాదించడం జరిగిందని సౌత్ సెంట్రల్ రైల్వే కాకినాడ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఎం.రమేష్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. అందువల్ల సూర్యనారాయణ పురం రోడ్డు ట్రాఫిక్‌ను మళ్లించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. నవంబర్ 7 వ తేది ఉదయం 7 గంటల నుండి 26 తేది న సాయంత్రం 7 గంటల వరకు ట్రాక్ మరమ్మతుల కారణంగా ఈ లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్ 12 రోడ్డు మూసి వేయబడుతుంది. ఇట్టి విషయాన్ని వాహనదారులు ప్రజలు గ్రహించి ప్రత్యామ్నాయ మార్గంలో ప్రయాణించాలని దక్షిణ మధ్య రైల్వే కాకినాడ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఏం. రమేష్ ఆ ప్రకటనలో కోరారు.



## ఆరోగ్యకరమైన జీవన విధానంతో మధుమేహం దూరం

**యానాం (మనసులో మాట), నవంబరు 14:** ఆరోగ్యకరమైన జీవన శైలి, మానసిక ఆరోగ్యం పై అవగాహనతో మెలగడం ద్వారా మధుమేహ వ్యాధికి దూరంగా ఉండవచ్చని జిప్మర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆసుపత్రిలో ప్రపంచ మధుమేహ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మధుమేహం అంటే ఏమిటి, వ్యాధి రాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, వస్తే మనం దానిని ఎలా నియంత్రణలో ఉంచుకోవాలి, మధుమేహానికి అనుబంధంగా వచ్చే రోగాలు ఏమిటి మొదలైన అంశాలపై వైద్య బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, డాక్టర్ వి. తేజస్వి, శుభశ్రీ , డాక్టర్ ప్రజూన్ , డాక్టర్ మాధురి, డాక్టర్ మహాలక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్ అపూర్వ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు



**పల్నాడు, నవంబర్ 14,(మనసులో మాట):** అమరావతి లోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించామని గ్రంథాలయ అధికారి వెంకాయమ్మ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాథమిక పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరుగైన జీవనశైలి తో మధుమేహం నియంత్రించవచ్చు



**పల్నాడు, నవంబర్ 14,(మనసులో మాట):** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పెదకూరపాడు లోని జడ్పీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.సిహెచ్ఓ అనుపమ మాట్లాడుతూ మధుమోహన్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారించుకోవాలంటే ఆహారపు అలవాట్లు మార్చుకోవడం అత్యంత ముఖ్యమన్నారు.వ్యాయామం, ధ్యానం,యోగా వంటి సాధనాలు చేస్తూ మెరుగైన జీవనశైలి పాటిస్తే మధు మొహాన్ని నియంత్రించవచ్చని అన్నారు. హెచ్ఎం రమణ ఆశా కార్యకర్తలు సుఫియా,పరిశుద్ధ,పాల్గొన్నారు.

## భాష్యంలో బాలల దినోత్సవం



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 14..** జగ్గంపేట రావులమ్మ నగర్ భాష్యం పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల దినోత్సవం నిర్వహించుకుంటామన్నారు. నెహ్రూ కు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవాన్ని జరుపుకుంటామన్నారు.పిల్లలు నెహ్రూను చాచా అనే ప్రేమగా పిలిచేవారన్నారు.అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో, నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లం, ఎస్ యానం గ్రామాల్లో సముద్రపు నాచు తయారీ పైలట్ ప్రాజెక్టు



**అమలాపురం (మనసులోమాట) నవంబరు 14:** ఈ నెల 21వ తేదీ ప్రపంచ మత్స్యకార దినోత్సవా న్ని పురస్కరిం చుకుని జిల్లాలో సము ద్రపు నాచు తయారీ పైలెట్ ప్రాజెక్టుగా పల్లం ,ఎస్ యానాం గ్రామా లలో ప్రారంభించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా గ్రీన్ క్లైమేట్ ప్రాజెక్ట్ పై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర తీరం వెంబడి సముద్రపు నాచు తయారీ 16 మంది ద్వాక్రా మహిళలు, ఆర్న మెంట్ చేపల పెంపకానికై 21 మంది, పీతల పెంపకా నికై పది మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. లబ్ధిదారులు ఎంపిక పై ఆయన కమిటీ అనుమతితో ఆమోదముద్ర వేశారు.వీరికి యూనిట్ల ఏర్పాటుకై విత్తనం, మౌలిక వసతుల కల్పన సాంకేతిక సహకారం వంటి అంశాల తోపాటుగా వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం రాయితీలతో ప్రోత్సహించ డం జరుగుతుందన్నారు. అదేవిధంగా యూనిట్ల ఏర్పాటులో ద్వాక్రా రుణాలను అందించడం జరు గుతుందన్నారు. నాణ్య మైన విత్తనం అందించడం జరుగుతుందన్నారు. ప్రపంచం లోనే అత్యంత విలువైన ఆక్వా కల్చర్ పంటలలో ఒకటన్నారు. సముద్రపు తీర ప్రాంత మత్స్యకారులు ద్వాక్రా మహిళల జీవనో పాధికి ఎంతగానో ఉపయో గపడుతుందని, సము ద్రపు నాచు మౌలికమైన పంటగా అభివృద్ధి చెంది తీర ప్రాంత ప్రజలకు సంపా దకార మార్గాలను ఉపాధి అవకాశాలను కల్పిస్తుంద న్నారు. ఈ సందర్భంగా ఆయన యూనిట్ల ఏర్పా టుకు అవసరమైన సాంకేతి క పరిజ్ఞానం, మౌలిక వసతులు కల్పన, గ్రీన్ క్లైమేట్ ఫండ్ తరపున ఆర్థిక సహకారం రుణాల కల్పన రుణ పరిమితులు ఇన్సూలేషన్ వంటి అంశాలపై సమీక్షించి ఈ నెల 21 నాటికి రెండు యూనిట్లను సిద్ధం చేయా లని ఆదేశించారు. ఈ సాగు తీర ప్రాంత మత్స్యకారుల కు మహిళలకు ఆదాయం పెంచే మార్గంగా మారనున్నదన్నారు. సముద్రపు నాచు సంపద తీరప్రాంత జీవనానికి కొత్త దిశ అన్నా రు. సముద్రపు నాచు ఉత్ప త్తికి పుష్కలంగా డిమాండ్ ఉండి ఉపాధి అవకాశాలను అందించనున్నదని, అలాగే నికరదాయాన్ని అందిస్తుందన్నారు. ఈ సాగు ద్వారా వ్యవసాయ కార్మికుడు సగటు వేతనం కంటే 5 నుండి 6 రెట్లు ఎక్కువ అందిస్తుందన్నారు. సముద్రపు నాచు ఎగు మతులు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని పలు అధ్యయనాలు సూచిస్తు న్నాయన్నారు. వాణిజ్యప రంగా పండించిన సము ద్రపు నాచు ద్వారా ప్రతి ఏడాది సముద్రం నుండి పర్యావరణ పరంగా మిలియన్ టన్నుల కార్బన్ తొలగించబడుతుం దన్నారు. స్థిరమైన ఆదాయ వనరుగా సముద్ర జీవవైవి ధ్యానికి మద్దతునిస్తోంద న్నారు. మత్స్య సంపదతో పాటు తీరప్రాంత గ్రామీణా భివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ప్రస్తుతం ఆహార పదార్థాలు ఫార్మా కాస్మోటిక్ ఎరువులు పశుగ్రాసం బస్సు ధాన్యం చేపల మేత తయా రీలో ఈ నాచు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి, గ్రీన్ క్లైమేట్ ఫండ్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ శ్రీహర్ష, డి ఆర్ డి ఏ పి డి గాంధీ జిల్లా మత్స్య శాఖ ఏడి వర్ధన్ అటవీ శాఖ అధికారి ఎం వి ప్రసాద్ రావు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ జిల్లా వ్యవసాయ అధికారి వి బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ లో ఎన్ డి ఏ కూటమి విజయం పై సర్వత్రా హర్షం



**కాజులూరు (మనసులో మాట) నవంబరు 14..** భాజపా సకల జనుల పార్టీ అని ప్రజలు కోరుకునేది భాజపా పార్టీని మాత్రమేనని జిల్లా భాజపా కార్యదర్శి సలాది వీరబాబు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కాజులూరు , కోలంక కుయ్యేరు అంద్రంగి జగన్నాథగిరి గ్రామాల్లో మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన బిజెపి విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా భాజపా కార్యదర్శి సదాతి వీరబాబు మాట్లాడుతూ బీహార్ లో ఎం డి ఏ విజయాన్ని పురస్కరించుకొని పలువురికి స్వీట్లు పంచిపెట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కాంగ్రెస్ మరియు ఇతర పార్టీలు భాజపాని మతతత్వ పార్టీ అని ఇప్పటి వరకు మీడియా సంస్థలు ద్వారా తప్పుడు ప్రచారం చేశారని, అయితే బీహార్ ప్రజలు మాత్రం బిజెపి మతతత్వ పార్టీ కాదని సకల జనుల పార్టీ అని గుర్తించి విజయదుంధిభి మోగించారన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లిం, ముస్లిం అంటే కాంగ్రెస్ పార్టీని తమ పార్టీది మతతత్వ పార్టీగా ఆయన చెప్పడం బీహార్ ప్రజలను ఆశ్చర్యాన్ని కలిగించిం దన్నారు. దేశమంతా ప్రస్తుతం భాజపా సకల జనుల పార్టీగా గుర్తించి భాజపా కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఉండేలా ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు బొండా వెంకన్న , జగన్నాథ్ గిరి ఎంపీటీసీ సభ్యురాలు కొప్పన లక్ష్మి , బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైడికొండల రామకృష్ణ , మండల భాజపా అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ ప్రధాన కార్యదర్శులు నిమ్మల రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ , అమ్మాజీ , కుయ్యేరు మదన గోపాల స్వామి ఆలయ అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీనివాసరావు పలువురు భాజపా అభిమానులు పాల్గొన్నారు.

### ఉప్పంగలలో ఘనంగా మహా రుద్రయాగ మహోత్సవాలు

# పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామివారికి విశేష పూజలు



**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 14:** చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఉప్పంగల శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో మహా రుద్రయాగ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా కొత్తలంక వాస్తవ్యులు తిరుమల తిరుపతి దేవస్థాన ప్రతివర్ష పండితులు బ్రహ్మశ్రీ బాదంపూడి ప్రసాద్ శర్మ బ్రహ్మత్వంలో శైవాగమ శాస్త్ర ప్రకారం ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వీటిలో భాగంగా ఎనిమదవరోజైన శుక్రవారం యాగశాలలో రుత్విక్కుల బృందం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు సామూహిక పూజలు చేసారు. విశ్రాంత ఉపాధ్యాయుడు, కళైమామణి అవార్డు గ్రహీత పూళ్ల రామలింగేశ్వర శర్మ(పిఆర్ఎల్ స్వామి) మాట్లాడుతూ స్వయంభువుగా వెలసిన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామివారిని రామలక్ష్మణులు సేవించినట్లు తెలిపారు. సీతను వెదుకునపుడు రామలక్ష్మణులు ఈ స్థలాన్ని సందర్శించినట్లు తెలిపారు. శూర్పణక ముక్కు చెవులు లక్ష్మణస్వామి ఖడ్గముతో ఈ ప్రదేశంలో ఖండించారని, ఆ ఖడ్గాన్ని స్వామివారి తటాకములో కడుగగా అప్పటినుండి చెరువునీరు ఎరుపురంగులో ఉండేదని, మాఘమాసంలో భక్తులు ఈ చెరువులో స్నానాదులు చేసి స్వామివారికి పూజలు నిర్వహించేవారని తెలిపారు. ప్రతీ శివాలయంలో నందీశ్వరుడు స్వామివారిని చూస్తూ ఉంటారని, అయితే ఈ ఆలయంలో మాత్రం నందీశ్వరుడు గ్రామం వైపు చూస్తూ ఉంటారని, తెలిపాడు. లోక కల్యాణార్థం నిర్వహించే ఈ మహా రుద్ర యాగమహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి పూజా కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కొండూరి సత్యన్నారాయణ మూర్తి, కొండూరి వీరభద్ర విశ్వేశ్వర పార్వతీశ్వరరావు (విస్సుబాబు), శివభక్తుడు తుపాకుల ప్రసాదరావు, సర్పంచ్ శాఖా శంకరుడు. నాయకులు వేగేశ్న భాస్కరరాజు, దవులూరి శ్రీరామ్మూర్తి, నల్లా శ్రీను, పైడికొండల లోవరాజు శాఖా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### బాలల దినోత్సవం సందర్భంగా

# ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి సమక్షంలో వేడుకలు



**ఏలేశ్వరం (మనసులో మాట) నవంబర్ 14..** బాలల దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి సమక్షంలో చిన్నారులతో సంబరాలు జరుపుకున్నారు. ప్రత్తిపాడు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏలేశ్వరలో అంగన్వాడీ పాఠశాలనందు బాల బాలికలకు నవంబర్14 బాలల దినోత్సవమని, భారతదేశ తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకుని బాలల దినోత్సవం జరుపుకుంటామని చిన్నారులకు తెలియపరిచారు. అనంతరం చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ ఛైర్స్,లెమన్ స్పూన్,పరుగు పందెం ఆటలు నిర్వహించారు. ఆటలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంగారత్నం, సూర్య కుమారి అంగన్వాడి టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు

## బీహార్ లో ఎన్డీఏ కూటమి విజయంతో

# కంబాల ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంబరాలు



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 14 :** బీహార్ శుక్రవారం వెలువడిన ఎన్నికల ఫలితల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడంతో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు జరిపిన సంబరాలు అంబరాన్ని తాకాయ్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఎన్డీఏ కూటమికి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని రాష్ట్ర ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ గురించి తప్పుగా మాట్లాడిన వారికి ఈ ఫలితాలు చెంపపెట్టు అన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాధారణ పొందిన పార్టీగా బీజేపీ పార్టీ నిలిచిందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని, బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన సీట్లే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత దేశాన్ని ముక్కలు గా విడదీసి పరిపాలించాలని ప్రయత్నాలు చేస్తుందని, ఆరోపించారు. బీహార్ లో ఎన్డీఏ కూటమి భారీ విజయాన్ని ప్రతి ఒక్కరూ సెలబ్రేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎండీ లే అవుట్ నుంచి దేవి చౌక్ మీదగా ప్రధాన సెంటర్లోని ఉన్న బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్పులుతో కేక్ కటింగ్ నిర్వహించి, వాహనదారులు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, అచ్చరావు, నాగ రమేష్, మణికంఠ, వీరాంజనేయులు, నరసింహమూర్తి, కన్నారావు, శ్రీను, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



## చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి

**కాకినాడ(మనసులో మాట ), నవంబరు 14:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు కూటమి మేనిఫెస్టో హామీ మేరకు పునరుద్ధరించాలని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో నవంబర్ 20వ తేదీన కాకినాడ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయినా మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నేటికీ ప్రారంభించలేదని విమర్శించారు. హైదరాబాదు తిరగడానికి డిప్యూటీ సీఎం సార్ పవన్ కళ్యాణ్ గారికి 140 రోజులు, విద్యాశాఖ మంత్రి లోకేష్ గారికి 85 రోజులు ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి 45 రోజులు తమ సొంత పనులకోసం కేటాయించిన దాంట్లో ఒక్కరోజు కూడా కార్మికుని గురించి ఆలోచించడానికి సమయం దొరకలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 25 లక్షల కుటుంబాలు నిర్మాణరంగంపై ఆధారపడి జీవిస్తున్నాయని, కార్మికుల దాచుకున్న సొమ్ము సంక్షేమబోర్డులో మూడు వేల కోట్లు బ్యాంకులలో మొలుగుతున్నాయని, కానీ ప్రమాదవశాత్తు చనిపోయిన, అంగవైకల్యం సంభవించిన కార్మికుడికి సహాయం చేయడానికి కూటమి ప్రభుత్వానికి చేతులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, అందుకు ఆటంకంగా ఉన్న 1214 మెమో సర్కులర్ ని రద్దుచేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నవంబర్ 20వ తేదీన అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు ధర్నాలను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఆకుల సత్యనారాయణ, పప్పుల వీరబాబు, జీవ, నందేశ్వరరావు, కార్పెంటర్ వీరబాబు, సత్యనారాయణ, కరణం విశ్వనాథం, ఉత్తరకంచి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ వ్యాధి వ్యాప్తిని అరికట్టాలి - దుర్గారావు దొర



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 14..** ప్రజలందరికీ డయా బెటిస్ నివారణ మరియు నిర్వహణలో నూతన మార్గాలను వైద్య సిబ్బంది తెలియజేస్తూ షుగర్ వ్యాధి వ్యాప్తిని ,అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర పిలుపునిచ్చారు. శుక్రవారం ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల నందు ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం వైద్య సిబ్బంది తో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి సంవత్సరం నవంబరు 14 న ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం నిర్వహించడం ఆనవా యితీగా వస్తుందన్నారు . 2025 సంవత్స రానికి ఈ దినోత్సవ థీమ్ డయాబె టిస్ అండ్ వెల్-బీయింగ్ గా నిర్వహించామన్నారు. ముఖ్యంగా పని ప్రదేశాల్లో ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడం, మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టడం, డయాబెటిస్ ఉన్న వారికి సమగ్ర, సమానమైన, నాణ్యత స్థాయిలో వైద్యం అందించడం పై వైద్య సిబ్బం ది దృష్టి పెట్టాలన్నారు .ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా వివిధ దేశాలు, ప్రాంతాలు డయాబెటిస్ పరిణామాలు, ప్రమాద కారకాలు, ఆరోగ్య కరమైన జీవనశైలి ఎంపి కలు, సకాలంలో వైద్య పరీక్షల ప్రాముఖ్యతపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వర్క్ షాప్ లు, సదస్సులు, వెబ్ నార్లు నిర్వహించడం జరిగిందన్నారు, వీటితోపాటుగా మధుమేహంతో బాధపడు తున్నవారికి వారి బరువు నియంత్రణ, రోజు వారి వ్యాయామం, మందుల సమయపాలన పాటించడం ముఖ్యమైనవన్నారు. 5-10% బరువు తగ్గడం కూడా డయాబెటిస్ నియం త్రణలో గణనీయమైన మార్పులు తీసుకొస్తుంద న్నారు.ప్రధానంగా డయా బెటిస్ ప్రమాద కారకాలు, నివారణ, నిర్వహణపై అవగాహన కల్పించామ న్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలిని మెరుగుపరి చేందుకు సూచనలు ఇవ్వడం జరిగిందని డిఎంఅండ్ హెచ్ ఓ తెలిపారు. సమగ్ర వైద్య సేవలకు ప్రాప్యతను పెంపొందిం చడం జరిగిందన్నారు. మానసిక ఆరోగ్యం స్వీయ శ్రేయస్సు, ఆహారం, వ్యాయామం వంటి అంశాలపై ప్రజలు కూడా సమగ్ర అవగాహన పెంపొం దించుకోవాలన్నారు ప్రభుత్వ, ఆరోగ్య సంస్థలు, స్థానిక కమ్యూనిటీలు చురుకుగా ఈ యొక్క దినోత్సవంలో భాగస్వా మ్యులు అయ్యారన్నారు. సుమారు 200 మంది కి షుగర్ బిపి వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కె ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమలత, వైద్యులు వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు తది తరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- నేటి బాలలు,యువత పుస్తక పఠనం పై దృష్టి సారించాలి
- గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి



**కాజులూరు (మనసులో మాట) నవంబరు 14...** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక దేవాలయాలని మండల విద్యాశాఖ అధికారి 2 జాన్ కొనియాడారు. మండల కేంద్రమైన కాజులూరు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాల ఎదుట అది కే ప్రసాద్ అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా చదువులతల్లి సరస్వతీ దేవి, భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎంఈఓ 2 జాన్ మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు మొదలైన మహామహులు గ్రంథాలయ ఉద్యమానికి ఊపిరులూది సమాజంలో విద్యాభివృద్ధికి కృషి చేశారని వ్యాఖ్యానించారు. ప్రతీ సంవత్సరం తొలి ప్రధాని నెహ్రూ పుట్టినరోజు అయిన నవంబర్ 14 మొదలుకుని 20వ తేదీ వరకూ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించుకోవడం అనవాయితీ అన్నారు.తొలి ప్రధాని నెహ్రూకి చిన్నారులంటే అభిమానమని వ్యాఖ్యానించారు. గ్రంథాలయాలు చరిత్ర, సైన్స్, కాంపిటీటివ్ పుస్తకాలతో పాటు చందమామ,బాలమిత్ర వంటి అందరినీ అలరించే పుస్తకాలతో అలరారుతూ ఉంటాయన్నారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో భాగంగా పుస్తక పఠనం వెనుకబడిందని, పుస్తక పఠనంతో మేథాశక్తి పెరుగుతుందని బాలలు,యువత పుస్తక పఠనంపై దృష్టి సారించాలన్నారు. ఒకప్పుడు గ్రంథాలయాలు జ్ఞానార్జనకు కేంద్రాలుగా ఉండేవని, మరలా ఆ పరిస్థితులు తిరిగి రావలసిన అవసరం ఉందన్నారు. నాయకులందరూ ఈ గ్విద్యా,గ్రంథాలయ శాఖా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డిజిటల్ లైబ్రరీల అభివృద్ధి జరుగుతుందని, మన పరిధిలోని గ్రంథాలయాలను సైతం అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాళ్ళ కృష్ణారావు పంచాయతీ కార్యదర్శి కె ఈశ్వరి సహకార సంఘ అధ్యక్షులు వెంకటరమణ ఎన్ఆర్ఐ అన్యం శ్రీరామచంద్రమూర్తి భాజపా జిల్లా కార్యదర్శి సలాది వీరబాబు మండల భాజపా అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ స్థానిక నాయకులు సలాది నానాజీ చోడిశెట్టి శ్రీనివాస్ పలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## ఘనంగా నెహ్రూ జయంతి

**కపిలేశ్వరపురం (మనసులో మాట) నవంబర్ 14..** భారత దేశ తొలి ప్రధాని దివంగత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని జాతీయ బలాల దినోత్సవం గా జరుపుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న 58వ, గ్రంథాలయ వారోత్సవాలు మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో గల గ్రంథాలయ భవనంలో ఘనంగా శుక్రవారం నుండీ నుండి ప్రారంభం అయ్యాయి. ఈ వారోత్సత్సవాలను గ్రామ సర్పంచ్ సాక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గా అయన మాట్లాడారు. విద్యార్థులు పుస్తక పఠనం అలవార్చుకోవాలన్నారు. ఈ నెల 20వ తేదీ వరకూ నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలు లో విద్యార్దులు చే కవితలు, వ్యాసరచన, ప్రసంగాలు, క్విజ్ వంటి పలు సృజనాత్మకత అంశాలు పై పోటీలు నిర్వహిస్తామని లైబ్రేరియన్ దానేటి శివకుమారి తెలిపారు. ఈ పోటీలు లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దులకుబహుమతులు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా శివకుమారి గ్రంథాలయాలు ప్రాముఖ్యత గూర్చి విద్యార్దులకు వివరించారు. నేటి యువత స్మార్ట్ ఫోన్ లకు బానిసలై అనేక శారీరక, మానసిక రుగ్మతలకు గురవుతున్నారని ఆవేదన చెందారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లను పక్కనపెట్టి ప్రాథమిక విద్యదశ నుండి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకుని తద్వారా పోటీ పరీక్షలు లో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్దులకు సూచించారు. ఎందరో మహానుభావులు గ్రంథాలయాలు కు వెళ్ళి, పుస్తకాలు చదివి ఉన్నత ఉద్యోగాలు అలంకరించారని వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ భానోజీ, ఇంచార్జి మాజీ ఎంపీపీ నెక్కంటి శ్రీ రాంజీ,చిట్టూరి సత్యనారాయణ, హెచ్ఎం వంగా శ్రీనివాస్, నాగేంద్ర ప్రసాద్ బీజేపీ మండల అధ్యక్షుడు నామాల శ్రీనివాస్ గ్రామ పెద్దలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సాహితికి ఎమ్మెల్యే దాట్ల అభినందనలు



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 14:** ఇటీవల విజయవాడలో జరిగిన రెజ్లింగ్ టోర్నమెంట్ అండర్- 14 బాలికల ఫ్రీ స్టైల్ 54 కేజీల విభాగంలో ముమ్మిడివరం గురుకుల పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని వి.బి.ఎస్.ఎన్ సాహితి బంగారు పతకం గెలుచుకొని ఉత్తరప్రదేశ్ లో జరిగే జాతీయ పోటీలకు అర్హత సాధించింది. ఆమెను ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో అభినందించారు.

## భవన నిర్మాణ కార్మికుల ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

### పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 14.** గండేపల్లి: భవన నిర్మాణ కార్మికులు సమావేశం స్థానిక గండేపల్లి భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో శుక్రవారం జరిగింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని నవంబర్ 20న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగాఎ.పి బిల్లింగ్ %డ%అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని, సంక్షేమ బోర్డు పథకాలు నిలుపుదల చేస్తూ 1214 మెమోని తీసుకొచ్చి భవన కార్మికులకు తీరని అన్యాయం చేశారని ఈ సందర్భంగా అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని ప్రభుత్వం వచ్చి సంవత్సరం ఆరు నెలలు పూర్తవుతున్న సంక్షేమ బోర్డు పథకాలు ఊసే లేదని, పలుసార్లు మంత్రులను కలిసిన ఎటువంటి స్పందన లేదని ఈ సందర్భంగా అన్నారు తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పెండింగ్ క్లైములు విడుదల చేసి, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని అలాగే భవన నిర్మాణ కార్మిక కార్మికులు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని,ఇళ్ళు కట్టుకొనే లబ్ధిదారులకు లోన్లు విడుదల చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ జరిగే రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద ధర్నా కు జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యుడు వై.శ్రీనివాస్ రెడ్డి,ఎన్.మహేష్, వై.శ్రీను, పి.తాతారావు, కె.స్వామి, ఎన్.ధర్మయ్య, డి.అప్పారావు, కె.ప్రసాద్, కె.అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

# నన్నయలో నూతన భవనాలను పరిశీలన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న భవనాలను వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, సీఎంఓ కార్యాలయం ప్రతినిధులు ఇక్బల్, రంగాచౌదరి పరిశీలించారు. శుక్రవారం యూనివర్సిటీలో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ని మర్యాదపూర్వకంగా కలిసి విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను చర్చించారు. తరువాత నూతనంగా నిర్మించిన యూనివర్సిటీ కాలేజ్ ఇంజనీరింగ్ భవనం, ఎగ్జామినేషన్స్ భవనం, స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనాలను పరిశీలించారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ ప్రసన్నశ్రీ తెలియజేస్తూ యూనివర్సిటీ నిధులతో నిర్మించిన మూడు భవనాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. రూ. 20.05 కోట్లుతో యూనివర్సిటీ కాలేజ్ ఇంజనీరింగ్ భవనం, రూ. 8.25 కోట్లుతో ఎగ్జామినేషన్స్ భవనం, రూ.5.5 కోట్లతో స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనం, రూ.11.10 కోట్లతో బాయ్స్ హాస్టల్ భవనాన్ని నిర్మించామని చెప్పారు. విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ భవనాలను ప్రారంభించడానికి ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, విశ్వ విద్యాలయ అధికారులు, యూనివర్సిటీ ఇంజనీర్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలే విజ్ఞాన భాండాగారాలు - ఆధునిక దేవాలయాలు

### పుస్తక పఠనంపై బాలలు, యువత దృష్టి సారించాలి- గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 14..** గ్రంథాలయ వారోత్సవాలలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చదువుల తల్లి సరస్వతీ దేవి, భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయాలను విజ్ఞాన భాండాగారాలు, ఆధునిక దేవాలయాలు అని పేర్కొన్నారు. అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి మహామహులు గ్రంథాలయ ఉద్యమానికి ఊపిరిలా పనిచేసి సమాజ విద్యాభివృద్ధికి అపార సేవలు చేశారని గుర్తుచేశారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం సంప్రదాయమని తెలిపారు. నెహ్రూకి చిన్నారులంటే అపారమైన అభిమానమని, డిజిటల్ యుగంలో పుస్తక పఠనం కొంత వెనుకబడినా, పుస్తకాలు మేధాశక్తి, ఆలోచనా సామర్థ్యాలను పెంపొందిస్తాయని, బాలలు యువత తప్పనిసరిగా పుస్తక పఠన అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు జ్ఞానార్జన కేంద్రాలుగా వెలిగాయో, ఆ రోజులు తిరిగి రావాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తపేట గ్రంథాలయ భవనం తన హయంలోనే నిర్మించబడిందని, అప్పుడు జి.ఎం.సి బాలయోగి, కోడెల, మెట్ల వంటి ప్రముఖ నాయకులు ప్రారంభోత్సవానికి విచ్చేసిన సంగతులను గుర్తుచేశారు. విద్యా,గ్రంథాలయ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ లైబ్రరీల అభివృద్ధి జరుగుతుందని, కొత్తపేట పరిధిలోని గ్రంథాలయాల అభివృద్ధికోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పాలూరి సత్యానందం, విల్లా మారుతీ, తమ్మన సాయి ప్రసాద్, యెలిశెట్టి ప్రభాకర్, వాసంశెట్టి సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమ దిశగా ఎన్జీవోస్ యూనిట్ చురుగ్గా పనిచేస్తుంది



**పల్నాడు, నవంబర్ 14,(మనసులో మాట):** ఉద్యోగుల సంక్షేమం సమస్యల పరిష్కార దిశగా ఎన్జీవోస్ యూనిట్ చురుగ్గా పనిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ ఎన్జీవోస్ అసోసియేషన్ క్రోసూరు యూనిట్ అధ్యక్షుడు ఆర్ పి జానీ బాషా తెలిపారు. క్రోసూరు ఎన్జీవోస్ యూనిట్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఆర్ పి జానీ బాషా అధ్యక్షుడిగా, పి మహేష్ బాబు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులైనా బి వెంకటేశ్వరరావు ఎస్ అంబేద్కర్ పర్యవే క్షణలో నిర్వహించిన ఈ ఎన్నికలలో తాలూకా పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు సంఘ ప్రతినిధులు పాల్గొని గెలిచిన వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మహేష్ బాబు మాట్లాడుతూ సభ్యులందరు సహకారంతో సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శ్యామ్ సుందర్, శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె నాగూర్ షరీఫ్, అడ్ హక్ చైర్మన్ ఎం రామకృష్ణ, నాగేశ్వరరావు, సత్తెనపల్లి తాలూకా అధ్యక్షుడు పి మణిరావు, ఆర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు, స్థానిక సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా తాటిపర్తి శ్రీవిద్య పాఠశాలలో బాలల దినోత్సవం

### నృత్యాలు, ఆటపాటలతో పిల్లలు సందడి



**గొల్లప్రోలు(మనసులో మాట) నవంబరు14:** గొల్లప్రోలు మండల పరిధి తాటిపర్తి గ్రామంలో శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని, ఆయన పిల్లల కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ సంబరాలు జరిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కోసం వివిధ ఆటపోటీలు, వినోద కార్యక్రమాలు నిర్వహించగా, పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దాసం రాంబాబు మాట్లాడుతూ.. పండిట్ జవహర్లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానమంత్రి మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన చేపట్టిన ఆర్థిక, సామాజిక సంస్కరణలు భారత అభివృద్ధికి బాటలపెట్టాయని చెప్పారు. పిల్లలను ఎంతో ప్రేమించినందున ప్రజలు ఆయన్ను చాచా నెహ్రూ అని ప్రేమతో పిలిచేవారని గుర్తుచేశారు. అదేవిధంగా పాఠశాలలో ప్రతి సంవత్సరం బాలల దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందని తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ బాలల అభివృద్ధికి పెద్దపీట వేశారని, వారి కోసం నాణ్యమైన విద్యావ్యవస్థను కల్పించేందుకు కృషి చేసారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్.జి.ఓ జగ్గంపేట యూనిట్ అధ్యక్షుడిగా పెట్టా ప్రభాకర్



**జగ్గంపేట(మనసులోమాట) నవంబరు 14..** కాకినాడ జిల్లా జగ్గంపేట యూనిట్ ఏపీ ఎన్.జి.ఓ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శుక్రవారం జగ్గంపేట లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు జగ్గంపేట యూనిట్ ఎన్నికలను ఎన్నికల అధికారి టీవీ సత్యనారాయణ, వి.క్రాంతి కుమార్, సరేలే చంద్రరావు పర్యవేక్షణ లో జరిగాయి. జగ్గంపేట, కిర్లంపూడి గండేపల్లి మండలాల ఉద్యోగులకు యూనిట్ నందు ఎన్నికలో జగ్గంపేట ఏపీ ఎన్.జి.ఓ అధ్యక్షుడుగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డబ్ల్యూ హెచ్.ఓ పెట్టా ప్రభాకర్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ అధ్యక్షులుగా ఏ.చల్లారావు,ఎల్ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సిహెచ్ పారా పాల్ కుమార్, కే రాజరత్నం, సెక్రటరీగా ఎం సునీల్ కుమార్,పి గణేష్ కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎస్ బాబ్జి, ఎన్ ఎస్ జి ప్రసన్న కృష్ణ, మహిళ జాయింట్ సెక్రటరీగా పి రోజా, కోశాధికారిగా సిహెచ్ వెంకటేశ్వర రావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏపీ ఎన్.జి.ఓ జిల్లా అధ్యక్షుడు జి.రామ్మోహన్ నాయుడు,జిల్లా కార్యదర్శి పాలపర్తి మూర్తి బాబు, జిల్లా సహాధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కెవిఎన్వి ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి ఏరు బండి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి టీ చార్లెస్ పాల్ తదితరులు సాలువాలు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# అగర్వాల్ కంటి ఆసుపత్రిలో బాలల దినోత్సవం




**కాకినాడ(మనసులో మాట), నవంబరు 14:** బాలల దినోత్సవం సందర్భంగా కాకినాడ డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి నందు బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రగతి స్కూల్ విద్యార్థులకు వినోదాత్మక కార్యక్రమాలు మరియు డ్రాయింగ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగాడాక్టర్ కె. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ పిల్లలకు కంటి సంరక్షణ పై అవగాహన మరియు కళ్ళజోడు ఉపయోగాలు కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. పిల్లలు మొబైల్ వినియోగం వలన కలిగే దుష్ప్రబావాలు గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ మొహమ్మద్ అజర్ డాక్టర్ మొహమ్మద్ అజీమా పాల్గొని విద్యార్థులకు కంటి సంరక్షణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించి విద్యార్థులకు పరిశోధనవిద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.



## సామాజిక సేవలో ఎన్నారై పేరెంట్స్ ముందంజ

### రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు వై డి రామారావు వెల్లడి

**కాకినాడ(మనసులో మాట), నవంబర్ 14..** తమ సభ్యులకు సేవలు అందించడంతో పాటు సామాజిక సేవలో కాకినాడ ఎన్నారై పేరెంట్స్ సంఘం ముందంజ వేస్తుందని ఈ సంఘంలో తాను కూడా సభ్యునిగా ఉండటం గర్వకారణం అని రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు వై డి రామారావు అన్నారు శుక్రవారం కాకినాడ రమణయ్య పేట శ్రావణి వృద్ధాశ్రమం ప్రాంగణంలో జరిగిన ఎన్నారై పేరెంట్స్ కార్తీక వన మహోత్సవములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా కాకినాడ రెడ్ క్రాస్ సొసైటీ తరపున నిర్మించే క్యాన్సర్ చికిత్స భవన నిర్మాణానికి సంఘం అధ్యక్షులు పాలడుగు సుబ్రహ్మణ్యం 10 లక్షల రూపాయలు సంఘ సభ్యులు ఎంఎస్ఎన్ కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ కాసిన వెంకటేశ్వరరావు 10 లక్షల రూపాయల చెక్కులను అందజేయగా వాటిని రామారావు స్వీకరించి వారిద్దరిని ఘనంగా సత్కరించారు ఇటువంటి దాతల సహకారం వల్లే కాకినాడ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్రములో ప్రథమ స్థానం దేశంలో విశిష్ట స్థానం పొందాయని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పాలడుగు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రస్తుతం తమ సంఘములో 550 మంది సభ్యులు ఉన్నారని సమాజ సేవలో తమ సంఘం తనవంతు పాత్రను పోషిస్తుందని అన్నారు ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ కోశాధికారి సివి రామనాదం మాట్లాడుతూ తమ సంఘ సభ్యుల ఆరోగ్యంతో పాటు సమాజానికి ఉపయోగపడాలన్నది సంఘ ప్రధాన లక్ష్యం అన్నారు గతంలో తుఫాను సందర్భంగా సహాయ కార్యదర్శిముఖ్యమంత్రి చంద్రబాబు సహాయ నిధికి నిధులు అందజేశామని సహాయ కార్యదర్శి ఎన్విపి శ్రీనివాసరావు చెప్పారు పెద్ద ఎత్తున జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను సంయుక్త కార్యదర్శి వేమూరి నరసింహారావు పర్యవేక్షించారు శ్రీమతి కృష్ణకుమారి సుచిత్ర శ్రీకృష్ణదేవరాయలు సూర్యనారాయణ మూర్తి మొదలగు వారు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందించారు కార్యక్రమం చివర్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

### డిసిసిబి బ్యాంక్ సౌజన్యంతో

## సహకారం ఆర్థిక అక్షరాస్యత గ్రామీణ అభివృద్ధి వ్యాసరచన పోటీలు



**అనపర్తి( మనసులో మాట) నవంబరు 14:** స్థానిక శ్రీ రామారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోపరేటివ్ ఇయర్ 2025 లో భాగంగా, అనపర్తి డి.సి.సి.బి.బ్యాంకు సౌజన్యంతో, సహకారం ఆర్థిక అక్షరాస్యత గ్రామీణ అభివృద్ధి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి 2 నల్లమిల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ, పిల్లలు ఇప్పటినుండి ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలని, బ్యాంకుల యొక్క పనితీరు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులగం వెంకటరెడ్డి మాట్లాడుతూ, భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జీవితవిశేషాలను, పిల్లలపట్ల ఆయనకు గల ప్రేమను, స్వాతంత్ర్య అనంతరం దేశ ఆర్థిక పరిస్థితులను ఆయన వివరించారు. బ్యాంక్ మేనేజర్ టి.వీరబాబు మాట్లాడుతూ, బ్యాంకుల రుణాల వల్ల కుటుంబ ఉన్నతి,గ్రామీణ అభివృద్ధి, బ్యాంకుల పనితీరు,వస్తు,గృహ,వ్యాపార రుణాల గురించి వివరించారు. అనంతరం వ్యాసరచనలో ఎన్ మంజూష, టీ. చిట్టి రత్నం, కే.కార్తీగా వరుసగా ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందుకున్నారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి డిసిసిబి బ్యాంకు వారి సౌజన్యంతో బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయబడ్డాయి. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్పపర్సన్ మల్లిడి పార్వతి, ప్రధానోపాధ్యాయులు పులగం వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 14..** గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి కె. అశోక్ కుమార్ తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్. డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి పాల్గొని ముందుగా శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు.. అక్షరాస్యత సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన ఘనత గ్రంథాలయాలదే.. గ్రంథాలయ ఉద్యమంలో అయ్యంకి చేసినటువంటి సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించడం జరిగింది. రిజిస్ట్రార్ డా. జి. సురేష్ మాట్లాడుతూ మేము చదువుకున్నప్పుడు లేని సదుపాయాలు ఇప్పటి విద్యార్థులుకు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. డీన్ డా. కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులకు 14, 15 తేదీన గ్రంథాలయ అవగాహనా కార్యక్రమం, 17వ తేదీన నింబస్ అవేర్నెస్ ప్రోగ్రాం, 18-19 తేదీల్లో బుక్ రివ్యూ, బుక్ హంట్, డ్రాయింగ్ పోటీలు మరియు 20న గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గ్రంథాలయ అధికారి కె. అశోక్ కుమార్ మాట్లాడుతూ పుస్తక పఠనం వలన కొత్త ఆలోచనలు పుట్టుకొస్తాయన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రం మరియు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, డా. కె. రవిశంకర్, డా. డి. సతీష్ కుమార్, ఎస్.టి.వి.ఎస్. కుమార్, విలాస్ చవాన్, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ డా. డి. కిశోర్, చీఫ్ లైబ్రేరియన్ కె.అశోక్ కుమార్, లైబ్రరీ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలి

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 14..** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజాదర్బార్ వ్యవస్థ నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు భారీగా హాజరై వినతులు, పిర్యాదులు అందజేశారు. ప్రజల సమస్యలను , ప్రతి వినతిని వ్యక్తిగతంగా స్వీకరించారు, సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్ వేదికను అందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మొత్తం 274 వినతులు స్వీకరించగా, వాటిలో పలు సమస్యలను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, కొప్పిశెట్టి ప్రసాద్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 13 :** గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో (కోరుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో) అంగన్వాడి కేంద్రం - 1 లో అంగన్వాడీ కార్యకర్త తాడేపల్లి బొజ్జమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఎక్కడికి బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జమ్మ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన ఈ వేడుక జరుపుకుంటారని, భారతదేశం మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నెహ్రూ బాలల పై అపారమైన ప్రేమ కలిగి ఉండే వారిని, ఆయనను చాచా నెహ్రూ అని కూడా పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కులు, విద్య, సంక్షేమం గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా కొవ్వాడ పాపయమ్మ, అంగన్వాడి విద్యార్థులు పాల్గొన్నారు


## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 14:** భారత దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నెహ్రూ ఎన్నో కొత్త సంస్కరణ లు తీసుకొని వొచ్చి భారత్ ఖ్యాతిని నలుదిశలు వ్యాపింప చేసారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీర ప్రసాద్ ధోనిపాటి ఆంజనేయులు, తటవర్తి నాగ రాజారావు, జి వి రామారావు,కాశి సిద్ధార్థ కుమార్, కాశి బాబు జగజ్జీవన్ రావు,ఎం టి ప్రసాద్,కాశి సింహాద్రి వారియా, గోనమండ వెంకటేశ్వర రావు, కె ఎల్ వి ప్రసాద్ రావు, అయినవిల్లి వలియా బాబా ఏం అలీ హాసన్, తిరుకోటి శాంతి సుధ,కోన అఖిలేష్ రెడ్డి, అనూష,రమ్య,పలివెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### బీహార్ లో బిజెపి కూటమి ఘన విజయం పై

## గోకవరంలో సంబరాలు



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 14 :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బిజెపి కూటమి బీహార్ చరిత్రలో కని విని ఎరుగని ఏకపక్షమైన అఖండ విజయం సాధించిందని బిజెపి నాయకులు మట్టా మంగరాజు, బత్తుల వెంకన్న బాబు, వెంకటరెడ్డి, కోన వెంకట సురేష్. ఇనకోటి బాపన్న దొర, ఉంగరాల ఆది విష్ణు తదితరులు పేర్కొన్నారు, బీహార్ అసెంబ్లీ ఎన్నికల విజయోత్సవాలను గోకవరం మెయిన్ రోడ్డు పక్కన ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో బిజెపి సీనియర్ నాయకులు, రైల్వే బోర్డు మెంబర్ బత్తుల వెంకన్న బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీహార్ స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీలు సమిష్టిగా సమన్వయంగా పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పైలా శ్రీనివాసరావు, చోడిశెట్టి గోపి, యాళ్ళ శేషు, పల్లెల బాబి, బిజెపి నాయకులు ముప్పిడి నాగేశ్వరరావు, మామిడి వీర వెంకట సత్యనారాయణ, కటకం బూరయ్య, ఏగి సాంబశివ, బాపిరాజు, త్రిమూర్తులు, సతీష్, వెంకటేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# మార్కండేయస్వామి దేవస్థానం అభివృద్ధికి చర్యలు

- త్వరలో 58 అడుగుల ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠాపన
- కూటమి ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుంది - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ఘనంగా శ్రీ ఉమా మార్కండేయ స్వామి దేవస్థానం చైర్మన్ గా మదన్ రాజ్ పురోహిత్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** మార్కండేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు ధర్మకర్తల మండలి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు. వాటికి నిధులు తెచ్చే బాధ్యత తనదని, భక్తులకు, పుష్కర యాత్రికులకు అవసరమైన సదుపయాలు కల్పించాల్సిన బాధ్యత దర్మకర్తల మండలిదని అన్నారు. శ్రీ ఉమా మార్కండేయ స్వామి దేవస్థానం చైర్మన్ గా మదన్ రాజ్ పురోహిత్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నేత వర్రే శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు చేసిన తప్పుల వల్ల ఈ గుడి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. రెండు మూడేళ్ళుగా గుడిలో ధ్వజస్తంభం లేదని, త్వరలో 58 అడుగుల ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠించనున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడ చూసినా నమో మంత్రం వినిపిస్తోందని, బీహరు ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం ఖాయమని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా మళ్ళీ కూటమిదే విజయమని, ప్రజలకు మంచి చేస్తూ 30 ఏళ్ళు అధికారంలో ఉంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శనపతి సత్తిబాబు, సురేష్, రూప్ సింగ్, నాగేశ్వరరావు, పుచ్చల లీలావతి, దీపిక, గౌతమి, పద్మావతి, ఎక్స్ అఫీషియో డైరెక్టర్ నీలకంఠశర్మ, టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి వైసీపీకి లేదు

### జనసేన నాయకుడు విన్నకోట సురేష్



**బాపట్ల మనసులో మాట**

బాపట్ల జిల్లా నంబర్ 14 రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మిధున రెడ్డికి లేదని జనసేన నాయకులు సురేష్ అన్నారు.. బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి. శేషాచల అటవీ ప్రాంతంలోని మంగళంపేట అటవీ భూముల్లో భారీ ఎత్తున కబ్జాలకు సంబంధించిన ఓ వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో స్పష్టంగా అడవిలో సుమారు రెండు లక్షల ఎర్రచందనం చెట్లకు పైనే ఆక్రమణకు గురైనట్లు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని, ఫారెస్ట్ లో విశాలాంధ్రమైన భవనం ఎలా నిర్మించాలని ఆ భవనానికి అనుమతులు ఉన్నాయని ప్రశ్నించారు.. పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఎక్స్ వేదికలో ఉప ముఖ్యమంత్రి పై విమర్శలు సెటైర్లు వేయటం వారి అవినీతిని కప్పపుచ్చుకోవడమేనని ఆయన ధ్వజమెత్తారు..ఫారెస్ట్ లో సుమారు 2000 సంవత్సరంలో 76.74 ఎకరాలను కొనుగోలు చేశామని మరే అన్నారు.. మీరు కొనుగోలు చేసిన భూమి ని రీ సర్వే చేస్తే 103 ఎకరాలు ఎలా వచ్చిందని పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని ప్రశ్నించారు. 33 ఎకరాల అటవీ భూమిని కబ్జా చేశారని ఆయన అన్నారు. ఫారెస్ట్ ల్యాండ్ ని ఏ చట్ట ప్రకారం మీరు కొనుగోలు చేశారు మిధన్ రెడ్డి అని ప్రశ్నించారు.. కబ్జా చేసిన స్థలంలోనే అక్రమ నిర్మాణాలు నిర్మించుకున్నారని ఆయన అన్నారు...ఈ భూములన్నీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి సంబంధించినవే కదా! అని ప్రశ్నించారు... పవన్ కళ్యాణ్ ధైర్యంతో ప్రజలకు నిజాన్ని తెలియజేశారని తెలిపారు.. నిజాలు మాట్లాడిన పవన్ కళ్యాణ్ పై విమర్శించడం సరికాదని తిరుపతి రావడానికి మీ కుటుంబం భయపడుతుందని ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎర్రచందనం దుంగలను ఇతర రాష్ట్రాలకు దేశాలకు తరలించిన ఘనత మీకే చెందుతుందని ఆయన తెలిపారు.... పవన్ కళ్యాణ్ నిజాయితీకి నిబద్ధతకు నిలువెత్తు రూపం ప్రజల కోసం నిజాయితీ గా పని చేస్తూ తన జీతాన్ని కూడా చిన్నారులకు ఖర్చు పెడుతున్నారని, ట్రైబల్ ఏరియా ను సందర్శించి వారికి కావలసిన సదుపాయాలను రోడ్లు ఆఖరికి చెప్పులు బెడ్ షీట్లు తినడానికి పదార్థాలు తన సొంత ఖర్చుతో పంపించిన వ్యక్తిని మీరు ఎక్స్ లో ట్రోల్ చేస్తే రాష్ట్ర ప్రజలు నమ్మడానికి ఎవరు సిద్ధంగా లేరని పైకి ఉమ్మేస్తే అది మీ మీదే పడుతుందని గుర్తు చేశారు.. మీరు చేసిన అవినీతి త్వరలోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బయటపెడతారని ఆయన గుర్తు చేశారు... నీతి నిజాయితీ నిలువెత్తు రూపం పవన్ కళ్యాణ్ అని అన్నారు.. మీరు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎంత అవినీతి అక్రమాలు చేశారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని ఆయన గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గట్టుపల్లి తులసి కుమారి, జనసేన నాయకులు పాల్గొన్నారు...

# ఔను... ఇది నిజమే!

- బ్యాంకుల్లో మనం వదిలేసిన డబ్బు కోట్ల లో ఉంది
- జిల్లాలో రూ. 82.66 కోట్లు వదిలేశారు
- పదేళ్ల కు పైబడి లావాదేవీలు జరపని ఖాతాల్లో సొమ్ము ఇది




**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 14:** చదుకునే రోజుల్లో బ్యాంకు ఖాతా తెరచి అందులో కొంత నగదు దాచుకుని మరచిపోయిన వారు కొందరైతే, వ్యాపార, వర్తక అవసరాలకు ఒకటికంటే ఎక్కువ ఖాతాలు ప్రారంభించి ఏదో ఒక ఖాతా నుండి లావాదేవీలు కొనసాగించే వారు మరికొందరు. ఇలా డా. బీ. ఆర్ అంబేద్కర్ జిల్లాలో సుమారుగా రూ. 82.66 కోట్లు రూపాయల నగదు గత 10 ఏళ్లుగా ఎటువంటి లావాదేవీలు జరుపకుండా నిస్తేజంగా ఉన్నాయని ఆర్ బీ ఐ గుర్తించి ఆ వివరాలను జిల్లాకు పంపింది. ఆ ఖాతాల్లో 82.66 కోట్లు రూపాయలు మూలుగుతుంది.వ్యక్తిగత ఖాతాల్లో (సేవింగ్స్ అకౌంట్) రూ. 66 కోట్ల 27 లక్షలు, వ్యాపార ఖాతా ( కరెంట్ అకౌంట్) రూ. 12 కోట్ల 26 లక్షలు, ప్రభుత్వ ఖాతా లకు సంబందించిన నగదు రూ. 4 కోట్ల 13 లక్షలతో మొత్తం రూ. 82 కోట్ల 66 లక్షలు బ్యాంకుల్లో ఖాతాదారులు వొదిలేశారు.

**పిలిచి మరీ డబ్బులు ఇస్తామంటున్నా బ్యాంకులు:**

ఖాతాల్లో ఉన్న నగదు ను మరచి పోయిన అకౌంట్ దారులకు బ్యాంకు అధికారులే తెలియజేసి పట్టుకెళ్లాలని కోరుతున్నారు. జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో అన్ని బ్యాంకులు అవగాహన సదస్సులు నిర్వహించి ఖాతాదారులకు ఈ మరచిపోయిన ఖాతాలపై అవగాహన కల్పిస్తున్నారు. వ్యక్తిగత ఖాతాలు, వ్యాపార ఖాతా లతో పాటు ఈ వరస లో కొన్ని ప్రభుత్వ శాఖలు ఖాతాలు కూడా ఉన్నాయ్. ఈ విషయం బ్యాంకు అధికారులు తెలియజేస్తే ఆయా శాఖల అధికారులు నోరేళ్ళబేదుతుండడం గమనార్హం.

**వారసులు మధ్య గొడవలతో:**

చనిపోయిన ఖాతాదారుల వారసులు మధ్య డబ్బుల పంపకం విషయం లో గొడవలు వొచ్చి ఖాతాల్లోనే ఉండిపోయిన నగదు పలువురి ఖాతాల్లో ఉంది.

**ఇలా ఆ అమౌంట్ తీసుకోవొచ్చు:**

ఖాతాదారు చనిపోతే మరణ ధ్రువ పత్రం తో పాటు ఫ్యామిలీ మెంటర్ సర్టిఫికెట్ అందజేయ్యాలి. వీటిని బ్యాంకు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఇరుగు పొరుగున ఉన్న వాళ్ళని విచారణ చేసి నగదు అందజేస్తారు. ఇవన్నీ 2025 ఆగష్టు 31 నాటికి ముందు పదేళ్లకు పైగా ఎలాంటి లావాదేవీలు జరపని ఖాతాలు. ఖాతాల్లో డబ్బులు ఉండి ఇప్పటివరకూ తీసుకొని ఎవరైనా పూర్తి వివరాలతో ఆయా బ్యాంకులను సంప్రదిస్తే నగదు ను తీసుకునే అవకాశం ఉంటుందని లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ తెలిపారు.

# మత్స్యకారుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలి

**సముద్రంలో నదుల్లో మత్స్య సంపద ఘణనీయంగా తగ్గింది - కాకినాడ తీరంలో మత్స్యకారులకు జీవనోపాధి దెబ్బతింటుంది**

**మత్స్యకారుల జీవనోపాధి కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం**




**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 14..** జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ ఓఎన్జీసీ అధికారులు, యానం పరిపాలన అధికారి అంకిత్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, యానం మాజీ మంత్రివర్యులు మల్లాడి కృష్ణారావు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావులతో సమావేశం జరిగింది. గత ఆగస్టు 22న జరిగిన ఓఎన్జీసీ అగ్ని ప్రమాదం వలన మత్స్య సంపదకు అలాగే మత్స్యకారుల జీవనోపాధికి జరిగిన నష్టాన్ని అంచనా వేయుటకు ఏర్పాటు చేసిన సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సైంటిస్ట్ డాక్టర్ జోయ్.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే యొక్క వివరాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా యానం మాజీ మంత్రివర్యులు మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ మత్స్యకారులకు మత్స్య సంపద దొరకపోవడం వల్ల చాలా ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని, మత్స్యకారుల సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని కోరారు. ఈ పారిశ్రామిక సంస్థలలో స్థానిక మత్స్యకారులకు వారి అర్హతను బట్టి ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ఇదివరకు పోలిస్తే ఇప్పుడు సముద్రంలోనూ నదులలోనూ మత్స్య సంపద చాలా గణనీయంగా తగ్గిందని తెలియజేశారు. ఇటువంటి అగ్ని ప్రమాదాలు వలన ప్రజలలో భయాందోళన కలుగుతుందని వారందరికీ నమ్మకాన్ని కలిగించే విధంగా కంపెనీలు వ్యవహరించాలని భవిష్యత్తులో ఇటువంటి విపత్తులు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదం వల్ల ఏర్పడిన కాలుష్యం అంత కాకినాడ తీర ప్రాంతానికి చేరటంతో ఇక్కడ ఉన్నటువంటి మత్స్యకారులకు వారి యొక్క జీవనోపాధి దెబ్బతింటుందన్నారు. అలాగే గతంలో ఓఎన్జిసి జి.ఎస్.పి.సి పరిహారం కాకినాడ మత్స్యకారులకు ఇవ్వలేదని ఈసారి కాకినాడ మత్స్యకారులకు కూడా పరిహారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. ఓఎన్జీసీ పైపులైన్ల ద్వారా మత్స్యకారుల జీవనోపాధి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి గౌరవ ప్రజా ప్రతినిధులు సూచించిన అంశాలను ఓఎన్జీసీ ప్రతినిధులతో చర్చించి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓఎన్జీసీ ఈడీ ప్రబల్ సేన్‌గుప్తా మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు సంభవించకుండా అన్ని చర్యలు తీసుకుంటామని పైపులైను ప్రాంతంలో రిపేర్లు చేపట్టుటకు అన్ని ఏర్పాట్లు చేశామని ఈ రిపేర్లకు స్థానికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి. కృష్ణారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బీహార్ విజయం - ప్రజా విజయం

### అనపర్తి దేవి సెంటర్ లో బీహార్ ఎన్నికలలో ఎన్ డి ఏ విజయం సాధించిన కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి ( మనసులో మాట) నవంబరు 14: బీహార్ ఎన్నికలలో ఎన్ డి ఏ చారిత్రాత్మక విజయం సాధించటంతో, విజయోత్సవాలలో భాగంగా బాణా సంచా కాల్చి, కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇవాళ బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయాన్ని సాధించడం జరిగిందని, 243 సీట్లకు గాను ఇప్పటి వరకు అందిన ఫలితాలు ప్రకారం 202 సీట్లలో అధిక్యతను ప్రదర్శిస్తూ, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ పోటీ చేసిన 95% స్థానాల్లో విజయం సాధించే దిశగా ముందుకు వెళ్లడం జరుగుతా ఉంది. రాహుల్ గాంధీ ఏదైతే ఓట్ల చోరీ అని ఒక కట్టుకథ ని కల్పించి, పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ప్రచారం నిర్వహించారో ఆ ప్రచారాన్ని పూర్తిగా ప్రజలు విశ్వసించలేదు అనేది, ఈ ఎన్నికలలో తీర్పుద్వారా అర్థమైంది. ముఖ్యంగా ఎన్నికలలో విజయానికి ఒకటే కారణం నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఒక అత్యుత్తమమైన ప్రగతి దేశముగా ముందుకు వెళ్తా ఉంది. అందుకోసం ప్రజలందరూ నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలవాలి అని ఒక ఏకైక లక్ష్యంతో ఈరోజు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ ఏ విధంగా సాధించిందో ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నాయకత్వంలో ఎన్ డి ఏ కూటమి బీహార్ లో ఘనవిజయం సాధించింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి కి అనపర్తి నియోజకవర్గం కూటమి తరపున ప్రజల తరుపున హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేసుకుంటూన్నాను. ఈ ఎన్నికలు ప్రగతి కాముకులని ప్రజలు ఏవిధంగా ఆశీర్వదిస్తారనేది మరొకసారి ప్రజలు రుజువు చేసారు వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల కూటమి నాయకులు, అనపర్తి టౌన్ గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజేతలకు మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు బహుమతి



**పల్నాడు, నవంబర్ 14,(మనసులో మాట):** పెదకూరపాడు మండలంలోని గారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన కబడ్డీ, మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రోత్సాహంగా మాగులూరి ఫౌండేషన్ వారు మహనీయుల జీవిత చరిత్రల పుస్తకాలు బహుమతిగా అందజేశారు. నేటి బాలలు విద్యార్థులు రేపటి పౌరులు సమాజ నిర్మాతలు, సమాజంలో మనమందరం నిజాయితీ క్రమశిక్షణ సత్ప్రవర్తనతో విద్యార్థులకు మన కుటుంబాల్లోని చిన్నారులకు ఆదర్శంగా నిలుస్తూ వెన్ను తట్టి ప్రోత్సహించడం దిశ నిర్దేశం చేయడం ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతని, ఏ ఆలోచ నైనా, సందేశమైన మనం ముందుగా పాటించి లక్ష మందికి ఆదర్శంగా నిలవాలని మాగులూరి ఫౌండేషన్ అధినేత మాగులూరు భాను ప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు

# ఏపీ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల వాక్ థాన్

### -పారదర్శకతతో సేవలు అందిస్తున్నట్టు వెల్లడించిన అధికారులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 14:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్నెస్ మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ఏకేసీ కళాశాల వద్ద నున్న హ్యాపీ స్ట్రీట్ లో వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ హరీష్ బేత, రీజనల్ మేనేజర్ గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. వారు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు 1361 బ్రాంచీలతో విశేష రీతిలో ఖాతాదారులకు సమర్థవంతంగా సేవలు అందిస్తోందని తెలిపారు. పారదర్శకంగా సేవలు అందిస్తూ నీతి, నిజాయితీ, సమగ్రతను కాపాడేందుకు తమ బ్యాంకు కట్టుబడి ఉందని వెల్లడించారు. దానిలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆగస్టు 17 నుంచి నవంబరు 17వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అవినీతి నిర్మూలనతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. తమ బ్యాంకు ద్వారా అందుతున్న సేవలను ప్రజలకు చేరువ చేయటంతో పాటు ఖాతాదారులకు అవగాహన కల్పించడానికి ఈ విజిలెన్స్ అవేర్నెస్ వీక్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అవినీతికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బ్యాంకు అధికారులు, సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం కార్యక్రమం



**తణుకు (మనసులో మాట) నవంబర్ 14..** పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని తణుకు పీఎం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ప్రధానోపాధ్యాయులు కందుకూరి పద్మావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్ లో భాగంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లోగో బోర్డు ఆవిష్కరణ చేశారు .అలాగే రన్ ఫర్ హెల్త్ కార్యక్రమం మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులచే ర్యాలీ చేశారు.ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు సేవా పురస్కారాలుఅందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కందుకూరి పద్మావతి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని జవహర్లాల్ నెహ్రూ ఆశయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాతపూడి మారుతి రావు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఏం. వెంకట లక్ష్మి కొయ్య సత్యనారాయణ స్కౌట్ మాస్టర్ పాపారావు స్కౌట్ గైడ్ కెప్టెన్ రజనీకుమారి ఎస్ఎంసి సభ్యులు శ్రీదేవి, పాఠశాల సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప



## రామాపురం సర్కిల్ వద్ద

# భయానక రోడ్డు ప్రమాదం

### ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు – అంబులెన్స్ బైక్‌ను ఢీకొట్టిన దుర్ఘటన





బత్తలపల్లి మండలం నవంబర్ 14 (మనసులో మాట) రామాపురం సర్కిల్ వద్ద శుక్రవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాలపై విషాదాన్ని మోపింది. ముదిగుబ్బ వైపు నుంచి అత్యవసరంగా ప్రయాణిస్తున్న ఒక ప్రైవేట్ అంబులెన్స్, అదే దిశలో ముందుగా వెళుతున్న బైక్‌ను వెనుక నుంచి అతి వేగంతో ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొట్టిన దెబ్బకు బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై పడిపడి తీవ్రమైన గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రమాదంలో గాయపడిన వారు తాడిమర్రి మండలం చిల్లా కొండయ్యపల్లి గ్రామానికి చెందిన టి. రాజు (49), శివయ్య (60) లుగా గుర్తించారు. తమ గ్రామానికి వెళ్లే క్రమంలో రామాపురం సర్కిల్ క్రాస్ అవుతుండగా, వెనుక నుంచి వచ్చిన అంబులెన్స్ వేగం కోల్పోకుండా నేరుగా బైక్‌ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన వెంటనే అక్కడికక్కడే చేరుకున్న ఎన్‌హెచ్‌ఏఐ అంబులెన్స్ సిబ్బంది తీవ్రంగా గాయపడిన ఇద్దరిని ప్రాథమిక చికిత్స అనంతరం ఆర్‌డిటి ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపారు. ప్రమాద తీవ్రతను పరిశీలించిన పోలీసులు, అంబులెన్స్ డ్రైవర్ విలువైన సమయాన్ని వదిలిపెట్టకుండా రక్షణ సేవల్లో ఉండాల్సిన సమయంలో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలన అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. స్థానికులు అయితే రామాపురం సర్కిల్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రహదారి వెడల్పు మరియు ట్రాఫిక్ నియంత్రణ అవసరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా, అంబులెన్స్‌లు అత్యవసర సేవలకు వినియోగించేటప్పుడు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించడం తప్పనిసరి అని సూచిస్తున్నారు. ఈ ప్రమాదంతో బైక్‌పై ఉన్న ఇద్దరి కుటుంబాలు తీవ్ర ఆందోళనలో మునిగిపోయాయి. గ్రామంలో విషాద శోక సంద్రమవుతోంది.

## ఘనంగా జరిగిన ప్రపంచ చక్కర వ్యాధి దినోత్సవ వేడుకలు



ధర్మవరం నవంబర్ 14 (మనసులో మాట) పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ చక్కర వ్యాధి దినోత్సవం ను సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తదుపరి హెచ్ టి ఎస్ కమిటీ సభ్యులు పుల్లయ్య, రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, హెచ్డిఎఫ్సి సభ్యుడు శంకరపు నర్సింహులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ చక్కర వ్యాధి యొక్క లక్షణాలు, వాటి నివారణ గూర్చి వైద్యులకు, ఇబ్బందికి అవగాహన కల్పించారు. అదేవిధంగా డయాబెటిక్ ను అదుపులో ఉంచుకోవడం గూర్చి కూడా వివరించారు. కంటి మీద పడే దుష్ప్రభావాలను గూర్చి కూడా వివరిస్తూ దృశ్య శ్రవణ రూపంలో వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు, హెడ్ నర్సులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**ధర్మవరం నవంబర్ 14 (మనసులో మాట)** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి ప్రధాని భారత దేశంలో రావడం జరిగిందని నీటిపారుదల ప్రాజెక్టు సాధకుడు నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టు కూడా వారి కాలములోనివే నని తెలిపారు. నెహ్రూ దేశానికి చేసిన సేవలను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేశకాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, గణేష్, అనిల్, వెంకటేష్, రామాంజనేయులు, యుగంధర్, దళిత నాయకులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' విజయవంతం



**ధర్మవరం నవంబర్ 14 (మనసులో మాట)** పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, వినతులు, అభ్యర్థనలను సమర్పించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన అన్ని వినతులను మేము వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ప్రతి అభ్యర్థికి వారి ఫిర్యాదు నమోదు అయినట్లు రిసిప్ట్‌ను కూడా అందించడం జరిగింది అన్నారు. ప్రజల సమస్యలు ప్రభుత్వానికి వేగంగా, పారదర్శకంగా చేరేలా ఇది అత్యంత సమర్థవంతమైన విధానం అని స్పష్టం చేశారు. ప్రతి సమస్యపై మంత్రి వ్యక్తిగతంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా మా తరఫున పూర్తి సమన్వయం జరుగుతుంది అని తెలిపారు.

## బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం పట్ల ధర్మవరం లో సంబరాలు



**ధర్మవరం నవంబర్ 14 (మనసులో మాట)..** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో బిజెపి పట్టణ కార్యాలయం నుంచి కళాజ్యోతి వరకు ర్యాలీ నిర్వహించి, కళాజ్యోతి సర్కిల్ లో బిజెపి నాయకులు టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. బీహార్ ప్రజలు మరోసారి అభివృద్ధి రాజకీయాలకు ఓటు వేశారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన అపార విశ్వాసమే ఈ భారీ విజయానికి కారణం" అని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు బీజేపీ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ఎన్ డి ఏ పాలనకు బీహార్ ప్రజలు స్పష్టమైన మద్దతు తెలిపారు అని అన్నారు. బీహార్ ప్రజలకి ధర్మవరం బిజెపి తరఫున హృదయ పూర్వక ధన్యవాదములు. ఈ కార్యక్రమం లో మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ కగ్గోలు హరీష్ బాబు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి, శంకర చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బత్తలపల్లి అధ్యక్షులు భాస్కర్, సీనియర్ నాయకులు గిర్రాజు నగేష్, గుండ పుల్లయ్య, నాగభూషణ ఆచారి, ప్రవీణ్, కొండమీద రాయుడు చంద్రమౌళి, నబి రసూల్, కొంక నాగార్జున, మల్లికార్జున, చెన్నా ఆదినారాయణ, ఓం ప్రకాష్ గౌడ్, రామకృష్ణ, మహేష్, రాధమ్మ, పాలగిరి వరలక్ష్మి రవికుమార్, విజయలక్ష్మి, పోతుకుంట రాజు బండ్లపల్లి రాజు, వేల్పుల దాసు, శివ శంకర్, లక్ష్మీనారాయణ, సోమ్లా నాయక్, రామానాయుడు, షేక్షావలి, ఈశ్వర్ నాయక్, రామాయణం దామోదరం, అనిల్, జల్లా కార్తీక, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఆకట్టుకున్న దేశ నాయకుల వేషధారణ



ధర్మవరం నవంబర్ 14 (మనసులో మాట) పట్టణంలోని పలు పాఠశాలల్లో దేశ నాయకుల వేషధారణ అందరిని ఆకట్టుకుంది. ఇందులో భాగంగా పట్టణంలోని యశోద స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను డైరెక్టర్ పృథ్వీరాజ్ ప్రిన్సిపాల్ అనూప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల కరెస్పాండెంట్ మల్లికార్జున పాల్గొని బాలల దినోత్సవం వేడుకల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వేషధారణలు నాటికలు నృత్యాలు వీక్షకులను రంజింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. రిషి విద్యాలయ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలుబీబీ పట్టణంలోని రిషి విద్యాలయ పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ వేడుకలను నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా శ్వేత లక్ష్మీనారాయణ పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల డీన్ భాస్కర్, సీఈఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాకతీయ విద్యా నికేతన్ లో బాలల దినోత్సవం వేడుకలుబీబీ పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ పాఠశాలల్లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కరెస్పాండెంట్ నిర్మలాదేవి డైరెక్టర్ పద్మ ఉపాధ్యాయ బృందం కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరము అని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి నడవడితో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్. సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు, పాల్గొన్నారు.





### నేషనల్ పబ్లిక్ స్కూల్లో

## ఘనంగా చిల్డ్రన్స్ డే

పలమనేరు నవంబర్ 15 ( మనసులో మాట) : పట్టణ సమీపంలోని గంగవరం మండలం లో ఉన్న నేషనల్ పబ్లిక్ స్కూల్ చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని చైర్మన్ సుకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మొట్టమొదటిసారిగా నేషనల్ పబ్లిక్ స్కూల్ ను నియమించబడినది. పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు చైర్మన్ సుకుమార్ చేతులమీదుగా ప్రశంస పత్రాలు బహుమతులు అందించబడినది. ప్రతి సంవత్సరం కూడా ఇలా క్రీడా పోటీలో నిర్వహించబడును. తమ పాఠశాలలో డిజిటల్ క్లాసులు నిర్వహించబడును. పిల్లలకు ప్రత్యేకంగా క్లాసులు తీసుకోబడును. తమ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు ప్రత్యేకంగా బోధించడం జరుగుతుందన్నారు. ఇందులో వ్యాయామం కరాటే వంటి క్లాసులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రమోద్, అకాడమిక్ అడ్వైజర్ కిషోర్, చంద్రమోహన్ తోపాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**పలమనేరు నవంబర్ 14 (మనసులో మాట) :** స్థానిక గండికోట ప్రాథమిక పాఠశాలలో స్థానిక శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. నేటి బాలులే రేపటి భావి భారత పౌరులవుతారని, అట్లాంటి బాలులు చిన్నతనము నుండి మంచి నడవడిక క్రమశిక్షణ పాఠశాల దశ నుండి ప్రతి ఒక్క విద్యార్థి అలవర్చుకోవాలని విద్యార్థులు చిన్న వయసు నుండి గ్రంథాలయాలకు రావడం పుస్తకాలు చదువుకోవడం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయ అధికారి హేమకుమార్ పిల్లలకు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు పూర్ణచంద్ర గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాల మేధావులుగా తయారు కావాలని బాలల దినోత్సవాన్ని ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిరభారతి .ప్రభ విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ కు అంతరాయం



**పలమనేరు నవంబర్ 14( మనసులో మాట):** రేపు 15.11.2025 మూడో శనివారము కావున పలమనేరు విద్యుత్ 33కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మతులు కారణంగా పలమనేరు అర్బన్, పలమనేరు రూరల్ మండలంలో ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ అంతరాయము ఉండును కావున ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఏ డి ఈ జీవన్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

## కారుతో సహా 10 ఎర్రచందనం

# దుంగలు స్వాధీనం..

### - పరారైన దొంగలు..





**పలమనేరు నవంబర్ 15 ( మనసులో మాట) :** పెద్ద పంజాణి మండలం, అప్పిన పల్లి వద్ద కారుతో సహా ఎర్రచందనం దుంగలు శుక్రవారం ఉదయం గ్రామస్థుల సహకారంతో ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పలమనేరు ఎఫ్ఆర్ఓ నారాయణ కథనం మేరకు వివరాలు ఇలా... ఎర్రచందనం తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో గంగవరం బైపాస్ పై కారును వెంబడించగా మదనపల్లె రోడ్డు -అప్పినపల్లి వైపు వెళ్లిపోయారు. వెంటనే పలమనేరు అర్బన్ సిఐ మురళీ మోహన్ గ్రామస్తులకు సమాచారం అందించి కారును వెంబడించగా కారును వదిలి ఎర్రచందనం తరలిస్తున్న దొంగలు పారిపోయారు. కారుతోపాటు ఎర్రచందనం దుంగలతో పాటు సుమారు విలువ మూడు లక్షల వరకు ఉంటుందని తెలిపారు.

### వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా... ఐఎంఏ ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### చికిత్సలు నిర్వహించిన వైద్యులు




**పలమనేరు నవంబర్ 14( మనసులో మాట) :** పలమనేరు నియోజకవర్గం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్ విలేకరులతో మాట్లాడుతూ వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ఐఎంఏ తరఫున గంగవరం, సాయి నగర్ నందు డాక్టర్ రాజారెడ్డి ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. పలువురు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. విచ్చేసిన షుగర్ పేషెంట్లు అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించి నివారణ మార్గాలు తెలపడం జరిగిందన్నారు.

**షుగర్ వ్యాధి ఎందుకు వస్తుంది**

ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ప్రజలను పట్టిపీడిస్తున్న మహమ్మారి డయాబెటిస్, దీనిని తెలుగులో మధుమేహ వ్యాధి అంటారు. షుగర్ వ్యాధిలో రెండు రకాలు టైప్1 టైప్2 ఉంటాయి వంశపారంపర్యంగా మరియు శారీరక కష్టం లేకుంటే వస్తుందన్నారు. షుగర్ వచ్చినప్పుడు బాధపడే కన్నా రాకుండా చూసుకోవడం నివారణ పద్ధతులను అలవాటు చేసుకోవడం ముఖ్యమన్నారు. షుగర్ వచ్చినప్పుడు బయటకు మనకు కనిపించేది 20 శాతం బాడీ లోపల 80 శాతం డామేజ్ కలిగిస్తుంది. దీనివలన కళ్ళు, గుండె, కిడ్నీలు, తదితర ప్రధానమైన అవయవాలు పనితీరులో తీవ్రమైన నష్టం చేకూరుస్తుందన్నారు. నివారణ పద్ధతులు, షుగర్ వ్యాధిని నివారించాలంటే ఆరోగ్యకరమైన జీవన శైలిని ఎంచుకోవాలి ముఖ్యంగా రోజుకు కనీసం 45 నిమిషాలు వ్యాయామం మరియు వాకింగ్ ఉండాలి. ఉప్పు, చక్కెర, బియ్యం వదిలేసి ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి. ఆకుకూరలు తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి పండ్లను నాలుగు భాగాలు చేస్తే ఒక భాగం తీసుకోవడంలో ఇబ్బంది లేదు పళ్ళ రసాలు తాగకూడదన్నారు. క్రమం తప్పకుండా వైద్యులు సూచించిన విధంగా మెడిసిన్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ రాజారెడ్డి, తదితర వైద్యులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మిక్సీ, క్రీడా దుస్తులు వితరణ



**పలమనేరు నవంబర్ 14 ( మనసులో మాట):** తను పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులకు, వంట ఏజెన్సీ వారికి ఉపయోగపడే వస్తువులను బాలల దినోత్సవం సందర్భంగా వితరణగా అందించిన ఆ ఉపాధ్యాయురాలిని ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయ బృందం మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ సభ్యులు ఆ ఉపాధ్యాయురాలిని అభినందించారు. వివరాలు.... మండలం నందలి జిఎల్ఎస్ ఫారం జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఒకటవ తరగతి నుంచి 10 వతరగతి విద్యార్థులు 185 మందికి వంట ఏజెన్సీ సభ్యులు మధ్యాహ్నభోజనం చేస్తున్నారు. నేపథ్యంలో కొన్ని రోజులుగా వంట చేస్తున్నవారి అవసరాలను గుర్తించి ఆ పాఠశాల గణిత శాస్త్రం ఉపాధ్యాయిని ఆర్.రమ వంట ఏజెన్సీ వారి సౌకర్యం కోసం మిక్సీని శుక్రవారం అందించారు. అదేవిధంగా క్రీడల పట్ల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపుతుండడంతో 16 మందికి కబడ్డీ దుస్తులు పంపిణీ చేశారు. దీంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయశేఖర్, క్రీడా ఉపాధ్యాయులు సురేష్, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ సభ్యులు బుజ్జమ్మ, లక్ష్మమ్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలసి గణిత శాస్త్రం ఉపాధ్యాయురాలు ఆర్.రమకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా జరిగిన బాలల దినోత్సవ వేడుకలు




**ధర్మవరం నవంబర్ 14 (మనసులో మాట)..** పట్టణంలోని పలు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలను నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా సాయి నగర్లో గల సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు సిద్దయ్య గుట్టలో గల సాయిబాబా గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ నరేంద్ర బాబు, ఉపాధ్యాయులు ఓం ప్రకాష్, ప్రభావతి, జ్యోతి, జాహ్నవి, సునీత, రేవతి, రాధా తదితరులు పాల్గొన్నారు. రూప రాజా పిసిఎంఆర్ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు!! మండల పరిధిలోని నాగులు గ్రామం వద్దగల రూపా రాజా పీసిఎంఆర్ పాఠశాలలో భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు వివిధ క్రీడా పోటీలను మూడు రోజులుగా నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు నెహ్రూ వేషధారణ అలంకరణ సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నా యి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నర్శవర్ధన్ డైరెక్టర్లు రూప రాజా కృష్ణ, జగదీష్ కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బాలల దినోత్సవం వేడుకలుబీ! పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కర్రీస్పాండెంట్ జాన్ బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం విద్యార్థులు వేసిన వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగభూషణం అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగి మృతి.. సంతాపం తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు



ధర్మవరం నవంబర్ 14 (మనసులో మాట) పట్టణంలోని ధర్మవరం ఆర్టీసీ డిపోలో హామర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న దేరంగుల రమణ కుమార్ (55 సంవత్సరాలు) గుండెపోటుతో మృతి చెందారు. వివరాలకు వెళితే ఈనెల 13వ తేదీ రాత్రి అనుకోకుండా ఛాతి నొప్పి రావడంతో, పట్టణంలోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందించగా, వైద్యుల సలహాల మేరకు బెంగళూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. సమాచారం అందుకున్న డిపో మేనేజర్ సత్యనారాయణ, ఎంప్లాయిస్ యూనియన్, ఎన్ఎంయు యూనియన్, తదితర యూనియన్ నాయకులు, ఉద్యోగులు, మిత్ర బింధం ఇంటికి చేరుకొని ఘనంగా నివాళులర్పించారు. గత 30 సంవత్సరాలకు పైగా ధర్మారం ఆర్టీసీ డిపోలో మంచి గుర్తింపు పొందడం జరిగిందని పలువు ఉద్యోగ నాయకులు తెలిపారు. ఇంతటి దుర్వార్త వింటామని తాము కలలో కూడా ఊహించలేదని తెలిపారు. ఇంకను ఏడు సంవత్సరముల సర్వీస్ ఉందని వారు తెలిపారు. మృతులకు భార్య వనజతోపాటు కుమారుడు యశ్వంత్ సాయి కలరు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని తెలిపారు.

## ఆర్టీసీ ఉద్యోగి మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ధర్మవరం నవంబర్ 14 (మనసులో మాట) ధర్మవరం ఆర్టీసీ డిపోలో రమణ కుమార్ అనే ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందడం ఎంతో బాధాకరమని తెలుపుతూ స్వయంగా వారి ఇంటికి వెళ్లి తన సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 15 నవంబర్ 2025


# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

దీపావళి అనంతరం బంగారం, వెండి ధరలకు రెక్కొలొచ్చాయి. వరుసగా పెరుగుతూ లక్షా 35 వేలకు చేరువైంది. ఆపై వరుసగా గోల్డ్ రేట్స్ వరసగా తగ్గాయి. ఇటీవలి రోజుల్లో హెచ్చుతగ్గులు జరుగుతున్నాయి. నిన్న భారీగా పెరిగిన పుత్తడి ధరలు.. ఈరోజు కాస్త ఊరటనిచ్చాయి. బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 1 గ్రాము బంగారం ధర రూ.80 తగ్గి.. రూ.12,785 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల 1 గ్రాము ధర రూ.70 తగ్గి.. 11,720గా కొనసాగుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,27,850గా.. 22 క్యారెట్ల ధర రూ.1,17,200గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే 24 క్యారెట్లపై రూ.800.. 22 క్యారెట్లపై రూ.700 తగ్గింది. హైదరాబాద్ మార్కెట్‌లో స్వచ్ఛమైన 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల ధర రూ.1,27,850 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారట్ల 10 గ్రాముల ధర రూ.1,17,200గా పలుకుతోంది. విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి. మరోవైపు వెండి ధరలు మాత్రం వరుసగా ఐదవ రోజు పెరిగాయి. కిలో వెండిపై నిన్న ఏకంగా 11 వేలు పెరగగా.. నేడు స్వల్పంగా రూ.100 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో ఈరోజు కిలో వెండి ధర రూ.1,73,100గా ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్, విశాఖ, విజయవాడలో రూ.1,83,000గా కొనసాగుతోంది.




# ఫలించిన సీఎం రేవంత్ వ్యూహం

- జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌లో ఉత్సాహం
- వరుసగా రెండుసీట్లు గెలుచుకున్న ఘనత
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌తో నగరంలో ఖాతా

**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహం ఫలించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దిశగా వేసిన ప్రణాళికలు ఫలించాయి. అయితే ఈ ఎన్నికలకు సంబంధించి చివరి వారం వరకు కాంగ్రెస్ నేతల్లో నమ్మకం కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి రేవంత్ చివరి వరకు సూచనలు చేస్తూ ఏం చేయాలో దిశానిర్దేశం చేయడంతో పాటు.. స్వయంగా ప్రచారం చేయడం హస్తం నేతల్లో జోష్‌ను నింపింది. పోల్ మేనేజ్‌మెంట్‌పై బూత్ ఏజెంట్లకు, బూత్ ఇంచార్జీలకు సీఎం సందేశం ఇచ్చారు. అధికారం చేపట్టిన తరవాత సిఎం రేవంత్‌కు ఇది రెండో విజయమని చెప్పాలి. తొలుత కంటోన్మెంట్ దక్కించుకున్న కాంగ్రెస్ ఇప్పుడు జూబ్లీహిల్స్ కైవసం చేసుకుంది. దీంతో జంటనగరాల్లో కాంగ్రెస్ ఖాతాలో రెండు సీట్లు పడ్డాయి. ప్రధానంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించి పోల్‌మేనేజ్‌మెంట్‌లో టాప్ లేపారు. మొత్తానికి తనపై ఇన్ని రోజులుగా వస్తున్న విమర్శలకు రేవంత్ గెలుపుతో సమాధానం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపుతో ముఖ్యమంత్రి మరింత సమర్థ నేతగా నిలవనున్నారు. ఇకపై సీఎం రేవంత్ గేరు మార్చి స్పీడ్ పెంచనున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కౌంటింగ్ పక్రియలో మొదట పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కనపబరచగా.. ఆ తరువాత ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మెజార్టీతో దూసుకెళ్లారు. రౌండ్ రౌండ్‌కు కాంగ్రెస్ లీడ్ పెరుగుతూ వస్తోంది. మొదటి రౌండ్ - 47, రెండవ రౌండ్‌లో 2995, మూడవ రౌండ్‌లో 2843, నాల్గవ రౌండ్‌లో 3547 ఓట్లు ఇలా ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు. చివరకు ఏడో రౌండ్ ముగిసిన తర్వాత 19 వేలకు ఓట్లకు పైగా స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దాదాపు ఖాయమవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేలుస్తూ, డ్యాన్స్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ క్లబ్ నుంచి ఉప ఎన్నికల ఫలితాలను మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్‌లు, ఇతర ముఖ్య నేతలు సమీక్షించారు. ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ వస్తుండడంతో మంత్రులు , ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేసారు. అయితే.. ఈ ఎన్నికకు సంబంధించి మంత్రులకు పలు డివిజన్ బాధ్యతలను సిఎం రేవంత్ అప్పగించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రహమత్ నగర్‌లో పూర్తి మెజార్టీ తెచ్చిపెట్టారు. రహమత్ నగర్ లో పొంగులేటి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకుని గ్రౌండ్ ఖాళీ చేశారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరిలకు వెంగల్‌రావు నగగర్ బాధ్యతలు అప్పగించారు. ఇందులోనూ కాంగ్రెస్‌కి అత్యధిక ఓట్లు సాధించాయి. కమ్మ సామాజిక వర్గం ఏకతాటి మీదకు తేవడంలో తుమ్మల కీలక పాత్ర పోషించారు. షేక్‌పేటలో మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి అంతంత పెర్ఫార్మెన్స్ చూపించారు. మంత్రి దామోదర రాజనర్సింహా ఎర్రగడ్డలో మెజార్టీ చూపారు. యూసఫ్‌గూడలో మంత్రి ఉత్తమ్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ లీడ్ చేశారు. ఎర్రగడ్డలో మైనార్టీల మత పెద్దలులతో మీటింగులు.. అపార్ట్ మెంట్ వాసుల మీటింగులు కొనసాగాయి.



## నియోజకవర్గ ప్రజల వెంటే ఉంటా

**నవీన్ యాదవ్**



**హైదరాబాద్,నవంబర్14(మనసులో మాట):**

నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొంది న అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడలో విలేకర్లతో మాట్లాడుతూ.. అధిక బ్జడెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. ఎంతో కష్టపడి జూబ్లీహిల్స్ కార్యకర్తలు తనను గెలిపించుకున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన సమయంలో కక్ష పూరిత రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. కానీ తాను అలాంటి రాజకీయాలు చెయ్యనన్నారు.

## అభివృద్ధికే జూబ్లీహిల్స్ ప్రజల ఓటు

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనకు పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులందరం సమష్టిగా పని చేసి ఉప ఎన్నికల్లో విజయం సాధించామని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా, ప్రజలకు అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రజలు ఆశీర్వదించారని ఆయన తెలిపారు. ప్రచార సమయంలో రహ్మత్ నగర్ డివిజన్ ప్రజలు ఇచ్చిన మాట ప్రకారం భారీ మెజార్టీ ఇచ్చారని, వారికి మంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, సినిమాటోగ్రఫీ మంత్రిగా తన పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు పలికిన సినీ కార్మికులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బూత్‌ల వారీగా వరుస సమీక్షలు నిర్వహించి, తాను చేసిన ప్రతి సూచనను పాటిస్తూ, పోల్ మేనేజ్‌మెంట్‌లో సమన్వయంతో పనిచేసి ఓట్లు రాబట్టిన కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఎన్ని ఆరోపణలు చేసినా, 'రౌడీ' అంటూ అవమానించినా ధైర్యంగా నిలబడి ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. "తాను ఇదివరకే చెప్పినట్లుగా, మా అభ్యర్థి 20 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచారు. మరో పదేళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందనేందుకు ఈ ఫలితాలే నిదర్శనం," అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ బుల్డోజర్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

**మంత్రి సీతక్క**



**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఎవరేమి చేశారో జూబ్లీహిల్స్ ప్రజలకు తెలుసన్నారు. 10 ఏళ్లు ఏమి చేయలేని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసినా కూడా ప్రజలు విశ్వసించ లేదని అన్నారు. కాంగ్రెస్ అభివృద్ధి పనులే గెలుపునకు కారణమన్నారు. మంత్రివర్గం, కార్యకర్తలు ప్రజలతో ఉన్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పక్కా లోకల్ బీసీ బిడ్డ అని.. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌ను రగిలించినా కూడా ప్రజలు విశ్వసించలేదని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి, పిల్లలను ముందు పెట్టినా కూడా ప్రజలు విశ్వసించలేదన్నారు. గతంలో పీజేఆర్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. కేటీఆర్ బుల్డోజింగ్ అని ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదన్నారు. తాము ఎవరిని బుల్డోజ్ చేయలేదని స్పష్టం చేశారు. నగరం మునిగిపోకుండా ఉండేందుకు ప్రజల ప్రయోజనాల దృష్టిలో హైడ్రాను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవీన్ యాదవ్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. డ్రగ్స్ క్లబ్స్ పబ్స్‌ను కేటీఆర్ తెచ్చారని ఆరోపించారు. వాటికి ముగింపు పలకాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని అన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపించాయని అన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తమ గెలుపు మంత్రాలుగా పనిచేశాయన్నారు. సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు ఈ విజయం ఫలితమన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మంత్రి సీతక్క వ్యాఖ్యలు చేశారు.

## అభివృద్ధి, సంక్షేమమే విజయానికి కారణం

**మంత్రి వివేక్**



**హైదరాబాద్, వంబర్ 14 (మనసులో మాట):**

ఐటీ మంత్రిగా కేటీఆర్ పదేళ్లు జూబ్లీహిల్స్‌ను భ్రష్టు పట్టించిండని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. కేటీఆర్ నాయకత్వంలో పనిచేయాలో లేదో హరీశ్ ఆలోచించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం పొందడంతో మంత్రి వివేక్ మాట్లాడారు. పదేళ్లలో జూబ్లీహిల్స్‌ను బీఆర్ఎస్ పట్టించుకోలేదని.. మున్సిపల్ మంత్రిగా పదేళ్లు కేటీఆర్ ఏం చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలకు మేం చేసి సంక్షేమం, అభివృద్ధిని ప్రచారం చేయడంతో పాటు బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రధానంగా వివరించామని తెలిపారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు సెంటిమెంట్‌కు కాకుండా అభివృద్ధికి పట్టం కట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో జీహెచ్ఎంసీలో కాంగ్రెస్ స్ట్రాంగ్‌గా అవుతుందన్నారు. బీజేపీ అయితే కనీసం పోటీలో కూడా లేదు. జూబ్లీహిల్స్‌లో కమలం పార్టీ కనుమరుగైపోయింది. ఆ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కే అవకాశం లేదు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో సహా ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం కనబర్చడం కాంగ్రెస్ పనతీరుకు నిదర్శనమని వివేక్ అన్నారు.

## నైతిక విజయం మాదే

- రౌడీయిజంతోనే కాంగ్రెస్ గెలిచింది
- బీఆర్ఎస్ అభ్యర్థి సునీత



**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది. ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయం సాధించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలో సైతం కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని వెల్లడించిన విషయం విదితమే. దీంతో ఓటమి చెందిన సునీత అధికార కాంగ్రెస్ తీరును తప్పుపట్టారు.

## మా బాధ్యత మరింత పెరిగింది

### విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి

- సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు..స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు.

## ఎస్ఆర్ డీజీ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**కరీంనగర్, నవంబర్ 14 (మనసులో మాట):**

భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం కరీంనగర్లోని అశోక్నగర్ ఎస్ఆర్డిజి స్కూల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలిసి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్స్కూల్స్ జోనల్ ఇన్చార్జి శశిధర్ మాట్లాడుతూ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. భారతదేశ భావి పౌరులుగా మనం మన దేశానికి ఎంతో సేవ చేయాలని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ మానస మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా సంతోషంగా ఉండటానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నెహ్రూ పుట్టినరోజున బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. టీచర్లు పిల్లలకు ఆటల పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్, డ్యాన్స్ తదితర కాంపిటీషన్లు నిర్వహించారు. అనంతరం పలు అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు, ప్రైజులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**ఖమ్మం, నవంబర్ 14 (మనసులో మాట):**

ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలంలో శుక్రవారం అభివృద్ధి పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు కీలకమైన రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, స్థానిక ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారు. మండలంలోని ఈర్లపూడి గ్రామం ఎస్సీ కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో, అలాగే పంగిడి గ్రామం ఎస్సీ కాలనీలో మరో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి (సిమెంట్ కాంక్రీట్) రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ నూతన రహదారులు ఆయా కాలనీల్లోని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని, జీవన ప్రమాణాలను పెంచనున్నాయి. ఈ సందర్భంగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు గ్రామస్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా త్రాగునీరు, విద్యుత్ సమస్యలపై ప్రత్యేకంగా ఆరాతీశారు. ఇళ్లపై వెళుతున్న విద్యుత్ తీగల తరలింపుపై తక్షణమే కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో అవసరమైన ఎక్స్‌టెన్షన్ స్తంభాల వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న రైతులకు ప్రభుత్వ ఫలాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని మంత్రి ఉద్ఘాటించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు సహా పలువురు ముఖ్య అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మెదక్ గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**ఎంపీ రఘునందన్ రావు**



**మెదక్, నవంబర్ 14 (మనసులో మాట):**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని సద్వినియోగం చేసుకొని యువత ఉన్నత శిఖరాలకు ఎదగాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ గ్రంథాలయంలో జరిగిన 58వ గ్రంథాలయాల వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, మెదక్ గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం రూ. 5 లక్షల విలువగల పుస్తకాలను అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు, దీనికి సంబంధించిన ప్రణాళికను రూపొందించాలని గ్రంథాలయ కార్యదర్శిని ఆదేశించారు. ఈ గ్రంథాలయం నుంచి చాలా మంది విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచినందుకు వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువులు, పోటీ పరీక్షల్లో మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసంలో కూడా గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ, పుస్తకాలు, నూతన విషయాలు, వివిధ సమాచార వనరులు, ప్రయోగాలపై అవగాహన పెంచడానికి గ్రంథాలయాలు కీలక మాధ్యమంగా నిలుస్తున్నాయన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు నాలెడ్జ్ హబ్‌గా పనిచేస్తాయనీ, అన్ని వయసుల వారికి పుస్తకాలు, పత్రికలు, నిఘంటువులు ఉపయోగపడతాయన్నారు. పరిశోధనలకు, ఉపాధ్యాయులు, విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాలు అవసరమైన వనరులను స్థానికంగా అందిస్తున్నాయన్నారు. డిజిటల్ లైబ్రరీల ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆన్‌లైన్ సమాచారాన్ని సురక్షితంగా పొందవచ్చని, చదవడం, అభ్యాసం, సమాచారాన్ని పొందడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధి సుసాధ్యం అవుతుందని పాఠకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల పారంభోత్సవాలు

**లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ఎమ్మెల్యే రోహిత్ రావు**



**శంకరంపేట, నవంబర్14 (మనసులో మాట):**

శంకరంపేట (ఆర్) మండలం మిర్జాపల్లి తాండ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, శుక్రవారం అట్టహాసంగా ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. తమ సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్ధిదారులు కూడా త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దామోదర్, డీఈ యాదగిరి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలి

- ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ
- పాలిటెక్నిక్ కళాశాలలో నూతన హాస్టల్ భవనాలకు ప్రారంభోత్సవాలు
- పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్



**నిజామాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేలా నాణ్యమైన విద్యను బోధించాలని రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాలను శుక్రవారం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. వసతి గృహ నిర్మాణాల కోసం పూర్వ విద్యార్థి ప్రతాప్ రెడ్డి రూ. 1.06 కోట్ల విరాళం అందించగా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ రూ. 2.86 కోట్ల నిధులను విరాళంగా అందజేసింది. ఈ నిధుల తోడ్పాటుతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బాల, బాలికలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం వేర్వేరుగా నిర్మించిన నూతన వసతి గృహాలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సహచర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో గత పదేళ్లలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సాంకేతిక విద్యను బలోపేతం చేయాలనే కృత నిశ్చయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృత చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక విద్యను అభివృద్ధి చేయడం ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో మెరుగైన సాంకేతిక విద్యను బోధిస్తూ, విద్యార్థిని, విద్యార్థులకు ఉజ్వల భవితవ్యానికి బాటలు వేయాలని అధ్యాపకులకు సూచించారు. ఈ మేరకు అవసరమైన అన్ని మౌలిక, వసతి సదుపాయాలను కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు. దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలువాల్సిన విద్యార్థులు సైతం క్రమశిక్షణతో మెలుగుతూ సాంకేతిక విద్యతో కూడిన అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, నేటి సామాజిక అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక విద్యతో కూడిన కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో నూతనంగా 66 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. నిర్దేశిత కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు సత్వరమే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకుందని, టాటా కంపెనీతో ఒప్పందం సైతం కుదుర్చుకుందని తెలిపారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, భారతదేశ ప్రగతికి ప్రణాళికాబద్ధంగా కృషి చేసిన దార్శనికుడు, దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున పాలిటెక్నిక్ కళాశాలలో హాస్టళ్ళను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి ఎనలేని ప్రాధాన్యతస్తూ పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిజామాబాద్ జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఇంజినీరింగ్ కాలేజీని మంజూరు చేయించామని గుర్తు చేశారు. దీంతో పాటు డిచ్పల్లి తెలంగాణ విశ్వ విద్యాలయంలో అగ్రికల్చర్ యూనివర్సిటీని కూడా నెలకొల్పేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. కాగా, వసతి గృహాల నిర్మాణాల కోసం విరాళం అందించిన పూర్వ విద్యార్థి ప్రతాప్ రెడ్డిని, భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ సహాయ జనరల్ మేనేజర్ సెల్వంలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రాజెక్టులకు ఏడీబీ సహకారం

- ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులతో సీఎస్ కీలక భేటీ



**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించిన ఆర్థిక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ప్రతినిధి బృందంతో కీలక సమావేశం నిర్వహించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సమావేశంలో సీఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనువైనదని, దేశంలోనే 'ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్'గా రాష్ట్రం ఉందని పేర్కొన్నారు. పరస్పర సహకారంతో ప్రభుత్వం నిర్దేశించిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించారు.

## చర్చించిన ప్రధాన ప్రాజెక్టులు

తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా చేపట్టనున్న క్రింది ప్రాజెక్టుల వివరాలు, ఆర్థిక పరమైన అంశాలపై ఏడీబీ బృందంతో సమగ్రంగా చర్చించారు: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ లో మౌలిక సదుపాయాల కల్పన, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో రెండో దశ విస్తరణ, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ, హ్యామ్ రోడ్లు, నీరు, పారిశుధ్యం రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ పరిధిలో సివరేజ్ ప్లాంట్‌ల నిర్మాణం గురించి చర్చించారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వ్యవసాయ పంపు సెట్‌లకు సోలార్ విద్యుత్ అనుసంధానం, టీఎస్ఆర్టీసీ ఈ-బస్సులు గురించి కూడా డిస్కషన్ జరిగింది. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, టీజీఐఐసీ డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి. నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీహార్.. రేపు బెంగాల్



- బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు
- జూబ్లీహిల్స్‌లో గెలిచింది ఎంఐఎం మాత్రమే
- కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పని అయిపోయిందని.. ఇక ఆయన పబ్జి ఆడుకోవాలంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచింది ఎంఐఎం అభ్యర్థి అని చెప్పారు. తెలంగాణలో హిందూ సమాజం ఒక్కటి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అసెంబ్లీకి రాకుండా ప్రధాన ప్రతిపక్ష నేత ఎలా అవుతారంటూ కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ రాకపోయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఎన్డీయేకు బిహార్ ప్రజలు పట్టం కట్టారని టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయ్యిందని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బీజేపీ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావంచన పాలనపై పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఓట్లు చోరీ చేస్తుందని మండిపడ్డారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలంటూ హితవు పలికారు.

# ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ విజయం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,నవంబర్14 (మనసులో మాట):**

ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జూబ్లీహిల్స్‌లో తాము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదని... స్వాతంత్ర్యం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ఓటమిని విశ్లేషించుకుంటామని అన్నారు. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తామన్నారు. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని... దీనిపై తాము ఫిర్యాదు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలపై దృష్టిపెట్టాంమని.. జీహెచ్ఎంసీ మేయర్ పదవి గెలుచుకోవడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# అటవీ సంరక్షణ అందరి బాధ్యత

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 14 (మనసులో మాట):**

అటవీ భూముల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూముల పరిరక్షణను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. గిరిజనులు పోడు నరికకుండా చూడటం అత్యవసరమని, ఇందుకోసం వారికి తగిన జీవనోపాధి అవకాశాలు కల్పించడం కీలకమని చెప్పారు. జిల్లాలో గుత్తికోయ గిరిజనుల నివాస గుంపులు, వారి జనాభా, అవసరమైన సౌకర్యాలపై పూర్తి నివేదికలను సిద్ధం చేసి, ఆ నివేదికల ఆధారంగా వారికి తగిన ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ భవనాలను నిర్మించి వాటి ద్వారా గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. గిరిజనులకు చేపల పెంపకం శిక్షణ, లైవ్లీహుడ్ షెడ్ల ఏర్పాటు వంటి జీవనోపాధి కార్యక్రమాలు చేపడితే పోడు నరికే పరిస్థితులు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జీవనోపాధి కల్పించిన తర్వాత కూడా ఎవరైనా పోడు నరికితే పీడీ యాక్ట్ అమలు చేయాలని హెచ్చరించారు. ఇప్పటికే నరికిన పోడు ప్రదేశాల్లో వెంటనే వెదురు మొక్కలు నాటాలని సూచించారు. జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను పెంపొందించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్ప చెట్ల సర్వే నిర్వహించి, రాబోయే సీజన్‌లో ఒక్క ఇప్పపువ్వు కూడా వృథా కాకుండా నెట్‌లతో సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యమైన ఇప్పపువ్వుకు కిలోకు 2000 వరకు ధర లభిస్తుందని, తుమ్మజిగురు, శంకుపుష్పం వంటి విలువైన అటవీ ఉత్పత్తులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. గుత్తికోయ య-ువతకు ఫర్నిచర్ తయారీ రంగంలో అవకాశాలు ఉన్నాయని, ఇందుకు అనుగుణంగా శాఖలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో విస్తారమైన అటవీ భూభాగం ఉన్నందున, అటవీ చట్టాలను అనుసరిస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తుమ్మల చెరువు, కిన్నెరసాని, ఇల్లందు, రథం గుట్ట వంటి ప్రాంతాల్లో ట్రెక్కింగ్ కార్యక్రమాలు ప్రారంభించాలని, ముక్కోటి ఏకాదశి నాటికి ఐదు ట్రెక్కింగ్ మార్గాలను గుర్తించాలని ఆదేశించారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు అటవీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అటవీశాఖ వీరికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అటవీ అనుమతులు, పెండింగ్ పనులు, అటవీ సంరక్షణ చర్యల పురోగతిపై సమీక్షించారు. జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ అటవీ సంరక్షణ కోసం శాఖ ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టిందని, గిరిజనుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రత్యేక అభివృద్ధి ప్రాజెక్టులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోడు ప్రదేశాలను గుర్తించి అక్కడ పునర్వనీకరణ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ అటవీ భూముల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. పోడు నరికే సంఘటనలను త్వరితగతిన గుర్తించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అటవీ చట్టాల అమలులో ఇతర శాఖలతో సమన్వయం మరింత బలపడేలా పోలీస్ శాఖ చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు, పోలీస్ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ

**ఖానాపూర్, నవంబర్ 14 (మనసులో మాట):**

లనిర్మల్ జిల్లా, ఖానాపూర్ మండల ప్రజలకు మరింత మెరుగైన రెవెన్యూ సేవలు అందించే దిశగా కీలక అడుగు పడింది. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి శుక్రవారం ఘనంగా భూమి పూజ చేశారు. భూమి పూజ అనంతరం, కలెక్టర్ మరియు ఎమ్మెల్యేలు కార్యాలయ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, నిర్ణీత గడువులోగా నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేసి, వీలైనంత త్వరగా ప్రజలకు సేవలు అందించడానికి కార్యాలయాన్ని అందుబాటులోకి తేవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నూతన కార్యాలయ భవన నిర్మాణం పూర్తయ్యే వరకు అధికారుల విధుల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ నూతన కార్యాలయం నిర్మాణం పూర్తి అయితే, ఖానాపూర్ మండల రెవెన్యూ సమస్యల పరిష్కారం మరింత సులభతరం అవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసీల్దార్ సుజాత, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, ఈఈ పీఆర్ చందు జాదవ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన, క్రమశిక్షణతోనే విజయం

కేజీబీవీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**కంది, నవంబర్ 14 (మనసులో మాట):**

కంది మండలం, కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో - బేటీ పడావో' కార్యక్రమం భాగంగా ఈ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీమతి సౌజన్య విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. బాలల రక్షణ చట్టాల గురించి వివరిస్తూ, జువెనైల్ జస్టిస్ యాక్ట్ మరియు పోక్సో యాక్ట్ వంటి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి విద్యార్థి తమ భద్రత కోసం చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చైల్డ్ లేబర్, సోషల్ మీడియా వినియోగం, మరియు సేఫ్ టచ్-అన్‌సేఫ్ టచ్ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. విద్యార్థులు తమ కెరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, విద్యపై దృష్టి పెట్టి, క్రమశిక్షణతో కష్టపడితే విజయాన్ని సాధించవచ్చని ప్రేరేపించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. లలిత కుమారి మాట్లాడుతూ, ప్రతి బాలిక తనలోని శక్తిని గుర్తించి ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్ణయించుకొని విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి భవిష్యత్తులో సమగ్ర అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బాల్య వివాహాలు, ఇతర సమస్యలకు సంబంధించిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి బాలికలకు వివరించారు. విద్య శక్తి: "విద్య అనేది ఒక అమ్మాయిని మాత్రమే కాదు, ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని వెలిగించే శక్తి," అని ఆమె సూచించారు. ఈ సందర్భంగా, వివిధ పోటీలలో పాల్గొన్న వారికి మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కంది మెడికల్ ఆఫీసర్ సాయి శంకర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మీరా బాయి, డి సి పి యు రత్నం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ యాదగిరి, జెండర్ స్పెషలిస్ట్ విశాల, ఏ ఎన్ ఎమ్, స్కూల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే మంచి పౌరులుగా ఎదగాలి

కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

విద్యార్థి దశ నుండే మంచి పౌరులుగా ఎదిగితేనే సమాజాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం గుడిహత్నూర్ మండలం మన్నూర్ పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య పాఠశాలలో అంతర్భాగమైన ఆరోగ్య జాతర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు అంటే ఆయనకేంతో ఇష్టమని, విద్య సంస్థలు, పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రధాని ఉన్న సమయంలోనే ప్రారంభం అయ్యామని, ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులకు ఆరోగ్య పాఠశాల ద్వారా అన్ని అంశాలపై వారంలో రోజుకు ఒక అంశం చొప్పున అవగాహన కల్పిస్తున్నామని, విద్యార్థులు వారి తల్లి దండ్రుల్లో మార్పులు రావడం జరిగిందన్నారు. ఈ రోజుతో ఆరోగ్య పాఠశాల కార్యక్రమం సంవత్సరం పూర్తి చేసుకున్నామని, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పదవతరగతి లో టాప్ 10 విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లను అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉన్నత స్థాయి విద్య సంస్థల్లో సీట్ ఫ్రీ గా లభిస్తుందని అన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు. గ్రామంలో మెడికల్ షాప్ మంజూరుకు స్వయం సహాయక సంఘాల ను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని డిఆర్డీఓ ఆదేశించారు.

# కనువిందు చేసిన ఆర్ట్ ఎగ్జిబిషన్



**కరీంనగర్, నవంబర్ 14 (మనసులో మాట):**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్, పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఒక అద్భుతమైన ఆర్ట్ మరియు క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చిత్రించిన 700కు పైగా కళాకృతులను ప్రదర్శించారు. ఈ కళాకృతులలో ముఖ్యంగా మహిళా సాధికారత, ప్రకృతి, పర్యావరణం వంటి అంశాలపై వేసిన పెన్సిల్ స్కెచ్‌లు, పెయింటింగ్‌లు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, మాటలతో వ్యక్తపరచలేని భావాలను ఆర్ట్ ద్వారా మాత్రమే కళాత్మకంగా వ్యక్తపరచగలమని, క్లిష్టమైన అంశాలను కూడా ఆర్ట్ ద్వారా స్పష్టంగా తెలియజేయవచ్చని అన్నారు. బాలల దినోత్సవ శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావుతో పాటు డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, సమన్వయకర్తలు, ఆర్ట్ టీచర్ అజింక్యా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వందసీట్లు సాధిస్తాం

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్, నవంబర్14 (మనసులో మాట):**

వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 100 సీట్లు గెలుస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడంతో నిజామాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నేరవేరుస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు కాంగ్రెస్ పాలనకు నిదర్శమని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల విజయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ వరుస విజయాలు సాధిస్తోందన్నారు. వచ్చే 8 ఏండ్లు తెలంగాణలో మేమే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటింగ్ శాతం తక్కువ నమోదు కావడం అవ్వడం బాధాకరమన్నారు. ఓటింగ్ శాతం తగ్గడం మంచి పరిణామం కాదని అన్నారు. యువత ఓటు హక్కును వినిగించుకోలేదన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైనదని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం బీజేపీ పని చేసిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటైనా.. కాంగ్రెస్ పార్టీ మంచి మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం కాంగ్రెస్ కార్యకర్తలకు అంకితం ఇస్తామని ప్రకటించారు.

# నెహ్రూకు ఘన నివాళులు



**ఆదిలాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

దేశానికి ఆధునికతను, బహుముఖ అభివృద్ధిని అందించిన ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవాన్ని చాటారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సీనియర్ నాయకులు ఖిజర్ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్ తదితరులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. తెలుగు నేలపైనా, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధికి, విద్యా విస్తరణకు నెహ్రూ వేసిన పునాదులని నాయకులు గుర్తు చేశారు. మత సామరస్యానికి, లౌకిక విలువలకు నెహ్రూ జీవితమే ఒక నిదర్శనమని ఖిజర్ పాషా కొనియాడగా, నెహ్రూ ఆశయాల స్ఫూర్తితోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని గుడిపల్లి నగేష్ పునరుద్ఘాటించారు.

# ఫోరెన్సిక్ విభాగంలో 60 పోస్టులు

నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలో 60 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయింది. సైంటిఫిక్ ఆఫీసర్స్, సైంటిఫిక్ అసిస్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ అసిస్టెంట్స్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 27 నుంచి డిసెంబరు 15 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు. నోటిఫికేషన్ పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో చూడాలని అధికారులు తెలిపారు.

# ఓయూ కోర్సుల ఫలితాలు విడుదల

**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్) రెండో సెమిస్టర్, దూరవిద్య ద్వారా అందించే అడ్వాన్స్‌డ్ డిఎ÷-లొమా కోర్సుల పరీక్షా ఫలితాలతో పాటు బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మొదటి సెమిస్టర్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఈనెల 16 నుచే ప్రత్యేక సర్వీసులు

**హనుమకొండ, నవంబర్ 14 (మనసులో మాట):**

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిన మేడారం జాతరకు భక్తులందరూ సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకునేందుకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ నుంచి స్పెషల్ బస్సులను నడిపిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వరంగల్ రీజియన్ భక్తుల సౌకర్యార్థం హనుమకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు ఈనెల 16ఆదివారం నుంచి నడపడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకనుగుణంగా మేడారంకు బస్సులు నడపబడుతుందని, మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకు హనుమకొండ బస్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవలకు అందుబాటులో ఉంటారని, అన్ని ఎక్స్?ప్రెస్, పల్లెవెలుగు బస్సులలో మహిళలకు, ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందన్నారు. ఉచిత ప్రయాణానికి అనుమతించబడుతుందని కావున మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా వారి మొక్కలను తీర్చుకోగలరని కోరారు.

# పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ర్యాంక్ సాధించాలంటంటే పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం జిల్లా కోర్ట్ కాంప్లెక్స్ లోని బార్ అసోసియేషన్ హాల్ లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ల నియామకం కోసం అభ్యర్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీ పరీక్షల్లో రాణించాలంటే ప్రాక్టీస్ అత్యవసరమని, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలన్నారు. అభ్యర్థులు గత పరీక్షల ప్రశ్నపత్రాలు ప్రాక్టీస్ చేయాలనీ, ఒక్కకరికి ఒక విధంగా జ్ఞాపకశక్తి ఉంటుందని అన్నారు. సిలబస్ వారిగా ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకొని, స్మార్ట్ గా చదవాలనీ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఐఏఎస్ ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు ఒక లక్ష రూపాయల ప్రోత్సాహకం, ఫైనల్ అయ్యాక మరో లక్ష రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా న్యాయవాదులకు సంక్షేమ శాఖల ద్వారా ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. తను చాలా ఇష్టంతో ఐఏఎస్ చదివానని, ఐఏఎస్ చదివే సమయంలో పొందిన అనుభవాలను అభ్యర్థులతో పంచుకున్నారు. ఆదిలాబాదు జిల్లా ప్రజలతో ఎనలేని అనుబంధం ఏర్పడిందని, జిల్లాలో పని చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం కలెక్టర్ ను బార్ అసోసియేషన్ అధ్వర్యంలో సన్మానించారు. ఈ అవగాహన సదస్సులో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్, న్యాయవాదులు, శిక్షణ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మెరుగైన వైద్య సేవలు అందించండి

## కలెక్టర్ పమేలా సత్పతి



**చొప్పదండి, నవంబర్14 (మనసులో మాట):**

ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం చొప్పదండిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్ పరిశీలించి రోగుల వివరాలు తెలుసుకున్నారు. డెలివరీ రూమ్, వార్డులు, మందులు ఇచ్చే గది పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడున్న పేషంట్లను వైద్య సేవలు ఎలా అందుతున్నాయి.. అవసరమైన మందులు సిబ్బంది అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. సౌకర్యాలు సద్వినియోగం చేసుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని మెడికల్ ఆఫీసర్ శ్రీకీర్తనకు సూచించారు. చికిత్స, పరీక్షల కోసం ఆస్పత్రికి వచ్చేవారి ఆధార్, ఫోన్ నెంబర్ తీసుకోవాలన్నారు. ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద వైద్య పరీక్షలు చేసుకునే వారి సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం ఆరోగ్య మహిళ కింద 76 మంది పరీక్షలు చేసుకున్నట్లు కలెక్టర్ కు సిబ్బంది వివరించారు. రికార్డులను సరిగా మెయింటెన్ చేస్తూ.. ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఎంపీడీవో వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పక్కాగా ఉండాలి

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

జిల్లాలో పక్కా ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను నిర్వహించాలని, ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా ఆయా కేంద్రాలను మరియు అన్ని సంక్షేమ వసతి గృహాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా స్థాయి, ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, వ్యవసాయ, సహకార, ఎంపీడీవోలు సహా అన్ని విభాగాల అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ సజావుగా ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఐకేపీ, గిరిజన కార్పొరేషన్, డీఆర్డీఏ ఆధ్వర్యంలో కొనుగోళ్లు ప్రారంభించిన నేపథ్యంలో కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి

ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని మండలాలలో పర్యటించినప్పుడు ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలతో పాటు, అన్ని సంక్షేమ వసతి గృహాలను తప్పకుండా పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత శీతాకాలం నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యాసంస్థలలో పిల్లల యొక్క మానసిక స్థితిగతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ ఇప్పించాలని సూచించారు. హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, శానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్య, క్రీడలు తదితర అంశాలలో ప్రావీణ్యం కల్పించే విధంగా విద్యాబోధనలు అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఉద్యోగి తమ పరిధిలో షెడ్యూలు ప్రకారం క్రమం తప్పకుండా తమ విధులను నిర్వర్తించాలన్నారు. ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత సిబ్బంది ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వసతి గృహాల పరిశీలన చేయాలని ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతం చేయుటకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. కాగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ తొర్రూరు మండలంలోని వెలికట్టే, అమ్మాపురంలలో ఏర్పాటుచేసిన కేంద్రాలను పరిశీలించారు. వెలికట్టేలో తేమ శాతం పరిశీలించిన అనంతరం మిల్లులకు తరలించే ధాన్యాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు.

# విద్యను లక్ష్యంగా చదవాలి

## కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచన



**కొడంగల్, నవంబర్ 14 (సమయం న్యూస్):**

విద్యార్థులు చదువును కేవలం ఇష్టంగా చదవడమే కాకుండా, ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని అభ్యసించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. చదువుకున్న కళాశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని ఆయన కోరారు. శుక్రవారం కొడంగల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల మనుగడ, రక్షణ, అభివృద్ధి, భాగస్వామ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు అధిగమించే విధంగా విద్యనభ్యసించాలని, వివిధ భాషలపై పట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు. మన ప్రవర్తన ఎప్పుడూ పెద్దలు తలదించుకునే విధంగా ఉండకూడదని, నమ్మకంతో ముందుకు సాగాలని ఆయన తెలిపారు. వివాహాల విషయంలో చట్టబద్ధంగా ఉండాలని, చట్టాలకు వ్యతిరేకంగా బాల్య వివాహాలు జరిపించినట్లయితే, వివాహాలను ప్రోత్సహించిన వారికి, తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. బాల్యవివాహాలు జరుగుతున్న సమాచారాన్ని 1098 హెల్ప్‌లైన్‌కు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని కూడా ఆయన వివరించారు.

### ఆత్మ రక్షణ, నైపుణ్యాలపై ప్రశంస

ప్రతి ఒక్కరూ మంచి పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థినిలు తమ ఆత్మ రక్షణకై కరాటే నేర్చుకొని ప్రదర్శించడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన కరాటే, నృత్య ప్రదర్శనలు, బాల్య వివాహాలపై జరిగే నష్టాలపై బుర్ర కథ ద్వారా సూచించిన విషయాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే విధంగా విద్యార్థినులు తయారు చేసిన క్రాఫ్ట్ పరికరాలను చూసి కలెక్టర్ ప్రశంసించారు. బాలల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, మెరీటోరియల్ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం "చేయి చేయి కలుపుదాం బాల్య వివాహాలను అరికడుదాం" అనే ప్రచార రథాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

### యంగ్ ఓరేటర్ క్లబ్‌పై అభినందన

తదనంతరం, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన యంగ్ ఓరేటర్ క్లబ్ మిడ్ ఇయర్ షోకేస్ ను కలెక్టర్ ప్రత్యేకంగా వీక్షించారు. విద్యార్థినులు ఆంగ్ల భాషా సంభాషణల్లో చూపిన ప్రతిభకు ఉపాధ్యాయులు, విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిడబ్ల్యూఓ కృష్ణవేణి, డిఎంహెచ్ఓ స్వర్ణ కుమారి, ఏఎంఓ రామ్ మస్తా, వైటీసీ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, తహసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో ఉషా రాణి, కళాశాల ప్రిన్సిపాల్ స్రవంతి పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

## ● కలెక్టర్ అనుదీప్



**ఖమ్మం, నవంబర్ 14 (మనసులో మాట):**

ప్రజల భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కలిగిన భూ సమస్యలపై అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని ఆదేశించారు. శుక్రవారం, కలెక్టర్ గారు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి రెవెన్యూ సదస్సు దరఖాస్తులు మరియు ఇతర భూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, భూ భారతి దరఖాస్తులు, పెండింగ్ సాదా బైనామా కేసులు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గత సమావేశాల్లో సూచనలు చేసినా కొన్ని మండలాల్లో ఆశించిన పురోగతి లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పూర్తయ్యే వరకు సెలవుల్లో కూడా అధికారులు పూర్తి స్థాయిలో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి భూ సమస్య దరఖాస్తును తిరస్కరిస్తే, దానికి సంబంధించిన కారణాలను స్పష్టంగా వివరిస్తూ ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. తిరస్కరించిన దరఖాస్తులను ఆకస్మిక తనిఖీల్లో ర్యాండమ్‌గా పరిశీలిస్తామని హెచ్చరించారు.

### సాదా బైనామా దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేశారు ఆన్‌లైన్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల డెస్క్ పరిశీలనను వెంటనే ప్రారంభించి, అనర్హులను గుర్తించి, దరఖాస్తులను తిరస్కరించాలని మరియు అర్హులను ఆర్డీఓకు ఫార్వార్డ్ చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను ప్రతి మండలంలో ఆదివారం నాటికి పూర్తి చేయాలి. అమ్మకందారుల రికార్డ్ సరిగ్గా లేకపోతే దరఖాస్తులను తిరస్కరించాలి. అలాగే, ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలోని భూములకు పట్టా కోసం వచ్చే సాదా బైనామా దరఖాస్తులను డెస్క్ పరిశీలన ద్వారా గుర్తించి నేరుగా తిరస్కరించవచ్చని తెలిపారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులకు జీపీఓ, ఆర్ఐ, సర్వేయర్ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మండలంలో 2 నుంచి 3 బయోమెట్రిక్ డివైజ్‌లను ఏర్పాటు చేసుకొని పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వివిధ మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పౌష్టికహారంతోనే టీబీ నియంత్రణ సాధ్యం

## వికారాబాద్ డీఎంహెచ్ఓ రవీంద్ర యాదవ్



**యాలాల, నవంబర్ 14 (మనసులో మాట):**

క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తులు సరైన చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని వికారాబాద్ జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం, సంజీవని ఫార్మసీ క్లినిక్ మరియు తాండూరు బసవ హాస్పిటల్ సహకారంతో యాలాల ప్రభుత్వ ఆసుపత్రిలో తాండూరు నియోజకవర్గానికి చెందిన టీబీ బాధితులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై బాధితులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్ర యాదవ్ మాట్లాడుతూ, టీబీ బారిన పడిన బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. "వ్యాధిని సరైన సమయంలో గుర్తించి, క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేసుకోవచ్చు," అని ఆయన భరోసా ఇచ్చారు. అదేవిధంగా, బాధితులు పోషక విలువలు ఎక్కువగా ఉన్న పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెంపొందుతుందని, తద్వారా వ్యాధులను నియంత్రించడం సులభమవుతుందని తెలిపారు. ప్రభుత్వ ప్రయత్నాలకు తోడు, ప్రైవేట్ హాస్పిటల్స్, కంపెనీలు మరియు ఇతర దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీబీ వ్యాధిగ్రస్తులకు సహకారం అందించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ తో పాటు సంజీవని ఫార్మసీ క్లినిక్ డాక్టర్ ఝాన్సీ, బసవ హాస్పిటల్ డాక్టర్ అనుష బసవరాజ్, సూపర్వైజర్ రహత్ అలీ, రాజేశ్వరి, అంబికా, మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ

**చిట్యాల, నవంబర్ 14 (మనసులో మాట):**

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి విక్రయాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో తెలుసుకునేందుకు ఆయన స్వయంగా శుక్రవారం చిట్యాల జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేశారు. కలెక్టర్ చిట్యాల మండలంలోని ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ కాటన్ అండ్ జిన్నింగ్ మిల్లు మరియు బాల మురగన్ మిల్లుల్లో పత్తి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. పత్తి తేమ శాతం, తూకం (కాంటా), రైతుల నమోదు వివరాలు, కాపాస్ కిసాన్ యాప్‌లో నమోదులు వంటి అంశాలను ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ రైతులతో ముఖాముఖిగా మాట్లాడి, "మీ పేరేంటి... పత్తి విక్రయంలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా?" అని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు సమయంలో ఎదురవుతున్న సమస్యలు, మిల్లుల వద్ద లేబర్ అందుబాటు, తూకం పద్ధతి వంటి అంశాలపై వివరాలను ఆరా తీశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని శాఖలు సమన్వయంగా పనిచేస్తూ కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన సాగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసీల్దార్ ఇమామ్ బాబా, సీసీఐ ఇంచార్జి పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల కోసం 15 నిమిషాలు కేటాయించండి

## ● తల్లిదండ్రులకు కలెక్టర్ స్నేహ శబరీష్ సూచన



**హనుమకొండ, నవంబర్ 14 (మనసులో మాట):**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్-టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. అంతేకాకుండా, ప్రతిరోజు తమ పిల్లల కోసం కనీసం 15 నిమిషాలు కేటాయించి వారితో మాట్లాడాలని ఆమె కోరారు. శుక్రవారం హనుమకొండ జులైవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం, పేరెంట్స్-టీచర్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాలలో విద్య, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు బాగున్నాయని, పిల్లలు బాగా చదువుతున్నారని కలెక్టర్‌కు తెలిపారు. అయితే, పాఠశాలలో పీఈటీ లేరని తల్లిదండ్రులు కలెక్టర్‌కు విన్నవించారు. అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తప్పనిసరిగా పీటీఎంకు హాజరుకావాలని, తమ పిల్లలు ఎలా చదువుతున్నారనేది తెలుసుకోవడానికి ఈ సమావేశాలు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. పేరెంట్స్, పిల్లల మధ్య అంతరం కనిపిస్తోందని, దీంతో పిల్లలు ఒత్తిడికి లేదా చెడు అలవాట్లకు లోనవుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో రోజూ 15 నిమిషాలు మాట్లాడటం ద్వారా వారిలోని ఒత్తిడిని తొలగించవచ్చని, చెడు అలవాట్లకు లోను కాకుండా ముందుకు నడిపించవచ్చని తెలిపారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా పేరెంట్స్ బాధ్యత ఎంతో ఉందన్నారు. వచ్చే పీటీఎంకు ఎక్కువ సంఖ్యలో తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని సూచించారు.

### విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి

కలెక్టర్ పాఠశాలలోని ప్రీ ప్రైమరీ, ఒకటో తరగతితో పాటు తొమ్మిది, పదో తరగతులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. 9వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వచ్చే నెలలో నిర్వహించే పీటీఎంకు తమ తల్లిదండ్రులను తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజెప్పాలని సూచించారు. ఇంగ్లీషులో ఎంతమంది మాట్లాడగలరని అడిగి, ఆంగ్ల భాషలో పట్టు సాధించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, "ఎనీ బడీ కెన్ టాక్ ఎబౌట్ ఈ-వేస్ట్" అని అడిగి, అమ్మాయిలు కాన్ఫిడెంట్‌గా మాట్లాడాలని సూచించారు. ఉపాధ్యాయులంతా ఇంగ్లీషులోనే మాట్లాడాలని, విద్యార్థులు కూడా ఇంగ్లీష్ భాషలో మాట్లాడే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

### చిన్నారుల ఆత్మీయ పలకరింపు

ప్రీ ప్రైమరీ తరగతి గదికి వెళ్లిన కలెక్టర్‌కు చిన్నారులు "గుడ్ మార్నింగ్ మేడం," "హాయ్ మేడం" అంటూ ఆత్మీయంగా స్వాగతం పలికారు. చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, బోర్డుపై ఉన్న జంతువుల బొమ్మల పేర్లను చెప్పగలరా అని అడిగారు. సాయి అనే విద్యార్థి బొమ్మల పేర్లను చెప్పగలిగాడు. అనంతరం కలెక్టర్ వంటగదిని పరిశీలించి, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఎంఈఓ నెహ్రూ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు కఠోరంగా శ్రమించాలి

- ధ్యాస అంతా చదువుపైనే కేంద్రీకరించాలి
- అనవసర విషయాలను పట్టించుకోవద్దు
- బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా లెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, నవంబర్ 14 (మనసులో మాట):**

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు నిత్యం కఠోరంగా శ్రమించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బాల బాలికలు నిత్యం చదువుపైనే ధ్యాస పెట్టాలనీ, అనవసర విషయాలను పట్టించుకోవద్దనీ సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బాలల దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఇంట్రెస్ట్ చూపాలని బాధ్యతయుతంగా క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. లక్ష్యాన్ని సాధించేవరకు పట్టుదలతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ చిన్నారులు ఎంజాయ్ చేస్తూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని మమ్ము చేయకుండా మంచి పేరు తీసుకురావాలని కోరారు. అత్యుత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ వేడుకల్లో బాలభవన్ బాలసాధనం కేజీబీవీ సంక్షేమ ట్రస్ట్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కలెక్టర్, పోలీస్ కమిషనర్, జడ్జ్, టీచరు, రైతు, డాక్టరు, అడ్వకేట్ వృత్తి నిర్వహించి ప్రజలకు వారు ఏ విధంగా సేవలందిస్తారో అవగాహన కల్పించారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే జిల్లా సంక్షేమ అధికారి సబిత సి డబ్ల్యు సి చైర్ పర్సన్ ధనలక్ష్మి జెసిబిఓ కృపారాణి డి సి పి ఓ పర్వీన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ సిడిపివోలు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రగతికి 'ఏఐ' బాట

## హుస్నేన్‌పూర్‌లో పీటీఎం, ఏఐ కంప్యూటర్ల ప్రారంభం



**కొడంగల్, నవంబర్ 14 (మనసులో మాట):**

కొడంగల్ మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగానే పాఠశాలలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కంప్యూటర్లను కూడా ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో, విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరంగా వివరించారు. పాఠశాలలో విద్యార్థుల కోసం అమలు చేస్తున్న ముఖ్య కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్ తల్లిదండ్రులకు తెలియజేశారు: రాష్ట్రంలోని 26,000కు పైగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నిరంతరాయంగా ఉచిత విద్యుత్తును అందిస్తోందని తెలిపారు. పాఠశాల పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ఏఏపీసీ ల ద్వారా పాఠశాలలకు అదనపు పారిశుద్ధ్య గ్రాంట్ మంజూరు చేస్తున్నట్లు తెలారు. 1 నుండి 5 తరగతుల విద్యార్థులకు ఉచితంగా వర్క్ బుక్స్ అందించబడ్డాయి. వీటిని రోజువారీగా ఉపయోగించడం వల్ల పిల్లల అభ్యాస ఫలితాలు మెరుగుపడతాయని తెలిపారు. పుస్తకంలో పేర్కొన్న ప్రాక్టికల్ అభ్యాసాల కోసం విద్యార్థులు స్టేట్ డిజిటల్ లెర్నింగ్ పోర్టల్‌ను సందర్శించవచ్చని సూచించారు. ఏఐ కార్యక్రమం పిల్లల భద్రత, రక్షణపై దృష్టి సారిస్తుంది. ఇందులో దుర్వినియోగ నివారణ, సైబర్ భద్రత, కౌన్సెలింగ్ మద్దతు మరియు ఉపాధ్యాయ శిక్షణ వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి బిడ్డకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడమే దీని ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్యతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భవిష్యత్తు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 14 (మనసులో మాట):**

రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గా ప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2047 రైజింగ్ తెలంగాణ విజన్ లో పిల్లల పాత్ర అత్యంత కీలకమైనదని, రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. 0–18 సంవత్సరాల వయసు ఉన్న వారందరూ పిల్లలుగా పరిగణించబడతారని, పిల్లలకు రాజ్యాంగం చట్టపరమైన హక్కులను కల్పించిందని, వీటిపై బాలలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాలికలు తమ ప్రతి హక్కును తెలుసుకోవాలని, దాడులు, వేధింపులను నిర్మూలించేందుకు సమాజం కట్టుబడి ఉండాలని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా, ధైర్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తుందని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా "మా రోజు – మా హక్కు" నినాదంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పిల్లల హక్కులపై అవగాహన పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టి చైతన్య పరచడం జరుగుతుందని, ఆ దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా సంతకాల సేకరణ చేపట్టి, బాలల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ కట్ చేసి బాలలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో పరిగి నియోజకవర్గం

- రూ. 20 కోట్ల నిధులతో మున్సిపల్ అభివృద్ధి

**పరిగి, నవంబర్ 14 (మనసులో మాట):**

పరిగి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, పరిగి మున్సిపల్ అభివృద్ధికి రూ. 20 కోట్ల నిధులు మంజూరయ్యాయని, మరో రూ. 25 కోట్లు ఇప్పటికే టెండర్ దశలో ఉన్నాయని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ప్రకటించారు. పరిగి పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే టి.ఆర్.ఆర్. మాట్లాడుతూ, పరిగి పట్టణ సమీప ప్రాంతాలు హెచ్.యం.డి.ఏ పరిధిలోకి వచ్చాయని, కావున మరిన్ని అభివృద్ధి నిధులు మంజూరు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిగి పట్టణంలో ఒక అధునాతనమైన పార్కును నిర్మిస్తున్నామని, అందులో భాగంగా 140 ఎకరాల విస్తీర్ణంలో జాఫర్ పల్లి వద్ద అర్బన్ పార్కును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. లక్నాపూర్ లో పర్యాటక (టూరిజం) కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు రూ. 5 కోట్ల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా, ఇప్పటికే రూ. 2 కోట్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో రూ. 30 లక్షలతో ఓపెన్ జిమ్ కొరకు ఈ నెల 5న ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం జరిగిందని, రూ. 16 కోట్ల రూపాయలతో త్రాగునీటి కొరకు వాటర్ ట్యాంకులు, పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. హెచ్.యం.డి.ఏ ఆధ్వర్యంలో మరిన్ని ప్రతిపాదనలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రంగాపూర్ నుండి రేడియల్ రోడ్డును ఓఆర్‌ఆర్ కు అనుసంధానం చేస్తూ హైబ్రిడ్ గోల్డ్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం జరుగుతోందని, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కూడా పరిగి ప్రాంతం నుండే పోతుందని తెలిపారు. అదేవిధంగా ఇంకో రేడియల్ రోడ్డును లగచర్ల వరకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### బస్సు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ఇటీవల జరిగిన మిర్జగూడ ఆర్టీసీ బస్సు ప్రమాదం బాధాకరమని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల–మీర్జాపూర్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. 7 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేసిందని, క్షతగాత్రులకు అన్ని విధాలుగా వైద్య చికిత్సలు అందజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా రహదారి పనులను వేగవంతం చేసి, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే టి.ఆర్.ఆర్. తెలిపారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



**ఖమ్మం, నవంబర్ 14 (మనసులో మాట):**

నగరంలోని సూర్య సక్సెస్ స్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్‌లు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాలలో 1వ తరగతి నుంచి 3వ తరగతి విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రస్ పోటీలు నిర్వహించారు. 4వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులు 'ఆపరేషన్ సింధూర్' స్కిట్‌ను ప్రదర్శించారు. 5, 6, 7 తరగతుల విద్యార్థులకు ఉపాధ్యాయురాలు నిఖిత జంక్ ఫుడ్, హెల్దీ ఫుడ్ గురించి స్కిట్ ద్వారా చక్కటి అవగాహన కల్పించారు. 4వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులచే నిర్వహించిన నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ డి. నాగేశ్వరరావు మరియు డైరెక్టర్ కల్యాణి మాట్లాడుతూ, తమ పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులకు సాంస్కృతిక, సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాల ద్వారా పరిజ్ఞానాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ, పరిజ్ఞానాన్ని పొందుతున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఖమ్మం స్టడీ సర్కిల్ డైరెక్టర్ జీ.వి. నరసింహారావు ఈ బాలల దినోత్సవంలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇన్–చార్జ్ కలియర్, రమ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, నవంబర్ 14 (మనసులో మాట):**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారు శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సెర్ఫ్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రతి సంఘం ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకు లింకేజీ రుణాలు: నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. బ్యాంకు లింకేజీ మరియు స్త్రీ నిధి రుణాల వసూలు 100 శాతం వసూలు చేయాలన్నారు. మంజూరైన లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ రుణాలను అందించి, ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సహకరించాలన్నారు. ధాన్యం కొనుగోలు: మహిళా సంఘాల ద్వారా నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలి. కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. స్త్రీ నిధి రుణాల పంపిణీలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు పెద్దపల్లి జిల్లా ఏపిఎం, డిపిఎంలను కలెక్టర్ గారు ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి గ్రామీణ అభివృద్ధి అధికారి నరేందర్, అదనపు డిఆర్డిఓ రవీందర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

- కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, నవంబర్ 14 (మనసులో మాట):**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ సంయుక్తం గా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినం ను బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. బాలలు రేపటి బావి భారత పౌరులు అని, విద్యార్థులు బాగా చదవడం తో పాటు ఇతర నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల అభిరుచులు, ఆసక్తి అనుసరించి ఆయా అంశాల్లో ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. తొలుత విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకుని, వారితో మాట్లాడించారు. పలువురు విద్యార్థులు తాము భవిష్యత్ లక్ష్యం కలెక్టర్‌గా భావిస్తున్నట్లు తెలియజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ వీక్షించారు. ఆ తర్వాత విద్యార్థులు అందరూ పెయింటింగ్, ఉపన్యాస పోటీలలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల తర్వాత విద్యార్థులందరూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి సమావేశ మందిరంలో 'కుంగ్ ఫూ పాండా' అనే యానిమేషన్ చిత్రాన్ని చూసి కేరింతలు కొట్టారు. అనంతరం, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ లను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంవో సుధాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీల విజేతలుగా పి. చరణ్ (10వ తరగతి, జిహెచ్‌ఎస్ హన్వాడ), సూర్య శంకర్ (10వ తరగతి, పి జి ఎం ఆర్ ఎస్ బాయ్స్ వన్ మహబూబ్ నగర్), బి. దీపక్ కుమార్ (10వ తరగతి, గవర్నమెంట్ హై స్కూల్ శాసబ్ గుట్ట) నిలిచారు. అలాగే, ఉపన్యాస పోటీలో విజేతలుగా శ్రీ హర్షిని (10వ తరగతి, బాల్నగర్ గురుకులం), శివాని , ఈ. శ్వేత (9వ తరగతి, టి.జి ఎస్. డబ్ల్యూఎస్ రంగారెడ్డిగూడ) విజయం సాధించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నవీన్ గెలుపు.. బీసీ రాజకీయాలకు మలుపు

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్, నవంబర్ 14 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ అఖండ మెజార్టీతో గెలవడం రాష్ట్రంలో బీసీ రాజకీయాలకు మలుపు అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నవీన్ యాదవ్ విజయం బీసీల గెలుపుగా తాము భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. నవీన్ యాదవ్ గెలవడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ ప్రభంజనం ప్రారంభమైందని ప్రకటించారు. "గతంలో బీసీలకు టికెట్లు ఇస్తే ఓడిపోతారని, అగ్రకులాలకు టికెట్లు ఇస్తేనే గెలుస్తారని భావించేవారు. కానీ, ఈ రోజు నుండి గెలుపు గుర్రాలు బీసీలే అని నవీన్ యాదవ్ గెలుపు ద్వారా రుజువైంది," అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీ చేయగా, ఇద్దరు అగ్రకులాలతో పోరాడి ఒక బీసీ బిడ్డ విజయం సాధించడం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజకీయ చైతన్యానికి నిదర్శనం అన్నారు.



### టికెట్ ఇవ్వనందుకే బీఆర్ఎస్ ఓటమి

బీసీలకు టికెట్ ఇవ్వకుండా వారసత్వ రాజకీయాలకు పెద్దపీట వేస్తూ అగ్రకులానికి టికెట్ ఇవ్వడం వలనే బీఆర్ఎస్ ఈ సిట్టింగ్ సీటును ఓడిపోయిందని జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థికి టికెట్ ఇవ్వడం మూలంగానే గెలిచిందని, గత ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇవ్వకుండా అగ్రకులానికి చెందిన నరేందర్ రెడ్డికి ఇవ్వడం మూలంగా ఓడిపోయిందని ఆయన గుర్తు చేశారు.

### బీజేపీకి డిపాజిట్ గల్లంతుపై ఘాటు వ్యాఖ్యలు

బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం ఆమోదించాలని బీసీలు మొరపెట్టుకున్నా, బీసీల ఆకాంక్షలను గౌరవించని కారణంగానే బీజేపీకి ఈ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా గల్లంతయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాగే, బీసీకి టికెట్ కూడా ఇవ్వకుండా బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించడం ద్వారానే, ఈ ఎన్నికలను వేదికగా చేసుకుని బీసీలు బీజేపీకి బుద్ధి చెప్పారని ఆయన పేర్కొన్నారు.

### అన్ని పార్టీలకు హెచ్చరిక

"జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకుని, ఇకనైనా మెజార్టీ ప్రజలైన బీసీలకు, ఇక నుండి జరిగే ఏ ఎన్నికల్లోనైనా అన్ని రాజకీయ పార్టీలు బీసీలకే టికెట్లు ఇవ్వాలి" అని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పట్టిన గతే బీసీ వ్యతిరేక పార్టీలకు పడుతుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన నవీన్ యాదవ్‌కు, అలాగే బీసీ బిడ్డకు అండగా నిలిచిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రకుల పేదలకు జాజుల శ్రీనివాస్ గౌడ్ అభినందనలు తెలిపారు.

# నృత్యాలు చేస్తూ.. మిఠాయిలు పంచుతూ..

- క్రరీంనగర్ లో కాంగ్రెస్ సంబరాలు



**కరీంనగర్, నవంబర్ 14 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ బై పోల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటాయి. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి, జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం వద్ద డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద జూబ్లీహిల్స్ బై ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 25 వేల భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా నగర కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ వ్యాపారులకు, ప్రయాణికులకు మిఠాయిలు పంచుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి పట్ల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు స్పందించి రెండున్నరలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలిచిన నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో గెలిపించి, బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు సరైన గుణపాఠం చెప్పారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల తీర్పుతో రాష్ట్రంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ఈ తీర్పును రాష్ట్ర ప్రజలు తమ తీర్పుగా భావిస్తున్నారని, ఈ గెలుపు వెనుక అభ్యర్థి ఎంపిక ప్రక్రియ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆయా ప్రాంతాలకు బాధ్యులుగా నియమింపబడిన వారు కార్యకర్తల కృషి ఉందని, ఇదే స్ఫూర్తితో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాల్లో విజయ బావుటా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, నాయకులు కంకణాల అనిల్ కుమార్, అహ్మద్ అలీ, లింగంపల్లి బాబు, రాముడి రాజి రెడ్డి, రాజ్ కుమార్, వెన్నం రజిత రెడ్డి, శరణ్య గౌడ్ ,ఇమ్రాన్, మునిగంటి అనిల్, అబ్దుల్ రెహమాన్, పెద్దిగారి తిరుపతి, దేవేందర్ పటేల్, వాసు, అజీమ్, ముల్కల కవిత, నర్సయ్య, గాంధె కల్పన, గోపాల్ రెడ్డి, కొలగాని అనీల్, శంకర్, హరీశ్, మనోజ్, ఫహద్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలు

## రేవంత్ రెడ్డి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం : డా. నరేందర్ రెడ్డి



**కరీంనగర్, నవంబర్ 14 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించిన సందర్భంగా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ "అల్ఫోర్స్" వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కలుగుతోందని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించడం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి గొప్ప నిదర్శనమని మరియు వారి కృషికి ప్రతీక అని వారు తెలియజేశారు.

ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తూ, కార్యకర్తల్లో భరోసా కల్పిస్తూ విజయాలవైపు పయనిస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. భారీ మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ విజయం సమిష్టి కృషితో సాధించడం జరిగిందని అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రాత్మక గెలుపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం విజయం సాధించడానికి ఊపునిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే విజయ పరంపరను కొనసాగిస్తామని మరియు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తమ వంతు చేయూతనిస్తుందని చెప్పారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండల సభ్యులు, పలు కార్పొరేషన్ల చైర్మన్లకు, ప్రధానంగా కార్యకర్తలు అందరికీ పేరుపేరునా వారు ధన్యవాదాలు తెలియజేశారు. సంబరాల్లో భాగంగా కార్యకర్తలు డప్పు చప్పులతో, టపాసులు పేల్చి, ప్రజలకు స్వీట్లను పంచిపెట్టారు. "రాహుల్ గాంధీ జిందాబాద్, రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలి, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్" వంటి నినాదాలతో తెలంగాణ చౌక్ మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, ఇతర అనుబంధ సంఘాల కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.





# స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

## అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి హాజరు

**హైదరాబాద్, నవంబర్14 (మనసులో మాట):**

పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని పిటిషనర్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అలాగే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పిటిషనర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మరో ఇద్దరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, డాక్టర్ సంజయ్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం విచారించనున్నారు. తెల్లం వెంకట్రావుకు పిటిషనర్‌గా ఎమ్మెల్యే కేపీ వివేక్ ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే సంజయ్‌కి పిటిషనర్‌గా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఉన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను పిటిషనర్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామిన్ చేయనున్నారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన ప్రారంభమైంది. ఇది రేపు సైతం కొనసాగుతుంది. ఈ విచారణ స్పీకర్ సమక్షంలో జరుగుతోంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జగదీష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ అనర్హత పిటిషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. గతంలో పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయిన అనంతరం ఈ విచారణ వాయిదా పడింది. వాస్తవానికి నవంబర్ 12, 13 తేదీల్లో ప్రతివాదులుగా ఉన్న పోచారం, అరికెపూడిని పిటిషనర్ల తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సి ఉంది. కానీ స్పీకర్ ముందుగా నిర్ణయించిన కార్యక్రమాల కారణంగా ఈ విచారణ వాయిదా పడింది. దీంతో తిరిగి నవంబర్ 14,15 తేదీల్లో విచారణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఆవరణలో సందర్శకులు, మీడియాపై ఆంక్షలు విధించారు. ఇక ఇద్దరు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లకు సంబంధించిన ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# పటాన్ చెరులో కాంగ్రెస్ సంబరాలు



**పటాన్ చెరు, నవంబర్ 14 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా పటాన్ చెరులో ఘనంగా వేడుకలు జరిగాయి. పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, ఆర్టీసీ బస్సు ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, పేద ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, "40 లక్షల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఈ విజయం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ప్రజలు ఇచ్చిన చేపట్టిన విశ్వాసానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత రవాణా, గ్యాస్ సిలిండర్లు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, పెన్షన్లు, ఆరోగ్య శ్రీ విస్తరణ వీటన్నింటి వల్ల ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం మరింత పెంచుకున్నారని అన్నారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్ర అభివృద్ధికి సీఎం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. జూబ్లీహిల్స్ విజయానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు వివేక వెంకట్ స్వామి, దామోదర్ రాజనర్సింహ, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ సురేష్ షెట్కర్, జగ్గారెడ్డి తదితర సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు, వేలాదిమంది కార్యకర్తలు పరితపించి పనిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, జగ్గన్, మాజీ పిసిసి కార్యదర్శి మతిన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అతిక్, యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, మోరే, రవి ముదిరాజ్, లక్ష్మీ శ్రీరాం రాజు, అక్షిత్, సతీష్, హనుమంత్, సాయి సంతోష్, హమీద్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ పాలకవర్గానికి సన్మానం

## సేవల విస్తరణకు మంత్రి బండి సంజయ్ దిశానిర్దేశం



**కరీంనగర్, నవంబర్ 14 (మనసులో మాట):**

కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన పాలకవర్గాన్ని, ఛైర్మన్ కర్ర రాజశేఖర్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, సహకార బ్యాంకుల అసలు బలం ప్రజా నమ్మకమే అని ఉద్ఘాటించారు. అర్బన్ బ్యాంక్ తన సేవలను మరింత ప్రజాదరణ పొందేలా విస్తరించాలని, ముఖ్యంగా సేవల్లో పారదర్శకతను అత్యున్నత ప్రమాణాలుగా కొనసాగించాలని నూతన పాలకవర్గానికి దిశానిర్దేశం చేశారు. ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడంతో పాటు, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. శాఖల విస్తరణ, డిజిటల్ సర్వీసుల బలోపేతం మరియు చిన్న, మధ్యతరహా వ్యాపారులకు ఆర్థిక అవకాశాలు కల్పించే దిశగా పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని పాలకవర్గానికి సూచించారు. కర్ర రాజశేఖర్ గారి నాయకత్వంలో అర్బన్ బ్యాంక్ మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు, సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం మైనార్టీ విభాగం ఎన్నిక

## నియామక పత్రాలు అందజేత



**కరీంనగర్, నవంబర్ 14 (మనసులో మాట):**

కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి, మైనార్టీ విభాగం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ కొత్తగా ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. నూతన మైనార్టీ కమిటీకి జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ శామీముద్దిన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా హైమద్ బిన్ అలీ, మహమ్మద్ అబ్దుల్, షఫీదుద్దీన్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ఓసిదిద్దీన్ ఖాన్‌బీ కార్యదర్శులుగా సాజిత్, చంద్ పాషాబీ కోశాధికారిగా మహమ్మద్ అలీముద్దీన్ ఎంపికయ్యారు. అలాగే, జావిద్ పాషా, మహమ్మద్ సలీం, ఎండి రిజ్వాన్, ఎండి బాబా కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ, అంబేద్కర్ య-ంవజన సంఘం బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కుల కోసం నిరంతర ఉద్యమం చేపడుతోందని తెలియజేశారు. తమ హక్కులు వచ్చేంతవరకు, ప్రభుత్వం మెడలు వంచి అయినా తెచ్చే వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. ఆయన నూతనంగా ఎన్నుకున్న మైనార్టీ జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ శామీయుద్దిన్ మాట్లాడుతూ, తాము అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం, ప్రత్యేకించి మైనార్టీ హక్కుల కోసం నిరంతరం పోరాడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చెర్మన్ గజ్జల ఆనంద్ రావు, రాష్ట్ర దళిత సీనియర్ నాయకులు గొర్రె రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు మానాలా నారాయణ, మైసని మనోహర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు కొండ్రా స్వరూప, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటి రోజు టీమిండియాదే..



**తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన భారత్**

**సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 ఆలౌట్**

**సఫారీల పతనాన్ని శాసించిన జస్ప్రీత్ బుమ్రా**

**మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్**

**వికెట్ నష్టానికి 37 పరుగులు చేసిన భారత్**




రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి మ్యాచ్ టీమిండియా పట్టుబిగించే దిశగా సాగుతోంది. కోల్‌కతా వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ టెస్ట్‌లో భారత్ సమష్టిగా రాణించింది. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(12) విఫలమైనా.. కేఎల్ రాహుల్59 బంతుల్లో 2 ఫోర్లతో 13 బ్యాటింగ్), వాషింగ్టన్ సుందర్(38 బంతుల్లో 6 నాటౌట్) క్రీజులో ఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీసాడు. భారత్ ఇంకా 122 పరుగుల వెనుకంజలో ఉంది.అంతకుముందు సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు ఎయిడెన్ మార్క్రమ్(48 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 31), వియాన్ మల్డర్(51 బంతుల్లో 3 ఫోర్లతో 24), ర్యాన్ రికెల్టన్(22 బంతుల్లో 4 ఫోర్లతో 23), టోనీ డీ జోర్జి(55 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా(5/27) ఐదు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించాడు. మహమ్మద్ సిరాజ్(2/47), కుల్దీప్ యాదవ్(2/36) రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్ ఒక వికెట్ పడగొట్టాడు.టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు ఎయిడెన్ మార్క్రమ్(31), ర్యాన్ రికెల్టర్(23) శుభారంభం అందించారు. వన్డే తరహా బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడిన ఈ జోడీ తొలి వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యాన్ని అందించింది. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని జస్ప్రీత్ బుమ్రా విడదీసాడు. ర్యాన్ రికెల్టన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. తన మరుసటి ఓవర్‌లో మార్క్రమ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ టెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చగా.. టోనీ డీ జోర్జితో కలిసి వియాన్ మల్డర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. దాంతో సౌతాఫ్రికా 105/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో భారత బౌలర్లు చెలరేగారు. వియాన్ మల్డర్‌ను కుల్దీప్ యాదవ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 43 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కైల్ వెర్రెన్(16), మార్కో జాన్సెన్(0)లను సిరాజ్ ఒకే ఓవర్‌లో ఔట్ చేయడంతో సౌతాఫ్రికాకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కార్బిన్ బోచ్(5)ను అక్షర్ పటేల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా సౌతాఫ్రికా 154/8తో టీ బ్రేక్ వెళ్లింది. మూడో సెషన్ ఆరంభంలోనే మూడు బంతుల వ్యవధిలోనే సిమన్ హర్మర్(5), కేశవ్ మహరాజ్(0)లను బుమ్రా ఔట్ చేసి సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరదించాడు.వ అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్(12) తీవ్రంగా నిరాశపర్చాడు. మూడు ఫోర్లతో జోరు కనబర్చిన అతన్ని మార్కో జాన్సెన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన సుందర్‌తో కలిసి కేఎల్ రాహుల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. కొత్త బంతితో సఫారీ పేసర్లు చెలరగడంతో భారత బ్యాటర్లు ఆచితూచి ఆడారు. జిడ్డు బ్యాటింగ్‌తో వికెట్లను కాపాడుకున్నారు. ముఖ్యంగా రాహుల్ అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్‌తో బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచాడు. మరోవైపు సుందర్ సైతం అదే తరహాలో ఇన్నింగ్స్‌కు అడ్డుగోడలా నిలిచాడు. వెలుతురు లేమి కారణంగా అంపైర్లు త్వరగానే తొలి రోజు ఆటను ముగించారు.



## దోహాలో వైభవ్ సూర్యవంశీ ఊచకోత

టీమ్ ఇండియా యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ స్థాయిలో తన సత్తా చాటుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ టోర్నమెంట్‌లో వైభవ్ అద్భుత ప్రదర్శన చేశాడు. లీగ్ మ్యాచ్‌లో భాగంగా జరిగిన పోరులో సంచలన శతకం నమోదు చేసి, భారత క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నమెంట్‌లో అఫ్ఘానిస్థాన్ 'ఏ' జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ మార్కును చేరుకున్నాడు. ఈ సెంచరీ టీ20 క్రికెట్‌లో భారతీయ ఆటగాడు సాధించిన సంయుక్త రెండో వేగవంతమైన శతకంగా నమోదైంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన టోర్నమెంట్‌లో, భారత్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీల జాబితాలో వైభవ్ స్థానం సంపాదించాడు. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ మ్యాచ్‌లో యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఎ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 9 సిక్సర్లు బాదాడు. కేవలం 17 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్.. ఆ తర్వాత 15 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. మరో ఓపెనర్ ప్రియాంష్ ఆర్య 6 బంతుల్లో 10 పరుగులు చేసి అవుట్ కావడంతో ఇండియా ఎ జట్టు తొలి వికెట్ త్వరగానే పడిపోయింది. ఇంతలో, వైభవ్ తన పోరాటం ఏమాత్రం ఆపలేదు. మరో ఎండ్‌లో నమన్ ధీర్ కూడా అతనికి మద్దతు ఇచ్చాడు. అతను కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు.ప్రియాంష్ ఆర్య రూపంలో ఇండియా ఎ జట్టు తొలి వికెట్‌ను కేవలం 16 పరుగుల వద్ద కోల్పోయింది. ఈలోగా, వైభవ్ సూర్యవంశీ 300 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తున్నాడు. కేవలం 10 ఓవర్లలోనే భారత్ 150 పరుగుల మార్కును దాటింది. వైభవ్ సెంచరీ చేరుకునే సమయానికి, అతను కేవలం 7 డాట్ బాల్స్ మాత్రమే ఎదుర్కొన్నాడు. లేకపోతే, అతను ప్రతి బంతిని ఫోర్ లేదా సిక్స్ కొట్టేవాడని అనిపించింది. చాలా వరకు, అతను ఈ మిషన్‌లో విజయం సాధించాడు. అవతలి చివరలో నిలబడి ఉన్న నమన్ ధీర్ దానిని పూర్తిగా ఆస్వాదిస్తున్నాడు.వైభవ్ కేవలం 42 బంతుల్లోనే 144 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 11 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లో ఎక్కువ సిక్సర్లు, తక్కువ ఫోర్లు బాదడం చూడటం చాలా అరుదు. అతని స్ట్రైక్ రేట్ 342.86గా ఉంది. నమన్ ధీర్ 23 బంతుల్లో 34 పరుగులు చేశాడు.

## షమీకి మళ్లీ దక్కని చోటు



టీమిండియా ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని ఏళ్ల తరబడి తన భుజాలపై మోసిన స్టార్ పేసర్ మహ్మద్ షమీ ప్రస్తుతం జట్టులో లేకపోవడంపై పెద్ద చర్చ జరుగుతోంది. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున అద్భుతంగా రాణించినప్పటికీ.. షమీకి భారత టెస్ట్ జట్టులో చోటు దక్కలేదు. ఈ అంశంపై దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు ముందు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పందించాడు. మహ్మద్ షమీ సామర్థ్యాన్ని జట్టు యాజమాన్యం గౌరవిస్తున్నప్పటికీ.. యువ పేసర్ల ఇటీవల ప్రదర్శనను విస్మరించలేమని గిల్ స్పష్టం చేశాడు.భారత్, దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నవంబర్ 14 నుంచి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభం కానుంది. డబ్ల్యూటీసీ 2025–27 పాయింట్ల పట్టికలో భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి ఈ సిరీస్ అత్యంత కీలకం. కోల్‌కతా టెస్ట్‌కు ముందు జరిగిన మీడియా సమావేశంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. "డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు చేరడానికి ఈ టెస్ట్ మ్యాచ్‌లు చాలా కీలకం. దక్షిణాఫ్రికా చాలా బలమైన ఛాంపియన్ జట్టు. ఆస్ట్రేలియాపై ఆడిన తర్వాత వెంటనే రెడ్ బాల్ క్రికెట్‌కు మారడం శారీరకంగా, మానసికంగా కష్టమే అయినా, ప్రొఫెషనల్‌గా దాన్ని ఎదుర్కోవాలి," అని అన్నాడు.అనుభవజ్ఞుడైన మహ్మద్ షమీ లేకపోవడంపై ప్రశ్నించగా.. గిల్ చాలా వ్యూహాత్మకంగా సమాధానం ఇచ్చాడు. "షమీ భాయ్ లాంటి బౌలర్లు చాలా అరుదుగా ఉంటారు. కానీ మేము ప్రస్తుతం జట్టులో ఉన్న ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, బుమ్రా, సిరాజ్ వంటి ఆటగాళ్ల ఇటీవల అద్భుత ప్రదర్శనను విస్మరించలేము." అని అన్నాడు. ఈ కామెంట్స్‌తో జట్టు యాజమాన్యం షమీ స్థానంలో యువ పేసర్లు ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణపై పూర్తి విశ్వాసం ఉంచిందని స్పష్టమవుతోంది. షమీ ఎంపిక గురించి తుది నిర్ణయం సెలెక్టర్లదే అని చెబుతూనే, గిల్ తన నలుగురు పేసర్ల బృందంపై పూర్తి నమ్మకాన్ని ప్రదర్శించాడు.కెప్టెన్‌గా కోల్‌కతాలో అడుగు పెట్టడంపై శుభ్‌మన్ గిల్ తన భావోద్వేగాలను పంచుకున్నాడు."కోల్‌కతా నగరం నాకు చాలా ప్రత్యేకమైనది, నా ఐపీఎల్ కెరీర్ ఇక్కడే మొదలైంది. ఈ నగరం పంజాబ్ లాగే అనిపిస్తుంది. గతంలో పింక్ బాల్ టెస్ట్‌కు జట్టులో ఉన్నా ఆడలేదు. ఇప్పుడు కెప్టెన్‌గా ఇక్కడ ఆడటం చాలా ప్రత్యేకమైన అనుభూతి" అని గిల్ చెప్పాడు.కెప్టెన్సీ సమయంలో తన బలంపై నమ్మకం ఉంచుతానని, జట్టు కూర్పు విషయంలో అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకుంటానని తెలిపాడు. పిచ్ అంచనా: ఈడెన్ గార్డెన్స్ వికెట్ సాధారణ భారత పిచ్‌లా ఉందని, సాయంత్రం వేళ వెలుతురు తగ్గే సమయాల్లో ఫాస్ట్ బౌలర్లకు సహాయం లభించినప్పటికీ, భారత పరిస్థితుల్లో స్పిన్నర్లే ఆట ఫలితాన్ని నిర్ణయిస్తారు అని గిల్ అంచనా వేశాడు. గిల్ జట్టులోని నాణ్యమైన ఆల్‌రౌండర్ల బలం గురించి నమ్మకంగా మాట్లాడాడు. అయితే అదనపు ఆల్‌రౌండర్ లేదా అదనపు స్పిన్నర్ (అక్షర్ పటేల్ లేదా కుల్దీప్ యాదవ్) ఎంపిక అనేది ఒక సవాలుతో కూడుకున్నదని అంగీకరించాడు. "నేను ఇప్పుడిప్పుడే కెప్టెన్‌గా ఇవన్నీ నేర్చుకుంటున్నాను," అని గిల్ వ్యాఖ్యానించడం గమనార్హం.

## జట్టులో ప్రయోగాలు చేయడం ఆపరా?

**మేనేజ్‌మెంట్‌పై ఆకాశ్ చోప్రా విమర్శలు**

టీమిండియా మేనేజ్‌మెంట్‌పై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా విమర్శలు గుప్పించాడు. జట్టులో ప్రయోగాలు చేయడం ఆపరా? అని ప్రశ్నించాడు. బ్యాటర్లతో మ్యూజికల్ చైర్ ఆడటం సరికాదని అభిప్రాయపడ్డాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లో టీమిండియా నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. స్పెషలిస్ట్ బ్యాటర్ సాయి సుదర్శన్ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ అయిన వాషింగ్టన్ సుందర్‌ను తీసుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని ఆకాశ్ చోప్రా తప్పుబట్టాడు. మూడో స్థానంలో మ్యూజికల్ చైర్ ఆడటం సరికాదన్నాడు. సాయి సుదర్శన్‌ను తుది జట్టులో ఆడించలేనప్పుడు జట్టులోకి ఎందుకు తీసుకున్నారు? అని ప్రశ్నించాడు.'ఢిల్లీలో అతను ఆడిన ఇన్నింగ్స్ విషయంలో సంతృప్తిగా లేనప్పుడు జట్టులోకి ఎందుకు తీసుకున్నారు. జట్టులో 15 మంది సభ్యులు ఉండాలని సాయి సుదర్శన్‌ను తీసుకోవడం సరికాదు. మూడో స్థానంలో విపరీతమైన ప్రయోగాలు చేయడం ఆపరా? ఎవరైనా ఆటగాడు స్క్వాడ్‌లో ఉండి, తుది జట్టులో లేకుంటే.. అతనిలో నైపుణ్యం లేదని కాదు. ఆటగాళ్లను సన్నద్ధులను చేయడంలో తప్పులేదు. కానీ.. మూడో స్థానాన్ని మ్యూజికల్ చైర్‌లా మార్చకూడదు. ఇంతకుముందు కరుణ్ నాయర్ ఆడాడు. తర్వాత అభిమన్యు ఈశ్వరన్‌ను ఆడిస్తారేమో'అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.సాయి సుదర్శన్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఆడించడంపై అనిల్ కుంబ్లే కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. జట్టులో స్పెషలిస్ట్ బ్యాటర్లు ముగ్గురు మాత్రమే ఉన్నారని, ఆల్‌రౌండర్లతోనే జట్టు నిండిపోయిందన్నాడు. మూడు ఫార్మాట్లలో టీమిండియా ఇదే ఫార్ములాను అనుసరిస్తుందని చెప్పాడు.

## ముంబయి జట్టులోకి శార్దూల్ ఠాకూర్




2026 ఐపీఎల్ సందడి మొదలైపోయింది. ఆయా జట్లు ట్రేడింగ్‌లో ఎవరిని తీసుకోవాలి పర్స్ వ్యాల్యూ ఎంత మిగిలి ఉంది అనే లెక్కలేసుకుంటున్న సమయంలో స్టార్ జట్టు ముంబయి ఇండియన్స్ ట్రేడింగ్ డీల్స్ షురూ చేసేసింది. జట్టులోకి ఇద్దరు పవర్‌ఫుల్ ప్లేయర్లను తీసుకుంది. ఈ విషయాన్ని ముంబయి అధికారికంగా ప్రకటించింది. దీంతో ముంబయి అభిమానుల్లో జోష్ పెరిగింది.ముంబయి ముందుగా స్టార్ పేసర్ శార్దూల్ ఠాకూర్‌ను జట్టులోకి తీసుకుంది. ఈ పేసర్ కోసం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో రూ.2 కోట్లకు ట్రేడ్ ఒప్పందం కుదుర్చుకుంది. శార్దూల్ బౌలింగ్‌తోపాటు జట్టుకు అవసరమైనప్పుడు బ్యాటింగ్ కూడా చేయలగడు. ఇది కలిసొచ్చే అంశం. అయితే ముంబయి ఈ ట్రేడింగ్‌లో అర్జున్ తెందుల్కర్‌ను ఇచ్చేసి, శార్దూల్‌ను తీసుకోనుందని మొదట్లో వార్తలు వినిపించాయి. కానీ, ఇప్పటికైతే ఈ డీల్‌కు సంబంధించి షరతులు బయటకు రాలేదు. మరి అర్జున్ ముంబయిలోనే ఉంటాడా లేదా రూ.2 కోట్లతో పాటు అర్జున్‌ను ఇచ్చేందుకు డీల్ కుదిరిందా అనేది తెలియాల్సి ఉంది. అయితే గత వేలంలో శార్దూల్‌ను లఖ్‌నవూ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పుడు అంతే మొత్తానికి ముంబయి తీసుకుంది. 2025 సీజన్‌లో శార్దూల్ 10 మ్యాచ్‌ల్లో 13 వికెట్లు పడగొట్టాడు. ఇక ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 105 మ్యాచ్‌లు ఆడిన ఠాకూర్ 107 వికెట్లు పడగొట్టి, 325 పరుగులు చేశాడు. అయితే గతంలోనూ శార్దూల్ ముంబయిలో ఆడాడు.శార్దూల్ ఠాకూర్ ట్రేడింగ్ అనౌన్స్ చేసిన నిమిషాల్లోనే ముంబయి రెండో డీల్ గురించి ప్రకటన చేసింది. వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ రూథర్‌ఫోర్డ్‌ను గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ నుంచి ట్రేడింగ్ చేసుకుంది. రూ.2.6 కోట్ల ధరకు ముంబయి డీల్ క్లోజ్ చేసింది. 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున రూథర్‌ఫోర్డ్ 13మ్యాచ్‌ల్లో 291 పరుగులు చేశాడు. గతంలోనూ రూథర్‌ఫోర్డ్ ముంబయి ఇండియన్స్‌లో ఆడాడు. ఈ క్రమంలో రూథర్‌ఫోర్డ్ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్ హిస్టరీలో రెండుసార్లు ట్రేడింగ్ అయిన తొలి ఫారిన్ ప్లేయర్‌గా రికార్డు కొట్టాడు. గతంలో 2020లో దిల్లీ క్యాపిటల్స్ నుంచి ముంబయే అతడిని ట్రేడ్ చేసుకుంది. 2020లో ముంబయి ఛాంపియన్‌గా నిలిచిన జట్టులో రూథర్‌ఫోర్డ్ సభ్యుడే. ఈ రెండు డీల్స్‌తో ముంబయి జట్టును బ్యాలెన్స్ చేసుకుంది. వేలంలో మరింత మంది ఆటగాళ్లను కొనుగోలు చేసే ఆలోచనలోనూ ఉంది!అలాగే కొన్ని రోజులుగా సంజు శాంసన్– రవీంద్ర జడేజా ప్లేయర్ల కోసం రాజస్థాన్, చెన్నై జట్ల మధ్య భారీ ట్రేడింగ్ జరగొచ్చని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. రాజస్థాన్‌కు జడేజాను ఇచ్చేసి, శాంసన్‌ను జట్టులోకి తీసుకునేందుకు చెన్నై ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. గత ఐపీఎల్ మెగావేలానికి ముందు ఈ ఇద్దరు ప్లేయర్లను ఆయా జట్లు రూ.18 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకున్నాయి. ఒకవేళ ఈసారి ఈ ట్రేడ్ జరిగితే ఐపీఎల్ చరిత్రలో ఇదే ఖరీదైన డీల్ కానుంది! కానీ, శాంసన్ కోసం జడ్డూను వదులుకునే సాహసం చెన్నై చేస్తుందా? అనేది చూడాలి.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నేడు రామోజీలో ఎస్ఎస్ఎంబీ29 మూవీ ఈవెంట్

## పాస్ ఉంటేనే రావాలన్న దర్శకుడు రాజమౌళి

మహేశ్‌బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో భారీ యాక్షన్ అడ్వెంచర్ తెరకెక్కుతున్న 'ఎస్ఎస్ఎంబీ29' మూవీకి సంబంధించి శనివారం రామోజీ ఫల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి ప్రత్యేకంగా పాస్‌లు కూడా విడుదల చేశారు. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్ నారాయణ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. దర్శకుడు రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి ఏ సమాచారం లేకుండా పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా లుక్‌తోపాటు సంచారి పాటను విడుదల చేసి సినిమాపై మరింత ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఈ నెల 15న రామోజీ ఫిల్మ్‌సిటీ ఈ చిత్రానికి సంబంధించి ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జియో హాట్‌స్టార్‌లో ఈ వేడుక స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈవెంట్‌ను వీక్షించడానికి వచ్చే అభిమానులు, ప్రేక్షకుల కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా పాస్‌లు సిద్ధం చేసింది. పాస్‌పోర్ట్ తరహాలో తీర్చిదిద్దిన ఈ పాస్‌లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్‌కు సంబంధించి ఆయన పుట్టినరోజులు విడుదల చేసిన ప్రీలుక్‌లో ధరించిన త్రిశూలం బొమ్మతో ప్రింట్ చేసిన పాస్‌లో లోపల పేజీలో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్, రాజమౌళి ఫొటోలను, ఈవెంట్‌కు వచ్చేవారు పాటించాల్సిన సలహా, సూచనలు, రూట్ మ్యాప్ అందులో ఉంచారు. ప్రస్తుతం ఈ ఇన్విటేషన్ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది. అంతే కాదు ఈ కార్యక్రమానికి వచ్చే ప్రేక్షకులకు జాగ్రత్తలు చెబుతూ రాజమౌళి ఓ ప్రత్యేక వీడియో కూడా విడుదల చేశారు. ఆ ఈవెంట్‌కు పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తారని, పాస్ లేకుండా వచ్చి ఇంబ్బందులకు గురి కావొద్దని రాజమౌళి స్పష్టం చేశారు. ఈ ఇన్విటేషన్ చూసి రాజమౌళి ఆలోచనలు.. ప్లానింగ్ నెక్ట్స్ లెవల్ అంటూ, నీ ఇన్నోవేటివ్ థాట్స్ వర్త్ జక్కన్న వర్త్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.







## రివాల్వర్ రీటాగా వస్తోన్న కీర్తి సురేశ్

విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.

## ఈ నెలాఖరులో స్పిరిట్ రెగ్యులర్ షూటింగ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బ్జడెట్‌తో తెరకెక్కనుంది. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా అప్‌డేట్ అంటూ అనౌన్స్‌మెంట్‌ను వీడియోను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి దర్శకుడు సందీప్ రెడ్డి వంగ స్పందించాడు. ఈ సినిమా షూటింగ్‌ను నవంబర్ ఎండింగ్‌లో ప్రారంభించ బోతున్నట్లు సందీప్ రెడ్డి వెల్లడించాడు. నవంబర్ తర్వాత రెగ్యులర్ షూటింగ్ ఉండబోతుందని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నమని సందీప్ తెలిపాడు. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను సందీప్ ఖండించాడు. ఇక ఈ చిత్రంలో యానిమల్ భామ తృప్తి డిమ్రి కథానాయికగా నటించబోతుంది.







## శ్రీవారిని దర్శించుకున్న అంజలి

కలియుగ దైవం తిరుమల శ్రీవారిని నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వీరిద్దరూ కలిసి స్వామివారి దివ్య దర్శనంలో పాల్గొన్నారు. దర్శనం పూర్తయిన తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి స్వామి వారి పవిత్ర తీర్థం ప్రసాదాలు సమర్పించారు. 'గీతాంజలి', 'గీతాంజలి మళ్లీ వచ్చింది' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో నటి అంజలి, నటుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే.

## సంక్రాంతి రిలీజ్ కోటాలో అఖండ-2

టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య ,చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు చిత్రం'తో రానుండగా, బాలయ్య 'అఖండ 2'తో దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో 'అఖండ 2 ఎప్పుడు రిలీజవుతుంది?', 'సంక్రాంతికేనా?' అని ప్రశ్నలు కురిపిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వనున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అఖండ 2 రిలీజ్ డేట్ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169.
PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861